ఈనాడు
కర్నూలు
మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు




మధురం.. మానస గీతం

సంతోషం.. ఎప్పుడూ మాతోనే ఉండిపోనీ..
సంబరం.. అనుక్షణం అలాగే గడిచిపోనీ..
ఉత్తేజం.. నరనరాన ఉరకలెత్తనీ...
ఉత్సాహం.. మంచిని పెంచే ఆయుధమవ్వనీ..
ప్రేరణ.. విజయతీరాలకు దారి చూపనీ..
స్ఫూర్తి.. ప్రపంచానికే ఆదర్శమై మమ్మల్ని వెలిగిపోనీ..
2018 వత్సరమా.. నవ వసంతమై మా మది పులకించిపోనీ..

నూతన సంవత్సరం వేడుకలను జిల్లావ్యాప్తంగా సోమవారం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి ప్రారంభమైన సంబరాలు సోమవారం మొత్తం అత్యంత వైభవోపేతంగా సాగాయి. జిల్లాలోని పల్లె, పట్టణం, బీద, ధనిక అనే తేడా లేకుండా అందరూ ఆనంద క్షణాలను ఆస్వాదించారు. ఈ ఏడాది సాధించాల్సిన నూతన లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. నవ సంకల్పాలకు నాంది పలికారు. ఇష్ట దైవాలను సందర్శించుకున్నారు. బహుళ అంతస్తుల నివాస సముదాయాల్లో నివసించే వారు ఉమ్మడిగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు తమ విద్యా సంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో మునిగితేలారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు అభిమానులు పుష్పగుచ్ఛాలు, పండ్లతో శుభాకాంక్షలు తెలిపారు.

7న ముఖ్యమంత్రి రాక

సిద్ధాపురం పథకం ప్రారంభోత్సవం



కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఆత్మకూరు మండల పరిధిలోని సిద్ధాపురం గ్రామంలో నిర్మించిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఈనెల 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సోమవారం తెలిపారు. దీంతోపాటు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారని చెప్పారు. ఈ ఎత్తిపోతల పథకం కింద 23,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో నూతన సంవత్సరం ఆరంభంలోనే అన్నదాతలకు శుభం కలగనుంది.

స్పందిస్తేనే.. నిజమైన పండగ



- సమగ్రాభివృద్ధే లక్ష్యంగా....'జన్మభూమి-మా ఊరు'
- నాలుగు విడతల్లో మోక్షం కలగని అర్జీలు 2.99 లక్షలు
- ఆర్థిక పరమైన వ్యక్తిగత అర్జీల పరిష్కారంలో ముందంజ
- ప్రజల ఫిర్యాదులకు ఐదో విడత వేదిక


'జన్మభూమి ఐదో విడత ముగిసేలోగా అన్ని విడతల్లో వచ్చిన ఏ ఒక్క అర్జీ పెండింగ్‌లో ఉండకూడదు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అర్జీలు పరిష్కరించాలి'

– స్వయాన ముఖ్యమంత్రి వీడియో సమావేశంలో కలెక్టర్లకు ఇచ్చిన సూచన ఇది.

ఈనాడు డిజిటల్ - కర్నూలు: గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ప్రజలను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. గడిచిన నాలుగు జన్మభూమి కార్యక్రమాలు పరిశీలిస్తే అర్జీల పరిష్కారంలో జిల్లా వెనకబడింది. వ్యక్తిగతంగా ఇచ్చిన అర్జీల్లో ఆర్థికపరమైనవి పరిష్కరించడంలో సఫలమయ్యారు. ప్రధానంగా పరిశీలన చేసిన అర్జీలు మంజూరు కాకుండా ఎదురుచూస్తున్న సంఖ్య అధికంగా ఉంది. ఐదో విడత జన్మభూమిలోనైనా ప్రజల ఫిర్యాదులకు ఊరట కలుగుతుందేమోనని ఎదురుచూస్తున్నారు.

పరిష్కారంలో తాత్సారం..: జన్మభూమిలో గత నాలుగు విడతలుగా వస్తున్న అర్జీల్లో పరిష్కార శాతం తక్కువగానే ఉంది. మొదటి విడతకు 3,16,280 అందగా... 1.58 లక్షల పైగా సమస్యలు పరిష్కరించారు జిల్లా అధికారులు. రెండో విడతలో అయితే ఈ అర్జీల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కేవలం 2,414 అర్జీలు మాత్రమే అందాయి. మూడో విడతలో 1.75 లక్షలు అందగా, 18 వేలు పరిష్కరించి 13 వేల అర్జీలు రద్దు చేశారు. గతేడాది నాలుగో విడత పరిశీలిస్తే 1.24 లక్షలకు పరిష్కారమైంది కేవలం 13,590 అర్జీలే. ఇలా నాలుగు విడతల్లో వచ్చిన సమస్యలు పరిశీలించి మంజూరుకు మోక్షం కలగకుండా నిలిచినవి 2.99 లక్షల పైగా ఉన్నాయి. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు గతేడాది (మిగతా 2లో)

ముక్కంటి బ్రహ్మోత్సవాలకు ముందస్తు ప్రణాళిక..



జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరిలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఇప్పటి నుంచే అధికారులు వ్యూహరచన చేస్తున్నారు. దాదాపు 10 లక్షల మంది భక్తులు వచ్చే ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు, శివయ్య సన్నిధిలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లపై ప్రణాళిక రూపొందిస్తున్నారు.

ఈనాడు-ఈటీవీతో శ్రీశైల దేవస్థాన ఈవో ముఖాముఖి... 7లో

దోచేసేందుకు... దాచేశారు..



విత్తన నిల్వలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారుల బృందం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: అక్రమాలకు నంద్యాల నడిబొడ్డుగా మారుతోంది. నిన్న గాక మొన్న నకిలీ సేంద్రియ ఎరువులు, ఔషధాలకు సంబంధించి పలువురు నిందితులను అధికారులు అరెస్టు చేయగా, నూతన సంవత్సరం మొదటి రోజునే మరో భారీ అక్రమం వెలుగుచూసింది. రైతులతో సాగు చేయిస్తున్నట్లు చెబుతూ ఓ ఏజెన్సీ రహస్యంగా పెద్దఎత్తున పత్తి విత్తనాలు నిల్వ చేసింది. ఈ అనధికార సరకు విలువ అక్షరాలా రూ.అర కోటి. దీనిపై ఏం నిగ్గు తేల్చుతారో? కష్టాన్నే నమ్ముకుంటున్న కర్షకుడు వమ్ము కాకుండా ఎలా నిరోధిస్తారో.. ఇక భారమంతా అధికారుల పైనే ఉంది.

పూర్తి వివరాలు ప్రధాన సంచికలో..



తిరుమలలో తీసుకున్న సెల్ఫీ, వృత్తాల్లో వ్యక్తులు మృత్యువాత పడ్డారు

చిన్న తప్పిదం.. ఘోర విషాదం

పొరపాటు ఎవరు చేసినా... దాని మూల్యం మాత్రం భారీగానే చెల్లించాల్సి వచ్చింది. శిరువెళ్ల పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో రెండు నిండు ప్రాణాలు బలైపోయాయి. నూతన సంవత్సర వేళ తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తున్న వాహనం రహదారిపై ఆపి ఉన్న పొక్లెయిన్‌ను ఢీకొనడంతో క్షణాల్లో ఆనందం ఆవిరైపోయింది. లోకమంతా వేడుకల్లో మునిగి ఉన్న సమయాన ఆ కుటుంబాలను మాత్రం విషాద నిశీధి ఆవరించింది.

వివరాలు 10లో...

ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్ - 2017

2-1-18న జరిగే మ్యాచ్‌ల వివరాలు

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో...

ఉదయం 8.00 గంటలకు:
కె.వి.ఆర్.ఎం.జూ॥ కళాశాల, కోడుమూరు
-Vs- గీతాంజలి డిప్లొమా కళాశాల, కర్నూలు

ఉదయం 10.00 గంటలకు:
కె.వి.సుబ్బారెడ్డి కాలేజ్ ఆఫ్ పాలిటెక్నిక్, కర్నూలు
-Vs- ఎస్.ఎల్.ఎన్.ఎస్. అండ్ ఎస్.ఎస్.ఎస్. జూ॥ కళాశాల, మద్దికెర.

మధ్యాహ్నం 12.00 గంటలకు:
ఉస్మానియా జూ॥ కళాశాల, కర్నూలు **-Vs-**
ఎ.ఎ.ఎస్.జూ॥ కళాశాల, ఆదోని

కర్నూలు ఎస్టీబీసీ కళాశాల మైదానంలో...

ఉదయం 9.00 గంటలకు:
ఎస్.వి.ఆర్.ఇంజినీరింగ్ కళాశాల, నంద్యాల
-Vs- శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల, కర్నూలు

ఉదయం 12.00 గంటలకు:
శ్రీ వినాయక డిగ్రీ కళాశాల, సి.బెళగల్
-Vs- శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాల, డోన్

స్పందిస్తేనే.. నిజమైన పండగ

(మొదటిపేజీ తరువాయి) 1430 అర్జీలున్నాయి. వీటిని పరిష్కరించడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరికొన్ని రాజకీయ పలుకుబడితో మోక్షానికి దూరమవుతున్నట్లు తెలుస్తోంది.

● వచ్చిన అర్జీల్లో సామాజిక, వ్యక్తిగత సమస్యలను ఆర్థిక, ఆర్థికేతరంగా గుర్తించి పరిష్కారబాటకు శ్రీకారం చుట్టారు. ఆర్థికపరమైన వ్యక్తిగత అర్జీల పరిష్కారంలో జిల్లా 98 శాతంపైగా పరిష్కరిస్తూ ఫర్వాలేదనిపిస్తోంది.

జిల్లాలో 2014లో ప్రారంభమైన 'జన్మభూమి -మన ఊరు' కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన సమస్యల అర్జీల పరిస్థితి

- ✦ **నాలుగు విడతల్లో అందిన అర్జీలు: 6,18,839**
- ✦ **పరిష్కారం: 1,90,953**
- ✦ **పరిశీలన చేసినా మంజూరుకు నిరీక్షణ: 2,99,075**
- ✦ **దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్నవి: 1,810**
- ✦ **రద్దు చేసిన అర్జీలు: 27,001**

కొన్ని అర్జీలు మూలకే...

జిల్లాలో జన్మభూమి కార్యక్రమాల్లో వచ్చే అర్జీల్లో ముఖ్యంగా రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, కొత్తగా ఇళ్లకై వచ్చే అర్జీలు మూలకు చేరుతున్నాయనేది వాస్తవం. జన్మభూమిలో వచ్చే అర్జీలను గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల వారీగా క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేసి అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఆన్‌లైన్ చేయాలి. రేషన్‌కార్డులు ప్రభుత్వం మంజూరు చేసినప్పుడు కదా అనే భావన ఎలాంటి విచారణ చేయకుండా అర్జీలను మూలన పడేస్తున్నారు. రేషన్‌కార్డుల అర్జీలు కుప్పలుతెప్పలుగా తహసీల్దార్ కార్యాలయాల్లో ఆన్‌లైన్ కంప్యూటరీకరణ కాకుండా నిలిచిపోయాయి.. కార్డులు ఇవ్వకపోతే ప్రజల్లోకి ఎలా వెళతామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు గత జన్మభూమి కార్యక్రమంలో ఇళ్లు లేనివారికి ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చామని, ఇప్పుడు ఇళ్లు మంజూరు చేయకుండా గ్రామసభలకు వెళితే ప్రజలు నిలదీస్తారని స్వయాన గృహనిర్మాణ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు ఎదుట కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ ఆవేదన వ్యక్తం చేయడం ఇందుకు తార్కాణం.

కొన్ని శాఖల్లో వెనుకబాటు...

వచ్చిన అర్జీలు పరిష్కరించడంలో నాలుగైదు శాఖలే పని చేస్తున్నాయని గణాంకాలను చూస్తే అర్థమవుతున్నాయి. ఆర్ అండ్‌బీ, అటవీ శాఖ, పోలీసు, బ్యాంకులు, పురపాలికలు, డీఆర్‌డీఏ, డ్వామా, మైనింగ్, పరిశ్రమలు, భూగర్భజల, సంక్షేమశాఖలు అందిన అర్జీలపై స్పందించడం లేదు. సమస్య పరిశీలన చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది జన్మభూమి అర్జీలను పరిశీలిస్తే గృహాల మంజూరు 31%, రేషన్‌కార్డులు 25%, పింఛన్లు 15%, ఇళ్లస్థలాలు 15% పరిష్కారం చేయగా.... మిగిలిన శాఖల పనితీరు సున్నాగా మిగిలిపోయింది.

జన్మభూమి కమిటీలతో మరికొన్ని...

సంక్షేమ పథకాల అమలు తీరులో పారదర్శకత కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన జన్మభూమి కమిటీలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని అర్హతలుండి ఒక పథకానికి దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసుకుంటే జన్మభూమి కమిటీ సిఫార్సు చేస్తేనే పథకం మంజూరవుతుంది. లేదంటే ఆ దరఖాస్తు దరఖాస్తుగానే మిగిలిపోతున్న పరిస్థితి. జన్మభూమి కమిటీలకు పారదర్శకత కాదు పవర్ ఇచ్చినట్లు భావించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్వయం ఉపాధి రాయితీ రుణం, ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు ఇలా ఏ పథకం పొందాలన్నా అర్జీదారులు జన్మభూమి కమిటీని ఆశ్రయించాల్సిందే. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం చేరాలన్న ముఖ్యమంత్రి లక్ష్యం కమిటీల పేరుతో అక్కడక్కడా నీరుగారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పింఛన్ల విషయంలో ఇప్పటికే ప్రభుత్వం గుర్తించి కొత్త పంథా తీసుకొచ్చింది. ఒక్కో మండల నోడల్ అధికారికి వంద పింఛన్లు మంజూరుచేసే అధికారం ఐదో విడత జన్మభూమి-మన ఊరులో ఇచ్చింది.



టైర్లు రక్షణగా నిలుస్తున్నాయి

ప్రమాదాలకు అడ్డుకట్ట ఇలా..

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : జాతీయ రహదారిలోని ఉంగరానిగుండ్ల గ్రామం వద్ద డివైడర్లను పగలగొట్టి అడ్డంగా రహదారి ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. డోన్ గ్రామీణ పోలీసులు డివైడర్లను పగలకొట్టిన ప్రాంతంలో ఇలా టైర్లు ఏర్పాటుచేసి ప్రమాదాలకు అడ్డుకట్ట వేశారు. నిబంధనలు అతిక్రమించి టైర్లను తొలగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఇలా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలిగితే ఎంతోమంది ప్రాణాలు కాపాడగలిగిన వారవుతారు.

గ్రామస్థాయి నుంచే ఉద్యమించాలి

ముద్దవరం (బేతంచెర్ల), న్యూస్‌డే: ఎస్సీ వర్గీకరణ కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నవీన్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ముద్దవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. 2018లో ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం గ్రామస్థాయిలో కమిటీలు వేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈనెల 20న విజయవాడలో నిర్వహించే విశ్వరూప దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు జొల్లు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రాముడు, యల్లకృష్ణ, సూరి, గ్రామపెద్దలు రాధయ్య, శేఖర్, బాలమద్దయ్య పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో ఏవీ విందు రాజకీయం

ఈనాడు డిజిటల్ – కర్నూలు:

ఆళ్లగడ్డలో ఏవీ సుబ్బారెడ్డి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన విందు రాజకీయంగా మారింది. నియోజకవర్గంలోని ప్రధాన చోటా మోటా నాయకులు, ప్రజాప్రతినిధులను ఏవీ ఆహ్వానించారు. ఈ విందుకు ఎవరూ వెళ్లకూడదంటూ పరోక్షంగా నాయకులను మంత్రి అఖిలప్రియ ఆదేశించినట్లు సమాచారం. ఆమె ఆదేశాలు ఫలితం లేకపోగా స్వయాన అఖిలప్రియ మేనమామ ఎస్వీ ప్రసాదరెడ్డి ఏవీ విందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నంద్యాల, ఆళ్లగడ్డ ఈ రెండింటిలో 'ఆడా ఉంటా..ఈడా ఉంటా'నంటూ ఏవీ చెప్పారు. ఆళ్లగడ్డలో భూమా లేని లోటును నేను తీరుస్తా అని ఆయన విందులో ప్రకటించడం కొత్త సంవత్సరంలో రాజకీయానికి తెరలేపింది.

● భూమా నాగిరెడ్డి ఆప్తమిత్రుడైన ఏవీ సుబ్బారెడ్డి నంద్యాల రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. నాగిరెడ్డి మృతి తర్వాత భూమా కుమార్తె, మంత్రి అఖిలప్రియ, ఏవీ సుబ్బారెడ్డి మధ్య కారణాలు ఏవైనా దూరం మాత్రం పెరిగిపోయింది. నంద్యాల ఎన్నికల సమయంలో స్వయానా సీఎం కలుగజేసుకుని అందరూ కలసికట్టుగా పనిచేయాలని నిర్దేశించారు. ఎన్నికల ప్రచారం, విజయోత్సవాల వరకు కలసి పనిచేసినట్లుగా కనిపించినా ఆ తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు అలాగే కొనసాగుతున్నాయి. ఈ మధ్య జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నిక మంత్రికి-ఏవీకి మధ్య పోటీగా ప్రచారం సాగింది. ఈ ఎన్నికల్లో ఏవీ మద్దతుదారుడు సూర్యనారాయణరెడ్డి విజయం సాధించారు. ఆ విజయోత్సవ వేడుకలను సైతం ఏవీ సుబ్బారెడ్డి అట్టహాసంగా నిర్వహించారు. ఇక నూతన సంవత్సరం సందర్భంగా ఆళ్లగడ్డలో ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేయడం ఇద్దరి మధ్య విభేదాలను తారస్థాయికి తీసుకెళ్లినట్లు సమాచారం.

మార్గదర్శిలో కొత్త చిట్టీలు

సమాచార వాహిని

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : వినియోగదారులు తమ సొమ్మును చిట్టీల రూపంలో పొదుపు చేసుకొనేందుకు మార్గదర్శకంగా నిలుస్తున్న మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో జనవరి నెలలో కొత్త చిట్టీలు ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ కర్నూలు శాఖ మేనేజరు ఎస్.వెంకటేశు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నివర్గాల వారికి అందుబాటులో నిలుస్తున్న చిట్టీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిట్టీల వివరాలు, ఇతర సమాచారానికి స్థానిక పార్కురోడ్డు, భూపాల్ కాంప్లెక్స్ రెండో అంతస్తులోని మార్గదర్శి కార్యాలయంలో లేదా 08518-220939, 278939, 227785, మేనేజరు ఎస్.వెంకటేశును 80084 44116 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

చిట్టీ గ్రూప్	కాలపరిమితి	నెలసరివాయిదా	చిట్టీ విలువ
ఎల్‌టీ003వీక్యూ	50	1,00,000	50,00,000
ఎల్‌టీ022ఎక్స్‌క్యూ	50	20,000	10,00,000
ఎల్‌టీ046టీక్యూ	50	10,000	5,00,000
ఎల్‌టీ030ఎస్‌క్యూ	50	6,000	3,00,000
ఎల్‌టీ005ఏక్యూ	50	3,000	1,50,000
ఎఫ్‌టీ004డీక్యూ	40	50,000	20,00,000
టీటీ026టీక్యూ	30	10,000	3,00,000

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

ప్యాపిలి, న్యూస్‌టుడే: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేస్తామని ఎస్సీ, ఎస్టీ వ్యవస్థాపకుడు ఆర్.సుంకయ్య అన్నారు. సోమవారం ప్యాపిలిలో ఎస్సీ, ఎస్టీ హక్కుల రాష్ట్రీయ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో మండల కార్యవర్గం ఎన్నుకున్నారు. ముందుగా స్థానిక బస్టాండు సమీపంలోని డా.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. స్థానిక అతిథి గృహంలో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడుగా జె.రాజశేఖర్, ఉపాధ్యక్షుడుగా పరుశురాం, కార్యదర్శిగా సునీల్, ఆర్థిక కార్యదర్శిగా శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా ఆర్.భాస్కర్, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

నేడు ప్రైవేటు క్లినిక్‌లు మూసేయాలని ఐఎంఏ పిలుపు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు మంగళవారం అన్ని ప్రైవేటు ఆస్పత్రులను ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మూసేసి నిరసన తెలపాలని ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బిల్లు ప్రవేశపెట్టడం వల్ల వైద్యకళాశాల ఏర్పాటు సులభంగా మారి విచ్చలవిడితనమవుతుందని చెప్పారు. ప్రైవేటు కళాశాలలకు పీజీ, యూజీ సీట్లు ఇవ్వాలంటే మెడికల్ కౌన్సిల్ పరిశీలించి ఇచ్చేదని, ఈ బిల్లుతో ఆ అధికారం ఉండదన్నారు. మెడికల్ కౌన్సిల్‌లో కేవలం వైద్యులు మాత్రమే ఉంటారని, నేషనల్ మెడికల్ కమిషన్‌లో రాజకీయ పార్టీ నేతలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, కేవలం ఐదుగురు వైద్యులు మాత్రమే ఉంటారని చెప్పారు. దీనివల్ల జాతీయస్థాయిలో బోధన కళాశాలలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. మంగళవారం అత్యవసర కేసులను మాత్రమే వైద్యులు చూస్తారని ఆయన పేర్కొన్నారు.

పడిగాపులు.. ఎన్నాళ్లు!

- తూకాలు పట్టరు.. పట్టినా తరలించరు
- లారీలు రాక వేలాది బస్తాలు మార్కెట్లోనే
- సమస్య పరిష్కారమయ్యేదెప్పుడు
- దృష్టి సారించని అధికారులు



కాటాలు పట్టని వేలాది బస్తాలు

పత్తికొండ గ్రామీణ, పత్తికొండ, న్యూస్‌టుడే: పట్టణంలోనూ, పల్లెల్లోనూ నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటుతుంటే, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు కొత్త బట్టలు వేసుకొని కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటూ మిఠాయిలు పంచుకొంటుంటే.. మాసిన దుస్తులతో, నెరిసిన గడ్డాలతో ఓ పూట తింటూ మరో పూట పస్తులుంటూ అవస్థలు పడుతున్న వేరుసెనగ రైతుల దుస్థితి చూస్తే అయ్యో అనక తప్పదు. పత్తికొండ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వేరుసెనగ బస్తాలు విక్రయించి గ్రామాలకు చేరుకొని కుటుంబీకులతో నూతన సంవత్సర వేళ వేడుక చేసుకొందామనుకొన్న రైతులు గత వారం రోజులుగా ఇక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్‌కు వచ్చిన వేలాది బస్తాలను కొనుగోళ్లు చేయటంలో ఆయిల్‌ఫెడ్ అధికారుల నిర్లక్ష్యం, కాటాలు పట్టినా రోజుల తరబడి మార్కెట్‌లోనే ఉంచడం, వాటికి బాధ్యత రైతులనే చేయటంతో వాటి వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. జనవరి 1వ తేదీన నూతన సంవత్సర వేడుకలు పండగ వాతావరణాన్ని తలపించినా తమకు మాత్రం పస్తులు తప్పటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం పరిస్థితి సద్దుమణిగిందనుకున్న నేపథ్యంలో వేరుసెనగ రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. మార్కెట్‌కు తెచ్చిన బస్తాల సంరక్షణ వారికి కత్తిమీద సాములా మారింది. రాత్రి సమయాల్లో చలిగాలికి, దోమల, పందుల బెడదతో బెంబేలెత్తుతున్నారు. ఇళ్ల వద్ద నుంచి తెచ్చుకున్న చాలీచాలని డబ్బులు అయిపోవటంతో వేరుసెనగ విత్తనాలతోనే కడుపు నింపునింపుకొని కాలం వెళ్లదీస్తున్నారు. ఇన్ని అవస్థల మధ్య తామంతా సతమతమవుతున్నా పట్టించుకొనే నాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదో కనీస మద్దతు ధర ఇస్తున్నారని ఇక్కడకు వస్తే రోజువారీ ఖర్చులు రూ. వందలు దాటుతున్నాయని వారు వాపోతున్నారు.

లారీలు రాకే ఈ ఆలస్యం

–మురళీమోహన్, ఆయిల్‌ఫెడ్ ప్రతినిధి

కొన్ని రోజుల నుంచి వచ్చిన బస్తాలను తూకాలు పూర్తి చేశాం. లారీలు సకాలంలో రాకపోవటంతోనే తూకాలు వేసిన బస్తాల తరలింపు నిలిచిపోయింది. పై అధికారులతో మాట్లాడుతున్నాం. సమస్య త్వరలో పరిష్కారమవుతుంది. ఇక్కడ ఉన్న బస్తాలన్నింటినీ తరలించే వరకు రైతులు ఎవ్వరూ మార్కెట్‌కు తీసుకురావద్దని చెబుతున్నాం. అయినా బస్తాలను తీసుకువచ్చి వారు ఇక్కడ ఇబ్బందులు పడుతున్నారు.

వారంరోజుల నుంచి పలకరించే దిక్కులేదు

–బాలయ్య, చక్కరాళ్ల



వేరుసెనగ బస్తాలను విక్రయించేందుకు వారంరోజుల క్రితం ఇక్కడకొచ్చాం. ఇక్కడ పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులు తిండీ తిప్పలు మానేసి ఇక్కడే ఉంటున్నా కనీసం పలకరించే దిక్కులేదు. రైతులు పడుతున్న ఇబ్బందులు ఎవ్వరికీ పట్టవు.. ఆదరించేవారే లేరు.

చలి చంపేస్తోంది

–మాలిక్‌భాషా, కోటకొండ



ఐదురోజులుగా బస్తాల వద్దే ఉండి రాత్రి పూట జాగారం చేస్తున్నాం. బస్తాలను విడిచి పక్కకు వెళ్లేందుకు వీలు లేదు. రాత్రి పూట చలి చంపేస్తుంది. ఓ వైపు పందుల బెడద, మరో వైపు దోమలు చంపుతున్నాయి. ఇన్ని కష్టాలు పడుతున్నా అధికారుల కరుణ లేదు.

ఎన్ని రోజులు ఉండాల్సి వస్తుందో..

–మంటెన్న, బంటుపల్లి



వారం రోజుల కిందట ఇక్కడికి వచ్చాం. వేరుసెనగ తూకాలు పట్టేవారు లేరు. కాటాలు పట్టడానికి ఇన్ని రోజులు పడితే వాటిని తరలించాలంటే ఎన్ని రోజులు పడుతుందో తెలియదు. ఇప్పటికే కాటాలు పట్టిన వందలాది బస్తాలు ఇంకా మిగిలి ఉన్నాయి. ఎప్పుడు పట్టిన బస్తాలను అప్పుడే లారీల్లో తరలిస్తే రైతులకు ఇలా ఇబ్బంది ఉండదు.

ఆదాయం కన్నా ఖర్చులే అధికం

–రంగస్వామి, చెన్నంపల్లి



బహిరంగ మార్కెట్‌లో అమ్మితే ధర తక్కువని, మద్దతు ధర బాగుందని ఇక్కడకు వచ్చాం. ఎరక్కపోయి వచ్చి ఇరుక్కున్నాం. సరకును కాటా పట్టిన తర్వాత వారం రోజుల వరకు ఇక్కడే ఉండాలంటే ఎలా. ఒక్కో రైతుకు కనీసం రోజుకు రూ.300 ఖర్చు అవుతోంది. ధరను ఆశిస్తే ఖర్చుల కిందే మొత్తం అయిపోతుంది.



స్వామివారి సన్నిధిలో శ్యామ్‌ప్రసాద్ కుటుంబ సభ్యులు

మల్లన్నసేవలో ఆదాయపన్ను శాఖ కమిషనర్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి సోమవారం హైదరాబాద్‌కు చెందిన ఆదాయపన్ను శాఖ ముఖ్య కమిషనర్ శ్యామ్ ప్రసాద్ చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద అధికారులు స్వాగతం పలికారు. ఆయన స్వామి అమ్మవార్లకు రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు.



గోనెగండ్లలో సైకిల్‌యాత్రలో ఆస్ట్రేలియా వాసి విల్

పర్యాటక అందాలను సందర్శించేందుకే..

☛ ఆస్ట్రేలియా దేశస్థుడు విల్ భారతదేశ సైకిల్ యాత్ర



ఆస్ట్రేలియా వాసికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న గ్రామప్రజలు

గోనెగండ్ల,న్యూస్‌టుడే: భారతదేశంలోని పర్యటక కేంద్రాలను సందర్శించేందుకే సైకిల్‌యాత్ర చేపట్టినట్లు ఆస్ట్రేలియా దేశంలోని మెల్‌బోర్న్ ప్రాంతానికి చెందిన విల్ అన్నారు. సోమవారం గోనెగండ్లలో సైకిల్‌యాత్ర చేస్తున్న ఆస్ట్రేలియా వాసిని గ్రామప్రజలు ఆపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తాను వడ్రంగి పని చేస్తున్నట్లు విల్ తెలిపారు. గతేడాది డిసెంబరు 28న సైకిల్‌తో హైదరాబాదుకు వచ్చినన్నారు. హైదరాబాదు - గోవా వయా కర్ణాటక మీదుగా వెళ్తున్నట్లు వివరించారు.

పోలీసుల విస్తృత దాడులు ☛ 68 కేసుల నమోదు



ద్విచక్ర వాహన చోదకులను హెచ్చరిస్తున్న మాట్లాడుతున్న డీఎస్పీ అంకినీడు ప్రసాద్

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి ఆదోని పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్‌పై పోలీసు అధికారులు పట్టణంలో విస్తృతంగా దాడులు చేపట్టారు. స్థానిక భీమాస్ కూడలి, శ్రీనివాసభవన్, పాతబస్టాండు, కొత్తబస్టాండు, పోలీసు కంట్రోల్ రూమ్ కూడలిల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్ పర్యవేక్షణలో సీఐలు శంకరయ్య, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, దైవ ప్రసాద్, ఎస్సైలు వేణుగోపాల్‌రాజు, విజయ్, రంగ, బాబు తదితరులు పట్టణంలో దాడులు చేపట్టి 32 కేసులు నమోదు చేశారు. ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్న గుర్తించి 36 కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధించారు. ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వాహనాల చోదకులు వాహనాల కోసం స్థానిక ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు.

ఔషధ నియంత్రణ అధికారులకు పురస్కారాలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : నకిలీ మందులు పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు కర్నూలు డ్రగ్ అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌కు, నకిలీ మందుల తయారీదారులతోపాటు అక్రమంగా మందులను సరఫరా చేస్తున్న 8 మందిపై కేసులు నమోదు చేసినందుకు నగర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అబిద్ అలీకి పురస్కారాలు లభించాయి. ఈ మేరకు విజయవాడలో ఔషధ నియంత్రణ డైరెక్టర్ జనరల్ రవి శంకర అయ్యర్, స్టేట్ డైరెక్టర్ ఎంబీఏ ప్రతాప్ చేతుల మీదుగా అందుకొన్నట్లు ఔషధ నియంత్రణ సహాయ సంచాలకులు చంద్రశేఖర్ తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసేవారిపై గతేడాది 8 కేసులు నమోదు చేసి జైలుకు పంపామన్నారు. జిల్లాలో నకిలీ మందుల తయారీదారులపై నిఘా పెట్టామని, ఆధారాలు దొరికితే వారిపై చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు.





ఉత్తమ సహాయ సంచాలకులుగా పురస్కారం అందుకొంటున్న అదనపు సంచాలకులు చంద్రశేఖర్... ఉత్తమ పరిశోధన పురస్కారం అందుకుంటున్న అబిద్ అలీ

శ్రీశైలం

తెరపై ఈనాడు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: లక్ష్మీరంగా: హాలో, **రంగమహాల్:** మిడిల్ క్లాస్ అబ్బాయి, **షిర్డీసాయి:** 2 కంట్రీస్.

కూరగాయల ధరలు నిన్నటివి

(కిలో.రూ): టమోట 06, పచ్చిమిర్చి 30, వంకాయ 20, బెండకాయ 30, ఉల్లిగడ్డ 50, క్యారెట్ 40, బీట్‌రూట్ 50, చౌళె కాయ 40, కాలిఫ్లవర్ 40, బీన్స్ 40, బీరకాయ 40, కాకర కాయ 40, నిమ్మకాయలు (వంద) 180, అల్లం 60, చిక్కుడు 50, ముల్లంగి 40, దొండకాయ 40, బంగాళదుంప 30.

నిత్యావసర వస్తువుల ధరలు

(కిలో.రూ): సోనమసూరి బియ్యం 45, జొన్నలు 24, పామాయిల్ 70, వేరుశనగ నూనె 110, చక్కెర 38, కందిబేడలు 60, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మా రవ్వ 38, బాంబేరవ్వ 36, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 80, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 45, కొబ్బెర 200, ధనియాలు 120, చింతపండు 220, వెల్లుల్లి 80, మినప బేడలు 90.

సాధికార మిత్ర.. సంక్షేమ వారధి

★ పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం బాధ్యతలు ★ సంక్షేమ పథకాల అమలుపై అవగాహన
★ జన్మభూమి మా ఊరులో సాధికారమిత్రల పరిచయం ★ 35 కుటుంబాలకు ఒకరు
★ అర్హులకు పథకాలు అందించడమే ధ్యేయంగా ముందుకు

మండల డీఆర్‌డీఏ వివరాలు

మండలం : ఆత్మకూరు

గ్రామాలు : 13

పొదుపు సంఘాలు : 671

గ్రామైక్య సంఘాలు : 41

పొదుపు సభ్యులు: 7750

మండల క్లస్టర్లు: 300

సాధికార మిత్రలు: 300

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. ఇందు కోసం రూ.కోట్లు వెచ్చిస్తోంది. ఇంత వరకు బాగానే క్షేత్ర స్థాయిలో వాటి ఫలాలు అర్హులకు చేరడం లేదు. అమలులో అధికారుల అలసత్వం, నాయకుల ప్రమేయం రీత్యా అనర్హులు లబ్ధి పొందుతున్నారు. ఫలితంగా సర్కారుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం సంక్షేమ పథకాల పరిశీలన కోసం పొదుపు మహిళలను సాధికార మిత్రలుగా ఎంపిక చేసింది. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించి పూర్తి స్థాయిలో పథకాలు అందేలా చర్యలు తీసుకుంది. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో వీరిని పరిచయం చేయనున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేయనున్నారు.


సాధికారమిత్రలకు అధికారుల శిక్షణ

సాధికార మిత్రల బాధ్యలు

సాధికార సర్వే ద్వారా ఎంపిక చేయబడిన ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించారు. ఎన్నుకోబడిన సాధికార మిత్ర ఈ కుటుంబాలకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించాలి. పభుత్వ పథకాలైన పక్కా గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్డి, రాయితీ రుణాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా తదితరవి అందేలా చూడనున్నారు. ఇప్పటి వరకు ఎన్ని కుటుంబాలకు అందాయి, అర్హత కలిగి ఉన్నా పథకం అందని వారి వివరాలు నమోదు చేసుకోవాలి. ఈ కుటుంబాల్లో ఎవరైనా విద్యావంతులు, స్వయం ఉపాధిపై శిక్షణ పొందిన వారు ఉంటే వారి గురించి తెలుసుకోవాలి. ఈ వివరాలన్నింటిని ప్రభుత్వం రూపొందించిన అంతర్జాలంలో నమోదు చేయాలి.

క్లస్టర్ల ఎంపిక, శిక్షణ పూర్తి

సంక్షేమ పథకాలపై ప్రభుత్వం, ప్రజలకు వారధిగా ఉండాల్సిన సాధికార మిత్రల ఎంపిక పూర్తయింది. వీరు పని చేయాల్సిన క్లస్టర్ల ప్రక్రియ ముగిసింది. ఆత్మకూరు మండలంలో మొత్తం 300 క్లస్టర్లుగా విభజించి 300 మంది సాధికార మిత్రలను ఎన్నుకున్నారు. ఎంపిక చేయబడిన వారికి శిక్షణ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సాధికార మిత్రలు అవలంబించాల్సిన చర్యలు, సర్వేలు, ప్రజలతో ఎలా మమేకం కావాలనే విషయాలను శిక్షణలో వివరించారు. సాధికార మిత్రలకు వెలుగు శాఖతోనే కాకుండా మిగిలిన ప్రభుత్వ శాఖలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఏ శాఖకు సంబంధించిన సమస్యను ఎదుర్కొంటున్నారో తెలుసుకొని వారిని సంబంధిత అధికారుల వద్దకు తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలి.

అర్హులకు పథకాలు అందేలా కృషి చేస్తాం

- రోజమ్మ, సాధికారమిత్ర, కరివేన



పేద ప్రజలకు ప్రభుత్వం వర్తింపజేస్తున్న సంక్షేమ పథకాలు చాలా వరకు దరి చేరటం లేదు. పక్కా గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఉపకార వేతనాలు, పింఛన్లు, రేషన్ కార్డులు లేని అర్హులు చాలా మంది ఉన్నారు. ఇలాంటి వారి వివరాలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. పథకం దరి చేరేలా కృషి చేస్తాం.

కుటుంబాల సమగ్ర వివరాలు


-షఫివూన్, సాధికార మిత్ర, నల్లకాల్వ



ఒక్కొక్క సాధికార మిత్రకు 35 కుటుంబాలు అప్పగించారు. ఈ కుటుంబాలకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించాలి. ఇంటింటికీ వెళ్లి కుటుంబ ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకుంటున్నాం. గతంలో నిర్వహించిన సాధికార సర్వేలో సేకరించిన వివరాలను అప్పగించారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, విద్య, కుటుంబ సభ్యుల జీవనోపాధిపై వివరాలు సేకరించాం. వివరాలు అందుబాటులో ఉండటం వల్ల సర్వే సులభతరమవుతుంది.

సాధికార మిత్రలే కీలకం

-మిద్దె పుల్లయ్య, ఏపీఎం




భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల వర్తింపులో సాధికార మిత్రలే కీలకం కానున్నారు. ప్రతి సాధికార మిత్ర ఆధ్వర్యంలోని కుటుంబాలకు పథకాలు దరిచేరాలంటే ఆమె ద్వారానే అధికారులకు చేరాల్సి ఉంటుంది. క్లస్టర్లు, సాధికార మిత్రల ఎంపిక పూర్తి చేసి శిక్షణ కూడా ఇచ్చాం. మిత్రలకు ఏవైనా సమస్యలు ఎదురైతే టోల్‌ఫ్రీ నంబరు 1100కు ఫోన్ చేయవచ్చు.

హజ్ యాత్ర ప్రకటనపై హర్షం


నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే : ఇకపై సంరక్షకుడితో పని లేకుండానే ముస్లిం మహిళలు హజ్‌యాత్ర చేయవచ్చునని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయడం పట్ల భాజపా రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముక్తార్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా హజ్‌యాత్రకు వెళ్లే వారిని లాటరీ విధానం ద్వారా ఎంపిక చేసే వారు. అయితే ఇకమీదట హజ్ యాత్ర చేయాలనుకునే మహిళలకు లాటరీ నుంచి మినహాయించి ప్రత్యేక క్యాటగిరి కింద అనుమతి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం సంతోషకరమన్నారు. ముస్లింల అభివృద్ధికి ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

స్నానపుఘట్టానికి అందాలు

గంగాభవాని వద్ద అభివృద్ధి చేస్తున్న పనులు



శ్రీశైలం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో సుమారు మూడు దశాబ్దాల క్రితం భక్తుల సౌకర్యార్థం స్నానాలు ఆచరించే విధంగా ఏర్పాటు చేసిన గంగా భవాని ఘట్టాలను అభివృద్ధి చేసేందుకు దేవస్థానం ఈవో భరత్‌గుప్తా ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్నానపుఘట్టాల వద్ద శివుడి విగ్రహం ఏర్పాటు చేశారు. శివుడి విగ్రహంపై నిరంతరం నీరు జాలువారే విధంగా ప్రత్యేక మోటార్లు, విద్యుత్తు దీపాల ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి.


వెండి రథంపై స్వామిఅమ్మవారు

వైభవంగా వెండి రథోత్సవం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో సోమవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు వైభవంగా వెండి రథోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను వెండి రథంపై ఆశీనం గావించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిఅమ్మవార్ల దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్నారు.

కలిసికట్టుగా విజయవంతం చేద్దాం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఈ నెల 2 నుంచి 11 వరకు జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఐటీడీఏ పీవో, నోడల్ అధికారి కె.రామశేషు అధికారులకు సూచించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. 2వ తేదీన శ్రీశైలంలో, 4న లింగాలగట్టులో, 6న సున్నిపెంట లేబర్‌కాలనీలో, 8న హఠకేశ్వరంలో, 11న సున్నిపెంట ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగుతుందన్నారు.

మహానంది, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్పీడీవో ఎస్.నరసింహులు అధికారులకు సూచించారు. ఈ నెల 2 నుంచి మండలంలోని సీతారామాపురం, మసీదుపురం గ్రామాలో 3న తమడపల్లె, నందిపల్లె, 4న ఉల్లిగడ్డల బొల్లవరం, 5న గోపవరం, 6న బుక్కాపురం, 8న అబ్బీపురం, 9న గాజులపల్లె, 10న తిమ్మాపురం, 11న మహానంది గ్రామాల్లో జరుగుతాయన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే జన్మభూమి-మీ ఊరు కార్యక్రమం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు.


అధికారులతో సమావేశమైన ఐటీడీఏ పీవో రామశేషు

సిద్దాపురం ఎత్తిపోతల పథకం జాతికి అంకితం

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని జనవరి 7న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జాతికి అంకితం చేయనున్నట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. 1993-94లో వెలుగోడు నుంచి ఆత్మకూరుకు నీరు తెచ్చి సస్యశ్యామలం చేసే ప్రాజెక్టు నిర్మాణం కోసం తన తండ్రి బుడ్డా వెంగళరెడ్డి హయాంలో ప్రారంభించారన్నారు. బుడ్డా సీతారామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సర్వే చేయడం జరిగిందన్నారు. నూతన సంవత్సరం ప్రజలకు సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి కానుకగా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పట్టణ అధ్యక్షుడు కృష్ణగౌడు, వరాల మాలిక్, మాజీ ఎంపీపీ మహేశ్వరయ్య, నాయకులు తిరుపమయ్య, బన్నూరు రామలింగారెడ్డి, యుగంధర్‌రెడ్డి, రామ్మూర్తి, బాషా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

మాంసం ధరలు

(కిలో.రూ.): కోడి మాంసం 180, తోలుతీసిన కోడి మాంసం 200, పొట్టేలు మాంసం 480, చేపలు 100, కోడి గుడ్లు (వంద) 420.

నియోజకవర్గ ఎమ్పీడీవో ఫోన్ నంబర్లు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే:

ఆత్మకూరు:	9704234583
వెలుగోడు:	9704234586
బండిఆత్మకూరు:	9100971476
మహానంది:	9704234587

శ్రీశైలం

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి


తిమ్మాపురం: ప్రభుత్వ వైద్యశాలలో..


బండిఆత్మకూరు: ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న తెదేపా నేతలు


బండిఆత్మకూరు: ఎస్సై విష్ణునారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్


తిమ్మాపురం: శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారులు


ఆత్మకూరు గ్రామీణ: ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారి


ఏపీ హజ్‌కమిటీ చైర్మన్ అహమ్మద్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు


ఆత్మకూరు గ్రామీణం: కేక్ తినిపించుకుంటున్న విద్యార్థులు


ఆత్మకూరు గ్రామీణం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

కొత్తబంగారులోకం 2018


మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ కంచర్ల సురేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకుడు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంతో పాటు శ్రీశైలం నియోజకవర్గంలోని ప్రతిపల్లె ఆనందంగా నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎం.తిమ్మాపురంలోని 24 గంటల ప్రాథమిక ఆసుపత్రిలో వైద్యులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, మండలాధ్యక్షురాలు చింతం నాగమణి, క్రాంతికుమార్ దంపతులు, గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను కోటి ఆశలతో విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, ప్రజలు జరుపుకొన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వేడుకలకు అందుబాటులో ఉండటంతో మండలంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు, నాయకులు అభినందనలు తెలిపారు. పీఆర్‌టీయూ కాలమాన పట్టికను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. యూటీఎఫ్ కాలమాన పట్టికను నగర పంచాయతీ చైర్మన్ నూర్ అహమ్మద్, మండల విద్యాధికారి జానకిరామ్ విడుదల చేశారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్లో డీఎస్పీ మాధవరెడ్డి కేక్ కట్ చేశారు. ఆత్మకూరు సీఐ కృష్ణయ్యను స్టార్‌టీం యువకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. అబ్కారీ సీఐ జానకిరామ్‌ను ఎస్సైలు, కానిస్టేబుళ్లు పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: వెలుగోడు జలాశయాన్ని నిర్మించి శ్రీశైల నియోజకవర్గంతో పాటు తమిళనాడు వరకు రైతులు రెండు సార్లు పంటలు సాగు చేసుకుంటున్నారంటే ఎన్టీఆర్ ఘనతేనని తెదేపా నేతలు పేర్కొన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు ఇస్మాయిల్, నాగేశ్వరరావు, జాకీర్‌ఖాన్, కొత్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు పట్టణం: చైర్మన్, కమిషనర్ల సంబరాలు


కేక్‌కట్ చేస్తున్న సీపీఎం నాయకులు


వెలుగోడు: మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు



వెలుగోడు: కేక్ కట్ చేస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సర్పంచి అబ్దుల్ కాలం


మహానందిలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

మహానందిలో భక్తుల సందడి

మహానంది, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా సోమవారం వేలాది మంది భక్తజనంతో మహానంది పుణ్యక్షేత్రం కళకళలాడింది. స్థానిక రుద్రగుండం పుష్కరిణీ, చిన్నకోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లతో పాటు సీతాకోదండ రాములవారికీ అర్చనలు, అభిషేకాలు, నామార్చన పూజలు చేశారు.

వైభవంగా వార్షిక ఆరుద్రోత్సవ పూజలు



శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో కొలువుదీరిన మల్లికార్జున స్వామికి సోమవారం వైభవంగా వార్షిక ఆరుద్రోత్సవం జరిగాయి. 11 మంది అర్చకులు, వేదపండితులు సంకల్పం పఠించి పూజలు చేశారు. స్వామి వారికి లింగోద్భవకాల రుద్రాభిషేకం జరిపారు. పంచామృతాలతో, వివిధ ఫలోదకాలతో, మల్లికా గుండంలోని పుణ్యజలాలతో అభిషేకించారు.

నేడు నందివాహన సేవ

ఉత్సవంలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి మంగళ వాయిద్యాలు, 3.30 గంటల నుంచి సుప్రభాతసేవ, ప్రాత కాలపూజలు, మహా మంగళహారతి సేవలను జరిపారు. స్వామివారి ఆలయ ముఖ మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తుల ఉత్తర ముఖంగా ఆశీనం గావించి ఆలయ అర్చకులు వేదపండితులు విశేష పూజలు జరిపారు. అనంతరం ఉత్సవ మూర్తులను నందివాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీశైల పురవీధుల్లో స్వామిఅమ్మవార్లకు నందివాహన సేవ వైభవంగా జరిగింది.


మాట్లాడుతున్న డీఎస్పీ మాధవరెడ్డి

పోలీసు వ్యవస్థపై నమ్మకం కల్పిస్తాం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: శాంతి భద్రత పరిరక్షణలో న్యాయం కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రజలకు నమ్మకం కలిగిస్తామని డీఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. గతేడాది జరిగిన నేరాలు, రోడ్డు ప్రమాదాలు, పోలీసుల చర్యలపై సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తున్నామని వివరించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించి మరణాలను అదుపు చేశామన్నారు. ప్రజలు సహకరించి నిబంధనల ప్రకారం వాహనాలు నడిపితే పూర్తిగా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునన్నారు. మహిళల రక్షణ కోసం షీటీం సేవలు, హైవేపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక వాహనంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణయ్య, ఎస్సై వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక వసతులతో పోలీస్ స్టేషన్లు

మహానంది, న్యూస్‌టుడే: మండల పోలీస్ స్టేషన్‌తోపాటు మరో నాలుగింటిని ఆధునిక వసతులతో నిర్మించడానికి పోలీస్ శాఖలోని హౌసింగ్ విభాగం నిర్ణయించింది. మహానంది పోలీస్‌స్టేషన్‌కి సుమారు రూ.60 లక్షలకుపైగా నిధులతో నిర్మించడానికి అనుమతి లభించింది. శ్రీశైలం క్షేత్రంలోని రెండో పోలీస్‌స్టేషన్, నందికొట్కూరు మండలంలోని ముచ్చుమర్రి, రుద్రవరం, బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్లను నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.


మహానంది పోలీస్ స్టేషన్

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

వెలుగోడు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం ఎస్‌టీయూ క్యాలెండర్, డైరీని మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ ముందస్తు ప్రణాళికను రూపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పనూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య, ఎస్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గోపాల కృష్ణ, వెలుగోడు మండల అధ్యక్షుడు మహబూబ్‌వలి, రంగారెడ్డి, రామిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

ఆదోనికి అత్యధిక రేషన్‌కార్డుల మంజూరు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాకు కొత్తగా 27,940 రేషన్‌కార్డులు మంజూరైనట్లు డీఎస్‌వో సుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు. ఆదోనికి 2,875 కార్డులు, కర్నూలు అర్బన్ 2,856, డోన్ 1,,436, కోసిగి 1,321, వెల్దుర్తి 1,151, గోనెగండ్ల 1,002, ఎమ్మిగనూరుకు 977 కార్డులు కేటాయించారన్నారు. అత్యల్పంగా రుద్రవరం మండలానికి 32, సంజామల 35, గోస్పాడు 52, దొర్నిపాడు 83, అవుకు 62, పగిడ్యాల 63, జూపాడుబంగ్లా 128, మిడ్తూరు 115, నందవరం 119, పాములపాడు 133, పత్తికొండ 193, మద్దికెర 121, బండిఆత్మకూరుకు 115 మంజూరు చేశారు. సోమవారం సాయంత్రానికి జిల్లా కేంద్రానికి రావాల్సిన కొత్త రేషన్‌కార్డులు రాలేదు. అనంతపురం జిల్లాలో ముద్రిస్తున్నారని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నారు. తెల్లారితే మంగళవారం జన్మభూమి కార్యక్రమానికి వెళ్లాల్సి ఉన్నా ముద్రణలో జాప్యం కారణంగా కొత్తకార్డులు జిల్లాకు చేరలేదు. ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే పత్తికొండ నియోజకవర్గంలో పత్తికొండ, మద్దికెర మండలాలకు అత్యల్పంగా కార్డులు మంజూరు కావడం గమనార్హం. తహసీల్దార్ల నిర్లక్ష్యం కారణంగా నిర్ణీత కాలవ్యవధిలో ఈ.పీడీఎస్ వెబ్ పోర్టల్‌లో దరఖాస్తులను ఆన్‌లైన్ కంప్యూటరీకరణ చేయకపోవడం వల్లే ఈ సమస్య ఎదురైందని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నారు.



సర్వదర్శనం కోసం వేచి ఉన్న భక్తులు



స్వామివారికి అభిషేకం పూజలు చేస్తున్న భక్తులు

తొలి దర్శనం.. భక్తజన పావనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో స్వయంభువులుగా కొలువైన శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లను సోమవారం భక్తులు దర్శించుకున్నారు. నూతన సంవత్సరం తొలి రోజు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా తెల్లవారుజామున 2.30 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచారు. సుప్రభాతసేవ, ప్రాత కాలపూజలు, మహా మంగళహారతి సేవలను ఏకాంతంలో జరిపారు. ఉదయం 4 గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. 5.30 గంటల నుంచి భక్తులు స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు.



దర్శనానికి బారులు తీరిన భక్తులు

నేటి నుంచి ఐదో విడత జన్మభూమి-మాఊరు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి జిల్లాలో ప్రారంభమవుతుందని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,159 గ్రామసభలు జరగనున్నాయన్నారు. మండల స్థాయిలో మండల టీంలు, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేకాధికారిని నియమించామన్నారు. గ్రామసభ ఉదయం ప్రార్థనతో ప్రారంభమవుతుందని, సమాజ వికాసం, కుటుంబ వికాసం అంశాలతోపాటు నాలుగు విడతల జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదుల్లో పరిష్కారమైన వాటిని గ్రామసభలో చదివి వినిపిస్తామన్నారు. చంద్రన్న బీమా పథకం కింద 1,18,074 మంది విద్యార్థులకు రూ.14.17 కోట్ల ఉపకార వేతనాలను అందిస్తామన్నారు.

ప్రతి నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు, మండలస్థాయిలో నోడల్ అధికారికి ప్రత్యేకంగా వంద పింఛన్లు మంజూరు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.25.80 కోట్లు, వడ్డీలేని రుణాల కింద రూ.20.50 కోట్లు, ఉన్నతి పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు రూ.8 కోట్లు, స్త్రీనిధి కింద రూ.7 కోట్లు, వివిధ కార్పొరేషన్ల ద్వారా రూ.230 కోట్లకుపైగా రుణాలను ఈనెల 11వ తేదీన ప్రతి మండలంలో రుణమేళా నిర్వహించి నిరుద్యోగులకు స్వయం ఉపాధి రాయితీ రుణాలు ఇస్తామన్నారు. పంచాయతీకి ఒక వ్యాయామ ఉపాధ్యాయుడిని క్రీడల నిర్వహణకు నియమిస్తామన్నారు. ఫార్మాట్-1లో మండల తహసీల్దారు నివేదికలు సమర్పిస్తారని, ఫార్మాట్-2లో రోజు వారి నివేదికలను పంపాల్సి ఉంటుందన్నారు. పులికొండ పంచాయతీలో ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : నూతన ఏడాదిలో జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు బాధ్యతాయుతంగా విధులు నిర్వరించి మంచి పేరు తీసుకురావాలని జడ్పీ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కర్నూలులోని ఆయన నివాసానికి వెళ్లిన అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని కోరారు. జడ్పీ ఛైర్మన్‌ను కలసినవారిలో జడ్పీ సీఈవో బీఆర్ ఈశ్వర్, డిప్యూటీ సీఈవో ప్రతాపరెడ్డి, గణాంక అధికారి భాస్కరనాయుడు, జడ్పీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దస్తగిరిబాబు, జిల్లాలోని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు, జడ్పీ ఉద్యోగులు, సిబ్బంది, పాల్గొన్నారు.



జడ్పీ ఛైర్మన్ రాజశేఖర్‌కు కేకు తినిపిస్తున్న సీఈవో ఈశ్వర్



పాతాళగంగను పరిశీలిస్తున్న అధికారులు

కోటను పరిశీలించిన జీఎస్ఐ అధికారులు

తుగ్గలి, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలోని చెన్నంపల్లి కోటను భారత భూగర్భ పరిశోధనా కేంద్రం ఉన్నతాధికారులు సోమవారం పరిశీలించారు. దిల్లీ నుంచి వచ్చిన జీఎస్ఐ డైరెక్టర్ మెహతుల్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం కోటలో కలియతిరిగింది. కోట బురుజులను, ప్రాకారాలను, పాతాళగంగతో పాటు అక్కడ ఓ బండరాయిపై ఉన్న చిత్రాలను పరిశీలించారు. కోటలోని భూగర్భంలో ఖనిజ సంపద ఉందని చెన్నంపల్లి కోటలో చాలా రోజులుగా తవ్వకాలు జరుపుతున్న విషయం తెలిసిందే. తవ్వకాలలో ఇప్పటివరకు అటువంటి సంపద ఏమీ బయట పడక పోవడంతో ఈసారి జీఎస్ఐ అధికారులు వచ్చారు.

కోటను పరిశీలించిన అనంతరం సాయంకాలం అధికారుల బృందం దిల్లీకి తిరిగి వెళ్లినట్లు స్థానిక అధికారులు తెలిపారు. వారి వెంట ఆర్డీవో ఓబులేసు, మైనింగ్ ఏడీ నటరాజన్, తహసీల్దారు గోపాలరావు ఉన్నారు. కోటకు పోలీసు బలగాలు, రెవెన్యూ సహాయకులు కాపలా కాస్తున్నారు.

బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాండ ఏర్పాట్లు



శివరాత్రికి ఇప్పటినుంచే కసరత్తు

భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్నిరకాల చర్యలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో భరత్‌గుప్తా తెలిపారు. ఇప్పటికే కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు తీసుకునే చర్యలపై ఈవో భరత్‌గుప్తా 'ఈనాడు-ఈటీవీ' ముఖాముఖిలో ప్రత్యేకంగా మాట్లాడారు.

ప్రశ్న: శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కలెక్టర్, ఎస్పీల నుంచి ఎలాంటి ఆదేశాలు ఉన్నాయి?

ఈవో: బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వం, తితిదే నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. గ్రామోత్సవాలు, రథోత్సవం, పాగాలంకరణ, లింగోద్భవకాల మహాన్యాస రుద్రాభిషేకం వంటివి ముఖ్య ఘట్టాలు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఇప్పటికే కలెక్టర్, ఎస్పీలు నిర్దిష్ట లక్ష్యాలను సూచించారు.

ప్రశ్న: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 10 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తుల తాత్కాలిక వసతి ఏర్పాటుకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ఈవో: బ్రహ్మోత్సవాల్లో రోజుకు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు వస్తారని తెలుస్తోంది. 50 వేల మంది భక్తులు నిలకడగా శ్రీశైలంలో ఉండిపోతారు. వీరిని దృష్టిలో పెట్టుకుని తాత్కాలిక వసతి సదుపాయం కల్పించేందుకు ప్రణాళిక తయారు చేసుకున్నాం. నూతనంగా నిర్మించిన డార్మెంటరీల్లో భక్తులకు వసతి లభిస్తుంది. శివదీక్షా శిబిరాలు, గంగాసదన్ బహిరంగ స్థలాల్లో భక్తులకు వసతి కల్పిస్తాం. గతం కంటే ఎక్కువ మంది భక్తులకు తాత్కాలిక వసతి కల్పిస్తాం.

ప్రశ్న: బ్రహ్మోత్సవాల్లో దర్శనం క్యూలైన్ల నిర్వహణ ఏవిధంగా ఉండబోతోంది? చంటి పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తారా?

ఈవో: ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు శివదీక్షా భక్తులకు మాత్రమే స్పర్శ దర్శనం ఉంటుంది. మిగతా భక్తులు 6 నుంచి 16 వరకు అలంకార దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. ఉచిత దర్శనం, రూ.200 టిక్కెట్టు క్యూలైన్, శివదీక్షా భక్తుల క్యూలైన్లను మూడు విధాలుగా అమలు చేస్తాం. బ్రహ్మోత్సవాల్లో చంటి పిల్లల తల్లులు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్‌ను ఇప్పటి వరకు శాశ్వాతంగా ఏర్పాటు చేయలేదు. శాంతిభద్రతల సమస్య లేకుండా ఉంటే చంటి పిల్లల తల్లులు, వృద్ధులను సునాయసంగా దర్శనానికి పంపడానికి చర్యలు తీసుకుంటాం. వీఐపీ బ్రేక్ దర్శనాన్ని 3 స్లాట్లుగా ఏర్పాటు చేయనున్నాం. 30 నుంచి 45 నిమిషాల వ్యవధిలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించడానికి ప్రణాళిక తయారు చేయనున్నాం.

ప్రశ్న: భక్తుల రద్ధీకి తగ్గట్లు లడ్డూ ప్రసాదాలు అందిస్తారా?

ఈవో: గతంలో 30 శాతం లడ్డూ విక్రయాలు పెరిగాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని 40 లక్షల లడ్డూ ప్రసాదాలు అందుబాటులో ఉండేవిధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటాం. లక్షన్నర లడ్డూలు నిల్వ ఉండేవిధంగా కేంద్రం ఏర్పాటు చేస్తాం. గతంలో ఒక రోజులోనే ఎనిమిది లక్షల లడ్డూలు విక్రయించడం జరిగింది. ఇప్పుడు 10 నుంచి 12 లక్షలు విక్రయించడానికి చర్యలు తీసుకుంటాం. లడ్డూ విక్రయ కేంద్రాల వద్దనే భక్తులకు కొరత రాకుండా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: బ్రహ్మోత్సవాల సమయంలో ఆర్టీసీ బస్సుల కొరత ఎదురవుతోంది. ఈ సమస్య తలెత్తకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

ఈవో: ఇప్పటికే ఆర్టీసీ అధికారులతో మాట్లాడాం. 150 శాశ్వత బస్సు సర్వీసులు నడుస్తుండగా, 600 బస్సు సర్వీసులను బ్రహ్మోత్సవాల్లో నడిపించడం జరుగుతుంది.

ప్రశ్న: పాతాళగంగ వెళ్లలేని భక్తులకు ప్రత్యామ్నాయంగా స్నానాలకు సదుపాయాలు కల్పిస్తారా?


ఈవో: పాతాళగంగకు వెళ్లలేని భక్తుల కోసం 100 షవర్లను ఏర్పాటు చేస్తాం. శివదీక్షా శిబిరాలు, డార్మెంటరీల వద్ద ఈ సదుపాయాలు ఉంటాయి.

ప్రశ్న: బైర్లూటి, వెంకటాపురం వద్ద నుంచి పాదయాత్రగా వచ్చే భక్తులకు ఎటువంటి సదుపాయాలు కల్పించనున్నారు?

ఈవో: పాదయాత్ర ద్వారా వచ్చే భక్తుల కోసం 3 పాయింట్లను గుర్తించాం. నాగలూటి, పెచ్చెరువు, భీమునికొలను వద్ద సౌకర్యాలు కల్పిస్తాం. అక్కడ కల్పించాల్సిన సౌకర్యాలపై అటవీశాఖకు విన్నవించాం. జనవరి 10న అటవీశాఖ, రెవెన్యూ, దేవాదాయ శాఖ సమన్వయ సమావేశమై సంయుక్తంగా సమీక్షిస్తాం.



'న్యూస్‌టుడే'తో ఈవో భరత్‌గుప్తా



ప్రశ్న: శ్రీశైలంలో మరుగుదొడ్ల సంఖ్యను పెంచే అవకాశం ఉందా?

ఈవో: బ్రహ్మోత్సవాల్లో 200 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ఉన్న 150 మరుగుదొడ్లకు గానూ అదనంగా మరో 50 ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: బ్రహ్మోత్సవాల్లో ట్రాఫిక్ నిర్వహణ ఏవిధంగా చేపడతారు?, అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డు నిర్మాణం పరిస్థితి ఏమిటీ?

ఈవో: రింగ్ రోడ్డును పూర్తి స్థాయిలో ఫిబ్రవరి ఒకటో తేదీకి అందుబాటులోకి తేవడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం. 7 కి.మీ రింగ్ రోడ్డుకుగానూ 2 కి.మీ.ని అసలు టచ్ చేయలేదు. మరో 5 కి.మీ.లకు గానూ సగం భూమి చదును పనులు పూర్తయ్యాయి. రింగ్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

ప్రశ్న: బస్సులు, జీపుల పార్కింగ్ ప్రదేశాల వద్ద నుంచి భక్తులు సత్రాలు, ఆలయ ప్రదేశం వద్దకు చేరుకోవడానికి దూరం ఎక్కువగా ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నారు, ఈ సమస్య కారణంగా భక్తులకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పిస్తారా?

ఈవో: ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆర్టీసీ ద్వారా మినీ బస్సులను పార్కింగ్ ప్రదేశాల వద్ద నుంచి ఉచితంగా నడుపుతాం. అంతర్గత రహదారులు చిన్నవిగా ఉండటం వల్ల మినీ బస్సులనే నడుపుతాం. నిర్దిష్టంగా గుర్తించిన రహదారుల వద్ద నుంచి మినీ బస్సులు భక్తులకు ఉచితంగా అందుబాటులో ఉంటాయి.

ప్రశ్న: పాతాళగంగలో స్నానఘాట్ల వద్ద భక్తులకు ఎటువంటి ఏర్పాట్లు చేయనున్నారు? అలాగే లింగాలగట్టు వద్ద కూడా ఏర్పాట్లు వివరిస్తారా?

ఈవో: పాతాళగంగ స్నానఘాట్ల వద్ద పటిష్ఠంగా బారికేడ్లను ఏర్పాటు చేస్తాం. తాత్కాలిక మరుగుదొడ్లు, షవర్లు ఏర్పాటు చేస్తాం. పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకుంటాం. ఈ మధ్య పాతాళగంగలో చేరిన గుర్రపుడెక్క సమస్య ఉండటమే ప్రధాన సమస్య. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. జలవనరుల శాఖ అధికారుల సహకారంతో దాన్ని అధిగమిస్తాం. స్నానఘాట్ల వద్ద గజ ఈతగాళ్ల సంఖ్యను పెంచి చర్యలు తీసుకుంటాం. లింగాల గట్టు వద్ద కలెక్టర్ ఆదేశాల మేరకు మత్స్య శాఖ సేవలు అందించనుంది. అక్కడ పారిశుద్ధ్యం కీలకమైంది. తాగునీటి సమస్య లేకుండా దేవస్థానం తరపున చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: వైద్యసేవలు ఏవిధంగా అందించనున్నారు?

ఈవో: పది చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నాం. దేవస్థానం వైద్యశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద వైద్యసేవలు అందుతాయి. పీహెచ్‌సీ పక్కన ప్రత్యేకంగా 30 పడకల ఆసుపత్రిని తాత్కాలికంగా ఏర్పాటు చేసి అత్యవసర వైద్యసేవలు అందించడానికి చర్యలు తీసుకోనున్నాం. వైద్యసేవలను డీఎంహెచ్‌వో పర్యవేక్షణలో జరగనున్నాయి.

ప్రశ్న: ఆత్మకూరు-దోర్నాల, దోర్నాల-శ్రీశైలం ఘాట్ రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేస్తారా?

ఈవో: జనవరి 20న శ్రీశైలంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం ఉంటుంది. ఆ సమావేశంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, ఆర్ అండ్‌బీ అధికారులు పాల్గొంటారు. ఇప్పటికే కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు పరిధిలో రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి దృష్టి పెట్టారు.

ప్రశ్న: బ్రహ్మోత్సవాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఏవిధంగా ఉండబోతోంది?

ఈవో: 1400 మంది పారిశుద్ధ్య సిబ్బందితో సేవలు అందిస్తాం. 12 సెక్టార్లు, 36 జోన్లుగా శ్రీశైలాన్ని విభజించి జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సేవలు అందించడం జరుగుతుంది.

ప్రశ్న: కృష్ణా పుష్కరాల తరహాలో మాస్టర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తారా?

ఈవో: సమీకృత కంట్రోల్ రూమ్ ద్వారా సీనియర్ అధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తారు. అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తారు.

ప్రశ్న: మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కల్యాణోత్సవ ఏర్పాట్లు వివరిస్తాం

ఈవో: బ్రహ్మోత్సవాల్లో కల్యాణాన్ని జరిపేందుకు శివాజీగోపురం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశాన్ని ఎంపిక చేశాం.

ప్రశ్న: బ్రహ్మోత్సవాల్లో ఇంజినీరింగ్ పనులు జాప్యం జరుగుతుంటాయి. వేగవంతం చేయడానికి తీసుకునే చర్యలు ఏమిటీ?

ఈవో: ముఖ్యమైన పనులను లక్ష్యంగా పెట్టుకుని పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకుంటాం. ముందుగా ఏవి పూర్తి చేయాలో నిర్ధారించుకుని చేపడతాం. అదనపు వసతి, అన్నదానం సౌకర్యాలు, అవుటర్ రింగ్‌రోడ్డు ఏర్పాట్లపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తాం.

ప్రశ్న: బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు ఎక్కడ పడితే అక్కడ తలనీలాలు తీయించుకుంటారు? దీని వల్ల ఇబ్బందిగా ఉంటోంది.

ఈవో: పుష్కరిణి వద్ద, శివదీక్షా శిబిరాల వద్ద అదనపు కల్యాణకట్టలను తాత్కాలికంగా ఏర్పాటు చేస్తాం. భక్తులకు ఇబ్బంది రాకుండా చూస్తాం.

ప్రశ్న: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మీరు ఇచ్చే సలహా ఏమిటీ?

ఈవో: భక్తులు ప్లాస్టిక్ వినియోగించకూడదు. ముఖ్యంగా క్యూలైన్లలో దర్శనానికి వేచి ఉండే సమయం పెరగనున్నందున దేవస్థానంతో సహకరించాలి. సాధారణ భక్తులకు ఫిబ్రవరి 6 నుంచి 16 వరకు అలంకార దర్శనం ఉంటుంది. ఆ రోజుల్లో ఆర్జిత సేవలు కూడా అన్ని నిలిపివేయడం జరుగుతుంది.

పలుకుబడి.. కదపలేరు మరి!

★ డిప్యూటేషన్ బదిలీ చేసినా చేరని కార్యదర్శులు ★ అమలుకాని కలెక్టర్ ఆదేశాలు

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : పంచాయతీ కార్యదర్శులకు రాజకీయ బలం బాగా ఉందని మరోసారి రుజువవుతోంది. ఏళ్ల తరబడి పాతుకుపోయి.. రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్న కొందరు పంచాయతీ కార్యదర్శులను కనీసం డిప్యూటేషన్‌పై బదిలీ చేసేందుకు జిల్లా యంత్రాంగం చేసిన ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం మరింత వేగంగా నిర్వహించడంతోపాటు తక్కువ కార్యదర్శులున్న మండలాలకు గత నెల 6వ తేదీన జిల్లాలోని 12 మంది కార్యదర్శులను బదిలీ చేస్తూ కలెక్టరు సత్యనారాయణ ఉత్తర్వులు ఇచ్చారు. ఆ తర్వాత 13వ తేదీన ఈ ఉత్తర్వులను సవరిస్తూ డిప్యూటేషన్‌గా మార్చుతూ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ఇద్దరి బదిలీలు రద్దు కాగా.. ఐదుగురు విధుల్లో చేరారు. మిగిలిన మరో ఐదుగురు డిప్యూటేషన్‌పై బదిలీ చేసినప్పటికీ ఆయా కేంద్రాల్లో చేరకపోవడం గమనార్హం.

ఎంపీడీవోల పాత్ర ఉందా?

డిప్యూటేషన్‌పై బదిలీ అయిన ఐదుగురు కార్యదర్శులు గత 18 రోజులుగా కొత్త కేంద్రాల్లో చేరలేదు. తమను ఎంపీడీవోలు విధుల నుంచి రిలీవ్ చేయడం లేదని చెబుతున్నారు. కర్నూలు గ్రామీణ మండలంలోని కార్యదర్శులు ప్రమీలారాణి, అబ్దుల్‌వహీద్‌ను కౌతాళం మండలానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. కల్లూరు మండలం తడకనపల్లి కార్యదర్శి హేమంతరెడ్డిని కొలిమిగుండ్ల మండలం గొలివిమానపల్లికి, నందనపల్లి కార్యదర్శి గోవింద్‌ను కొలిమిగుండ్ల మండలం చింతమానుపల్లికి, కల్లూరు మండలం పెద్దపాడు కార్యదర్శి భాస్కరరెడ్డిని కౌతాలం మండలం కుంటనహాల్‌కు బదిలీ చేశారు. వీరందరూ ఇప్పటికీ పాత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఎంపీడీవోలు రిలీవ్ చేయడం లేదని చెబుతున్నా వాస్తవానికి వేరే కారణాలున్నాయని అనుమానిస్తున్నారు. పంచాయతీల్లో దస్త్రాల నిర్వహణ, ఇతర వసూళ్లు, నిర్వహణ బాధ్యతలను ఎంపీడీవోలకు అప్పగించడంలో కాలయాపన చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

★ కర్నూలు గ్రామీణ ఎంపీడీవో నాగశివలీల 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పంచాయతీలకు సంబంధించిన దస్త్రాలు, నివేదికలు, ఇతర వివరాలను తమకు అప్పగించడంలో సంబంధిత కార్యదర్శులు జాప్యం చేయడం వల్ల రిలీవ్ చేయడం లేదని చెప్పారు. దస్త్రాలు అప్పగించాలంటూ గత నెల 21న తాఖీదులు సైతం ఇచ్చామన్నారు. మరోసారి నోటీసు ఇచ్చి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు.

ప్రజా విజ్ఞప్తులపై దృష్టి సారించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజావిజ్ఞప్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిచ్చి వేగవంతంగా వాటిని పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్సులో జన్మభూమి-మాఊరు కార్యక్రమం అమలుతీరుపై కలెక్టర్లతో సమీక్షించారు. జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యేలోగా ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్‌లో లేకుండా చూడాల్సిన బాధ్యత జన్మభూమి బృందాలపై ఉందన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి అన్నిరకాల చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జన్మభూమి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, ప్రజల నుంచి 80 శాతం సంతృప్తి చెందినట్లు సంకేతాలు రావాలన్నారు. జిల్లాలో కొత్త రేషన్‌కార్డులకు 42 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సీఎంకు నివేదించారు. జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకున్నామన్నారు. ప్రతిరోజు నిర్దేశించిన ప్రొఫార్మాలో వివరాలను అప్‌లోడ్ చేసి పంపుతామన్నారు. ఈ కాన్ఫరెన్సులో కలెక్టర్‌తోపాటు జేసీ ప్రసన్న వెంకటేష్, ఐజీ మహమ్మద్ ఇక్బాల్, ఎస్పీ గోపినాథ్‌జట్టి, డీఆర్వో శశిదేవి, ముఖ్యప్రణాళికశాఖ జేడీ ఆనంద్‌నాయక్, జడ్పీ సీఈవో బీఆర్ ఈశ్వర్, డీఆర్డీఏ పీడీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఈఈ బాధ్యతల స్వీకరణ



వెంకటేశులు, ఈఈ

కర్నూలు జల మండలి, న్యూస్‌టుడే : గురురాఘవేంద్ర ప్రాజెక్టు (జీఆర్‌పీ) కార్యనిర్వాహక ఇంజినీరు (ఈఈ)గా కె.వెంకటేశులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మిగనూరులోని రెండో డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు డీఈఈలు విజయరాజ్, విజయకుమార్, ఏఈఈలు అభినందనలు తెలిపారు.

తెలుగుగంగ ప్రాజెక్టులో డీఈఈగా పనిచేస్తున్న ఈయనకు ఈఈగా పదోన్నతి కల్పించి జీఆర్‌పీ డివిజన్‌కు బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఈఈగా పనిచేస్తున్న నారాయణస్వామికి విజిలెన్స్ సీఈగా పదోన్నతి లభించింది.

నేతల ఇంట..నూతన సంబరం



మీరే మాకు అండ: నూతన సంవత్సర వేడుకలలో మంత్రి అఖిలప్రియకు శుభాకాంక్షలు తెలుపుతూ..



నాయక హారం: ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని పూలహారంతో సన్మానిస్తున్న నాయకులు



కెవ్వు కేకు: నూతన సంవత్సర వేడుకల్లో శాసన సభ్యులు ఎస్వీ మోహన్‌రెడ్డి



గజమాల: టీజీ వెంకటేష్, టీజీ భరత్‌లను సన్మానిస్తున్న అభిమానులు

కసరత్తు.. పైపెత్తు



నిండు నూరేళ్ల జీవితం కావాలని కోరుకునే కాలం కాదిది. ఆరోగ్యంగా జీవించాలనే రోజులు వచ్చాయి. ఒకప్పుడు ముదుసలి వయస్సులో వచ్చే జబ్బులు నేడు నాలుగు పదులు వచ్చీ రాగానే దరి చేరుతున్నాయి. మారిన జీవన శైలి, వాతావరణ మార్పులతో చిన్నవయస్సులో నే జబ్బులు చుట్టుముడుతున్నాయి. దీర్ఘకాలిక వ్యాధులు, స్వల్ప కాలిక వ్యాధులు ఎప్పుడూ వచ్చిపడుతూనే ఉన్నాయి. కొత్త ఏడాదిలోనైనా జాగ్రత్తలు తప్పవని చెబుతున్నారు వైద్యనిపుణులు. అప్రమత్తంగా లేకపోతే ఆపద తప్పదంటున్నారు.

- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

జిల్లా జనాభా 40 లక్షలకు పైమాటే. పది లక్షల కుటుంబాలున్న జిల్లాలో సగం కుటుంబాలకు చెందిన వ్యక్తులకు ఏదో ఒక దీర్ఘకాలిక వ్యాధి ఉంది అంటే నమ్మశక్యం కాదు. 40 పదులు దాటిన వారంతా జిల్లాలో 4లక్షల మంది ఉండగా ఇందులో 40శాతం మందికి మధుమేహం కానీ, రక్తపోటుగానీ, అసిడిటీ, శ్వాసకోశ వ్యాధులు కానీ ఉన్నాయి. ఇక 50పదులు దాటిన 50శాతం మందికీ ప్రతి ముగ్గురిలో ఒక్కరికి రక్తపోటు, మధుమేహం, స్థూలకాయం, మోకాళ్ల నొప్పులున్నాయి. జిల్లా వ్యాప్తంగా 15ఏళ్ల లోపు బాలలు ఆరు లక్షల మంది వరకు ఉండగా అలర్జీ, గ్యాస్ ట్రబుల్, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారంతా 20శాతం వరకు జిల్లాలో ఉన్నారు. చాలామంది గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్లు, శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. ఆహారపు అలవాట్లలో.. ప్రవర్తనాపరమైన విషయాల్లో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకుంటే మధుమేహం, రక్తపోటు, గుండెపోటును 70శాతం వరకు నివారించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. 2018 నూతన సంవత్సరంలో ప్రజల ఆర్థిక పరిస్థితులను హరించి వేస్తున్న జబ్బుల నుంచి కాపాడుకొనేందుకు మంచి ఆహారపు అలవాట్లే కీలకపాత్ర పోషిస్తాయి. కుటుంబ సంపాదనలో దాదాపు 50శాతం మిగిల్చేందుకు అవకాశం ఉంది.

- **మన ఆరోగ్యం మన చేతుల్లోనే..**
- **వ్యాయామంతో అండగా..**

ఊబకాయం పెరుగుతోంది



ప్రపంచ ఆరోగ్య సంస్థ-2012 నివేదిక ప్రకారం భూమండలంపై సగటున ప్రతి ఆరుగురు వయోజనుల్లో ఒక్కరు ఊబకాయంతో బాధపడుతున్నారు. జిల్లాలోని పట్టణ కేంద్రాల్లో ఇటీవల కాలంలో విపరీతంగా నమోదవుతున్న అధిక బరువు, ఊబకాయుల సంఖ్య కలవరపరుస్తోంది. ఇది అనేక రోగాలకు కారణమవుతోంది. వ్యాయామం లేకపోవడం, వేళపాళలేని ఆహార నియమాలు, తీసుకునే ఆహారంలో మార్పులతో ఊబకాయుల సంఖ్య పెరిగిపోతోంది. తీసుకునే ఆహారంలో సమతుల్యం కలిగి ఉండడంతోపాటు నిరంతరం వ్యాయామం చేసి దురలవాట్లకు దూరంగా ఉంటే దీనిని నివారించవచ్చు. కచ్చితంగా రోజుకు గంట సేపు నడక, పరుగు, యోగా కచ్చితంగా చేయాలి.

కలవరపెడుతున్న మధుమేహం



మధుమేహం బాధితుల సంఖ్య జిల్లాలో పెరిగిపోతోంది. జిల్లాలో 30 నుంచి 70ఏళ్ల మధ్య ఉన్న వారిలో 30శాతం మందికి పైగా ఈ వ్యాధితో బాధ పడుతున్నారు. గడచిన దశాబ్ధంలో చక్కెర వ్యాధిగ్రస్తుల సంఖ్య ప్రతి ఏడాది 20శాతం చొప్పున జిల్లాలో పెరుగుతూ వస్తున్నట్లు వైద్యశాఖ నిపుణులు చెబుతున్నారు. అధిక బరువు, వంశపారంపర్యం, ఒత్తిడి, ఆహారం కలుషితం కావడం, తగిన వ్యాయామం లేకపోవడంతో ఈ వ్యాధి బారిన పడు తున్నారు. ఈ వ్యాధి నివారణకు కచ్చితంగా యోగా కానీ, నడక, పరుగు, వ్యాయామాలు చేయాలి. లేకపోతే ఈ వ్యాధి క్రమంగా పెరిగి ప్రమాద స్థితికి చేరుకునే అవకాశముంటుంది.



ఈయన పేరు మణిశేఖర్‌రెడ్డి. నంద్యాల ఎన్జీవో సంఘం అధ్యక్షుడు. ఈయన గత పదేళ్లుగా మధుమేహ వ్యాధిగ్రస్తుడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రోజూ గంటన్నర పాటు ఉదయపు నడక గానీ, సాయంత్రపు నడక గానీ చేస్తున్నారు. తన దినచర్యలో నడకను కచ్చితం చేయడంతో చక్కెర వ్యాధిని అదుపులో పెట్టుకోవడంతోపాటు ఇతరత్రా ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారు. వ్యాధిగ్రస్తులు వ్యాయామం, యోగా కచ్చితంగా చేయాలని చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడి తగ్గించుకోవాలంటున్నారు.



నంద్యాలకు చెందిన కొత్త చంద్రశేఖర్ వ్యాపారి. వ్యాపారంలో తీరక లేకుండా ఉండడంతో కొద్దిగా అధిక బరువు బారిన పడ్డారు. ముందు జాగ్రత్తగా ఉదయపు నడకను గత ఆరేళ్ల నుంచి చేస్తున్నారు. దీంతో ఊబకాయం బారిన పడకుండా చూసుకోవడంతోపాటు వయస్సుతో వచ్చే వ్యాధులను దరి చేరకుండా చూసుకున్నారు. నడివయస్కులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే జీవనశైలి వ్యాధుల బారిన పడే అవకాశముదంటున్నారు.




వృత్తిరీత్యా కారు డ్రైవరైన వాసు వేళపాళ లేని ఆహారం, నిద్ర లేమితో అసిడిటీకి గురయ్యారు. ఈ జీవన శైలి వ్యాధితో రోజువారీ దినచర్యకు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. వైద్యుల సూచనతో ఏడేళ్ల నుంచి యోగాకు వెళ్లడం ప్రారంభించారు. రోజు వేకువ జామునే యోగ చేయడంతో కొన్ని నెలలకే అసిడిటీ సమస్యను బయటకు రాగలిగారు. వ్యాధి వచ్చిన తరువాత వెళ్లడంకంటే ముందు వెళ్లితే భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని సూచిస్తున్నారు వాసు.

వణికిస్తున్న రక్తపోటు



జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 25శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 10 శాతం మంది జనాభా అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. మొత్తం మీద జిల్లా జనాభా లో 21.2శాతం మంది పురుషులు, 23శాతం మంది మహిళలు అధిక రక్తపోటు కల్గి ఉన్నారు. శారీరక శ్రమ లేని జీవనశైలితో పాటు వివిధ కారణాలు వ్యాధి రావడానికి కారణంగా వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధికి గురైన వారు కనీసం ఇప్పటికైనా మేల్కొని ఉప్పు తగ్గించి నిరంతరం నడక, వ్యాయామం, యోగ చేయకపోతే వ్యాధి ముదిరి హృద్రోగాలకు, బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.

ఆందోళనకరంగా అసిడిటీ



జిల్లాలో ప్రతి నలుగురిలో ఒక్కరికి అసిడిటీ సమస్య ఉంది. పొగ, మద్యం తాగే అలవాటుతో పాటు గుట్కా, కారం, ఉప్పు, మసాలాలు ఎక్కువగా తీసుకోవడంతోపాటు వేళపాళ లేని ఆహార నియమాలు, కలుషిత ఆహారంతో ఈ వ్యాధికి గురవుతారు.

చిన్నారుల నుంచి వృద్ధుల వరకు జిల్లాలో 60 శాతం మందికి పైగా ఈ వ్యాధికి గురవుతున్నారు. జీవనశైలి వ్యాధిగా పేర్కొనే దీనికి సమతులాహారం, వ్యక్తిగత అలవాట్లకు దూరంగా ఉండడం, ఆరోగ్యకరమైన పరిసరాలు, చక్కటి దినచర్యలతో పాటు నడక, వ్యాయామం యోగాతో వ్యాధిని దరి చేరకుండా చూసుకోవచ్చును.

కనకాంబరం.. కలల సుమం

- **పూలతోటల్లో కనకాంబరంతో అధిక లాభాలు**
- **ఎర్రనేలల్లో విస్తారంగా సాగు**

ఆహారధాన్య పంటల కంటే ఇటీవల కాలంలో రైతులు వాణిజ్య పంటలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. పూలు, పళ్ల తోటలపై ఆసక్తి కనబరుస్తున్నారు. పూల తోటల్లో కనకాంబరం ముందు వరుసలో ఉంది. జిల్లాలోని ఎర్ర నేలలు అధికంగా ఉండడంతో ఈ పంట రైతులకు లాభాలను కురి పిస్తోంది. ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆలూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కువ మంది రైతులు కనకాంబరం సాగుచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాల్లో వివిధ తోటలు ఉంటే దాదాపు 8 నుంచి 10వేల ఎకరాల్లో కనకాంబరం తోటలు సాగు చేస్తున్నట్లు అంచనా.

- న్యూస్‌టుడే,కౌతాళం



కనకాంబరం పూలతోటలు

కనకాంబరం పూలతోటలు తక్కువ పెట్టుబడితో ఒక్కసారి సాగు చేస్తే ఐదేళ్ల వరకు ఎక్కువ లాభాలు తెచ్చిపెడుతోంది. ఎర్రనేలలు ఉండి బోరు సదుపాయం ఉంటే సాగుకు అనుకూలం. పెట్టుబడిగా ఎకరాకు మొదట్లో రూ.5వేల వరకు ఖర్చు వస్తుంది. ప్రతి 15రోజులకోసారి ఎరువులు, మందులకుగానూ రూ.1500 వరకు ఖర్చవుతోంది. పూలు తెంచడానికే కూలీల భారమే ఎక్కువ. చాల ప్రాంతాల్లో కుటుంబ సభ్యుల తోనే పూలు తెంచుకుంటున్నారు. లేకపోతే సీజన్‌లో ఓ కూలీకి రూ.150, సాధారణ రోజుల్లో రూ.120 ఇవ్వాలి. ఒక్కో కూలీ రోజుకు 2 నుంచి 3కిలోలే తెంచుతారు. ఎకరాకు కనిష్ఠంగా 6కిలోలు, గరిష్ఠంగా 20కిలోల వరకు పూస్తాయి. ఇలా కనీసం మూడేళ్ల వరకు కాపు ఉంటుంది. సీజనల్ వారీగా పూలకు డిమాండు ఉంటోంది. దిగుబడి తక్కువ ఉన్నరోజుల్లో అధిక ధర, దిగుబడి ఎక్కువ ఉన్న రోజుల్లో తక్కువ ధర ఉంటుంది. ఈ పూలు ఏడాదంతా పూయడంతో కాలాన్ని బట్టి కిలో రూ.70 నుంచి రూ.700 వరకు పలుకుతాయి. మరింత ధర కావాలనుకున్న రైతులు హైదరాబాద్, బెంగళూరు, ముంబయి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆధ్యాత్మిక మాసాలు, పెళ్లి ముహూర్తాలున్న సమయంలో పూల ధరలు ఆకాశాన్నంటుతాయి.



గ్రామాల్లోనే పూలు సేకరిస్తున్న వ్యాపారులు

గత పదేళ్లుగా సాగు చేస్తున్నాం

- నాగేంద్ర, ఎరిగేరి, కౌతాళం మండలం




మా పరిసర పొలాల్లో ఎరిగేరి, కుప్పగల్లు రైతులు గత పదేళ్లుగా పూలతోటలు సాగు చేస్తున్నారు. ఇక్కడ దాదాపు 20 ఎకరాల్లో 15 ఎకరాలు కనకాంబరం పూల తోటలే ఉన్నాయి. మేము 2.5ఎకరాల్లో పూల సాగు చేస్తున్నాం. ఏడాదిలో కనీసం 300రోజులపాటు కాపు వస్తుంది. కూలీలు కాకుండా పెట్టుబడి కింద ఏడాదికి రూ.50వేల వరకు ఖర్చవుతోంది. రోజుకు రూ.500 నుంచి రూ.3000 వేల వరకు సంపాదన.


మంచి వ్యాపారం - తిమ్మారెడ్డి, పాండవగల్లు, ఆదోని మండలం



ఇదో వ్యాపారంగా మారింది. మా సమీప రైతుల వద్ద నుంచి రోజుకు 100 కిలోల నుంచి 500 కిలో వరకు సేకరిస్తున్నాను. నాతోపాటు ఎమ్మిగనూరు, ఆదోని, రాయచూరు, శిరుగుప్ప ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి పూలు సేకరిస్తున్నారు. అన్నీ పోను కిలోకు రూ.5 నుంచి రూ.10 వచ్చిన చాలనుకుంటాం. దీంతో రోజుకు రూ.500 నుంచి రూ.2000 వరకు సంపాదిస్తున్నాం.

నేటి చిత్రాలు





మంచు చెర తొలగేలా.. దానిమ్మ చీర కట్టిందిలా

మంచు కప్పేస్తోంది. చెట్టుపై పండు మెత్తబడుతోంది. అందుకేనేమో ఆ రైతుకు ఓ ఆలోచన తట్టింది. మంచు పడకుండా రంగుల చీరలతో చెట్టు, చెట్టునూ ఇలా కప్పేశాడు. మండలంలోని పెద్దటేకూరు సమీపంలోని ఓ పొలంలో దానిమ్మ తోట సాగు చేశారు. కాచిన పండ్లు దెబ్బతినకుండా ఉండేందుకు రైతు ప్రతి చెట్టుకు చీరను కట్టారు.

- న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

అధికారగణం.. ఆనంద క్షణం



అంతా కొత్తగా: కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయమూర్తి



నూతనోత్సాహం: కర్నూలులో సీఈ నారాయణరెడ్డితో ఇంజినీర్లు



హరితమే హారంగా: కర్నూలు నగరపాలక ఉన్నతాధికారికి మొక్క ఇస్తూ..



రక్షణదళం: జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎక్సైజ్ డీసీ



నేతల ఉత్సాహం శాసన మండలి ఛైర్మన్ ఫరూక్‌కు నంద్యాలలోశుభాకాంక్షలు చెబుతున్న నాయకులు



సరికొత్త సంబరం: నంద్యాలలో నృత్యం చేస్తున్న గురురాజ పాఠశాల విద్యార్థులు



స్నేహ హస్తం: ఆత్మకూరు బాలికోన్నత పాఠశాలలో.. చిన్నారుల ఆనందం



కలసి కట్టుగా: ఎమ్మిగనూరులో నూతన సంవత్సర వేడుకల్లో బాలికలు



ముగ్ధమనోహరం: నంది పైపుల గ్రూపు సంస్థల ఆధ్వర్యంలో.. చిన్నారుల నృత్యం



కొండంత అండగా: వికలాంగురాలి నుంచి పుష్పగుచ్ఛం అందుకుంటున్న కలెక్టర్

రోగి మృతిపై వివాదం

☛ జరిగిన పొరపాటును వివరించిన వైద్యులు

☛ ఆందోళన విరమించిన బంధువులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలో చనిపోయిన భీమన్న వ్యక్తికి అదే పేరుతో ఉన్న మరో వ్యక్తికి ఇవ్వాల్సిన వైద్యాన్ని అందించారంటూ ఆందోళన చేయడంతో సోమవారం స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలోని ఐజ మండలం రాజపురం గ్రామానికి చెందిన భీమన్న ఈనెల 24న పెద్దాస్పత్రిలో చేరారు. అతను వెంటిలేటర్‌పై ఉండి కోలుకోలేక సోమవారం మృతి చెందారు. మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు బంధువులు వచ్చారు. ఇది ఎమ్మెల్సీ కేసని, పంచనామా చేయాలని చెప్పడంతో అతని మృతి వివాదమైంది. ఓ ప్రమాదంలో గాయపడి అదే వార్డులో చేరిన భీమప్పకు ఇవ్వాల్సిన చికిత్సను ఇతనికి అందించడంతోనే చనిపోయాడంటూ లక్ష్మి అనే మహిళ ఆస్పత్రి పర్యవేక్షకులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించగా భీమన్నకు ఈనెల 24 నుంచి న్యూరోవిభాగంలో వెంటిలేటర్‌పై వైద్యులు చికిత్స అందించినట్లు కేషీట్‌లో ఉంది. అతను కోమాలో ఉండడం.. ఎంఆర్ఐ తీసేందుకు సైతం వీలుకాకుండా పోయింది. చివరికి పరిస్థితి విషమించి ప్రాణాలు వదిలారు. చనిపోయిన వ్యక్తి కేషీట్‌ను మార్చ్యూరీకి పంపే సమయంలో పొరపాటున అత్యవసర విభాగంలో చేరిన భీమప్పకు సంబంధించిన ఓపీని ఇతని కేషీట్‌కు పిన్ చేయడంతో వివాదమైంది. చివరికి ఆసుపత్రి పర్యవేక్షకులు, చనిపోయిన వ్యక్తికి చికిత్స చేసిన వైద్యుడు పూర్తి వివరాలను రోగి బంధువులకు వివరించి మృతదేహాన్ని అప్పజెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

తిరుమల దర్శనం చేసుకొస్తూ..

■ రహదారిపై జేసీబీని ఢీకొన్న కారు ■ ఇద్దరు అక్కడికక్కడే మృతి ■ కోలుకొంటున్న మరో ముగ్గురు

శిరువెళ్ల, న్యూస్‌టుడే: జాతీయరహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదానికి రోడ్డుపై నిలిపివుంచిన జేసీబీ ఒక కారణమైతే.. కారు చోదకుడు సీటు బెల్టు ధరించకపోవడం మరో కారణమని తెలుస్తోంది. కడప- కర్నూలు 18వ జాతీయరహదారిలోని శిరువెళ్ల మెట్ట వద్ద జరిగిన ఈ ప్రమాదంలో కారులోని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రగాయాల పాలైన విషయం తెల్సిందే. స్థానికులు 108వాహనం ద్వారా క్షతగాత్రులను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారంతా అక్కడ ప్రాథమిక చికిత్స పొందారు. ఆపై వారిని హైదరాబాద్‌కు తరలించారు.

స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా గండికోట మండలం బండ్లగూడ గ్రామానికి చెందిన నందు (కారు చోదకుడు, యజమాని), అదే జిల్లాలోని ఫరూఖ్‌నగర్ మండలం మధురాపూర్‌కు చెందిన వి.ప్రవీణ్‌కుమార్ గౌడ్, బి.ప్రవీకుమార్ గౌడ్, అర్జున్‌రెడ్డి, చంద్రమోహన్ గౌడ్ స్నేహితులు. వీరిలో వి.ప్రవీణ్‌కుమార్ గౌడ్ నీటి వ్యాపారం చేస్తుండగా, బి.ప్రవీణ్‌కుమార్ గౌడ్ న్యాయవాది. చంద్రమోహన్ గౌడ్ రైతు. నందు కారు యజమాని. అర్జున్‌రెడ్డి షాద్‌నగర్‌లోని హెచ్‌బీఎల్ సంస్థలో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వీరంతా గత కొంతకాలంగా షాద్‌నగర్ పట్టణంలో నివాసముంటున్నారు. డిసెంబరు నెల 30వ తేదీన తిరుమల యాత్రకు బయలు దేరారు. అక్కడ స్వామి దర్శనానంతరం తిరిగి 31వ తేదీ సాయంత్రం సమయంలో తిరుగు ప్రయాణమయ్యారు. వారు ప్రయాణిస్తున్న కారు కర్నూలు జిల్లా పరిధిలోని శిరువెళ్లమెట్ట జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న క్రమంలో రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా పక్కనే నిలిపి ఉంచిన జేసీబీని ఢీకొట్టింది. దాంతో పెద్ద శబ్దం వినిపించింది. గమనించిన స్థానికులు వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని సుమారు అరగంట పాటు శ్రమించి కారులో చిక్కుకున్న వారిని బయటకి తీసే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే కారులో ఉన్న డ్రైవర్ నందు (24), వి.ప్రవీణ్‌కుమార్ గౌడ్ (26) మృతిచెందారు. మిగిలిన ముగ్గురికీ తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనం ద్వారా వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ముగ్గురు చికిత్స పొందుతున్నారు. రహదారి ప్రమాద ఘటనపై క్షతగాత్రుడు బి.ప్రవీణ్‌కుమార్ గౌడ్ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా అనంతరం మృతదేహాలను ఆకుటుంబసభ్యులకు అప్పజెప్పారు.

ప్రమాదానికి హైవే అధికారుల నిర్లక్ష్యమే కారణమా?

కడప- కర్నూలు 18వ జాతీయరహదారి నిర్మాణాన్ని రెండేళ్ల క్రితమే గుత్తేదారులు పూర్తి చేయాలని నిబంధనలు ఉన్నాయి. అయితే పనులు మాత్రం ఇంకా 70 శాతం కూడా గ్రామాల్లో పూర్తి కాలేదు. శిరువెళ్లమెట్ట వద్ద రహదారి నిర్మాణ పనులు జరుగుతుండడం వల్లనే అక్కడ జేసీబీని ఉంచారు. అయితే రాత్రి సమయంలో దాన్ని అక్కడి నుంచి తీసివేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతోనే తమ కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్న కారు దాన్ని ఢీకొందని మృతుల కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కారు చోదకుడు సీటు బెల్ట్‌పెట్టుకుని ఉంటే ప్రమాద సమయంలో ఎయిర్ బెలూన్స్ తెరుచుకుని మృతులు ఇద్దరు (ముందు సీట్లో కూర్చున్న డ్రైవర్ నందు, ప్రవీణ్‌కుమార్ గౌడ్) కనీసం గాయాలతోనైనా బయటపడేవారు. ఏదేమైనప్పటికి ఇటు రహదారిపై జేసీబీని రాత్రి సమయంలో నిలిపి ఉంచిన హైవే సిబ్బంది నిర్లక్ష్యం, అటు కారును నడుపుతున్న చోదకుడు నిబంధనల ప్రకారం సీటు బెల్ట్ పెట్టుకోకుండా ఉండడం ప్రమాదానికి కారణాలుగా చెప్పవచ్చు. రహదారి ప్రమాదానికి కారణమై జేసీబీపై పోలీసులు కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీ: మహిళ మృతి

☞ ఇద్దరికి తీవ్రగాయాలు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ రాము, ఎస్ఐలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: పొలం పనులు చేసి ఇంటికి వెళ్తున్న మహిళను ద్విచక్రవాహనం రూపంలో వచ్చిన మృత్యు కబలించింది. ఇదే ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన సోమవారం సాయంత్రం మంత్రాలయం సమీపంలో జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ డి.రాము, ఎస్ఐ శ్రీనివాసనాయక్ జరిగిన ప్రమాదాన్ని పరిశీలించారు.



క్షతగాత్రులు

మంత్రాలయం రాచంద్రనగర్‌కాలనికి చెందిన మంగళి కమలమ్మ(45) మంత్రాలయం-కల్లుదేవకుంట గ్రామ పొలాల్లో పత్తిపనికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి చేరుకునే సమయంలో రహదారిని దాటుతున్నారు. ఈక్రమంలో వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం మహిళను ఢీకొంది. దీంతో మహిళ అక్కడిక్కడే మృతిచెందగా ద్విచక్రవాహనంపై వస్తున్న మంత్రాలయానికి చెందిన వినోద్, రాము తీవ్రగాయాల య్యాయి. ఇందులో రాము పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతనోత్సాహంతో వైద్య సేవలు అందించాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది నూతనోత్సాహంతో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డా.రామకృష్ణారావు తెలిపారు. నంద్యాల జిల్లా ఆసుపత్రిలో పర్యవేక్షకులు డా.విజయ్‌కుమార్ అధ్యక్షతన సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కోశారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ వైద్యశాలల్లో నూతనంగా ప్రభుత్వం మరిన్ని పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు.

దళిత కాలనీకి తాగునీటి సరఫరా పునరుద్ధరణ

➠ బహిష్కరణ చట్టరీత్యా నేరం ➠ నక్కలదిన్నెను సందర్శించిన అధికారుల బృందం

నక్కలదిన్నె (రుద్రవరం), న్యూస్‌టుడే: నక్కలదిన్నె గ్రామంలోని దళిత కాలనీకి ఉన్నతాధికారుల సమక్షంలో పైపులైన్‌కు మరమ్మతులు చేయించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. ఆర్డీవో రామ్‌సుందర్‌రెడ్డి, డీఎస్పీ చక్రవర్తి సోమవారం సాయంత్రం ఆ గ్రామానికి చేరుకుని దళితుల బహిష్కరణ ఘటనకు సంబంధించిన పూర్వాపరాలు తెలుసుకొన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకొని ముందుగా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ దళితుల గ్రామ బహిష్కరణ చట్టరీత్యా నేరమన్నారు. ఈ విషయంలో గ్రామస్థులైన శివశంకర్‌రెడ్డి, పెద్దసుబ్బారెడ్డి, రాజారెడ్డి, తిరుపాలు, గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పక్కీరయ్య, మల్లికార్జున్, చిన్నసుబ్బరాయుడు, మౌళాలి, ఉశేని తదితరులపై రుద్రవరం పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దళితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆర్డీవో రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. దళితులను గ్రామ బహిష్కరణకు గురిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐలు దస్తగిరిబాబు, యుగంధర్‌బాబు, ఎస్సైలు సుధాకర్‌రెడ్డి, హనుమంతయ్య, పోలీసు సిబ్బంది వారి వెంట ఉన్నారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.

గ్రామానికి చెందిన గొల్ల బాలా తిమ్మయ్య మృతదేహం ఖననం విషయంలో దళితులు ఎట్టి (మృతదేహాన్ని పూడ్చేందుకు గుంతతీయడం) చేయడానికి నిరాకరించడంతో సమస్యకు కారణమైంది. దీంతో గ్రామస్థులంతా కలసి ఆ కాలనీకి తాగునీటి సరఫరా, నిత్యవసర సరకులు ఇవ్వకుండా నిలిపివేశారు. ఈ విషయంపై దళితులు పోలీసుస్టేషన్ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సోమవారం తహసీల్దార్ శివరాముడు ముందుగా ఆ గ్రామానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. గొల్లబాలాతిమ్మయ్య అంత్యక్రియలే గ్రామస్థులు, దళితుల మధ్య గొడవలకు కారణమన్నారు. గ్రామంలోని దుకాణదారులను నిత్యవసర సరకులు ఇవ్వాలని సూచించామన్నారు. గతంలో గ్రామంలో నాలుగు ఎట్టి కుటుంబాలు ఉండేవని, ప్రస్తుతం రెండే ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఎట్టి పనులు చేయలేమని దళితులు తెలిపారన్నారు. ఇష్టప్రకారమే సంప్రదాయ పనులు జరగాలని, అంతే తప్ప తప్పక చేయాలని బలవంత చేయడం నేరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకొంటామని తెలిపారు.



గ్రామస్థుల నుంచి వివరాలు తెలుసుకొంటున్న తహసీల్దార్ శివరాముడు

చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు

-ఎస్పీ గోపీనాథజట్టి

రుద్రవరం, న్యూస్‌టుడే: చట్టాన్ని ఎవరు అతిక్రమించినా ఉపేక్షించేది లేదని ఎస్పీ గోపీనాథజట్టి హెచ్చరించారు. నక్కలదిన్నె గ్రామాన్ని ఆయన సోమవారం రాత్రి సందర్శించారు. అక్కడ జరిగిన సంఘటనను తెలుసుకొన్నారు. ఇరువర్గాలతో మాట్లాడారు. దళితుల కాలనీకి నీరు నిలిపివేయడాన్ని తెలుసుకొన్న ఆగ్రహించారు. ఇకపై ఇలాంటి చర్యలు చేపట్టవద్దని గ్రామస్థులకు స్పష్టంచేశారు. ఘటనకు కారకులైన పలువురిపై కేసులు నమోదు చేశామని, దర్యాప్తు జరుగుతుందని తెలిపారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్పీ గోపీనాథజట్టి

రైతులకు అండగా ఉండటమే ధ్యేయం

☛ ఈఏడాది 57,530 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు

☛ అందుబాటులోకి సిద్ధాపురం, పులికనుమ, పులకుర్తి పథకాలు

☛ జలవనరులశాఖ సీఈ నారాయణరెడ్డి

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు నిధుల విడుదలలో ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటోందని, ఈ నేపథ్యంలో ఆయకట్టు రైతులకు మరింత దగ్గర కావాలని జలవనరులశాఖ జిల్లా ముఖ్య ఇంజినీరు (సీఈ) సి.నారాయణరెడ్డి కోరారు. 2018లో జిల్లాలో సాగునీటి వనరులను మరింత అభివృద్ధి చేసి రైతులకు అండగా నిలించేందుకు తమ వంతు కృషి చేయాలని ఇంజినీర్లకు సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన ఇంజినీర్లు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాదిలో కొత్తగా సిద్ధాపురం, పులికనుమ, పులకుర్తి ఎత్తిపోతల పథకాల ద్వారా 57,530 ఎకరాలకు అదనంగా సాగునీరు ఇస్తామన్నారు. ఇప్పటికే వెలుగోడు జలాశయానికి అనుబంధంగా సిద్ధాపురం పథకం ప్రారంభానికి సిద్ధంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని ప్రారంభిస్తారని చెప్పారు. వీటితోపాటు ఇతరత్రా జలవనరులను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఇంజినీరు ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. ఈ ఏడాది శ్రీశైలానికి వచ్చిన వరదనీటితో వెలుగోడు జలాశయానికి పూర్తిస్థాయిలో నీటిని నింపడంతో పాటు గోరుకల్లులో 7.500 టీఎంసీలను నిల్వ చేశామన్నారు. జిల్లాలోని అన్ని విభాగాల ఇంజినీర్లు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. జిల్లాలో చిన్ననీటి వనరుల ద్వారా ఆయకట్టును మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీతో పాటు వెలుగోడు, గోరుకల్లు జలాశయాల కింద ఆయకట్టుకు రైతులకు అండగా నిలవాలన్నారు. సీఈని కలిసి శుభాకాంక్షలు తెలిపినవారిలో కర్నూలు జలమండలి ఎస్ఈ పి.శ్రీరామచంద్రమూర్తి, శ్రీశైలం ఎస్ఈ ఏజీ మల్లికార్జునరెడ్డి, తెలుగుగంగ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈలు జి.విశ్వనాథం, పురుషోత్తం రెడ్డి, ఏఎం భూపాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, జి.శ్రీనివాసులు, డీఈఈ వై.రఘురాంరెడ్డి, ఏఈఈలు ఉన్నారు.

● రాయలసీమ నీటిపారుదల ఇంజినీర్ల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండరును సీఈ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి రాఘవేంద్ర, చలం, శేషశయన తదితరులు పాల్గొన్నారు.

● కడప జోన్ క్వాలిటీ కంట్రోల్ సీఈ కె.జలంధర్‌కు జలవనరులశాఖ ఇంజినీర్లు సోమవారం కర్నూలులోని ఆయన నివాసంలో కలిసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. సీఈని కలిసిన వారిలో హంద్రీనీవా ఎస్ఈ నాగరాజు, ఈఈలు పాండురంగయ్య, పురుషోత్తం, ఎస్సార్బీసీ ఈఈ విశ్వనాథం, డీఈఈలు ఉన్నారు.



దేశానికి సేవ చేసే ఉద్యోగం ఒక వరమని స్టెప్ సీఈవో మమత పేర్కొన్నారు. ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు కడప మున్సిపల్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరగనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిందని... ఏడు జిల్లాల నుంచి వచ్చే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నేపథ్యంలో స్టెప్ సీఈవోతో 'న్యూస్‌టుడే' ముఖాముఖీ నిర్వహించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

- కడప ఏడురోడ్లు

దేశానికి సేవ చేసే ఉద్యోగం ఒక వరం

- 3 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం
- అర్ధరాత్రి నుంచే ఎంపికలు
- దళారులను నమ్మి మోసపోవద్దు
- 'న్యూస్‌టుడే' ముఖాముఖీలో స్టెప్ సీఈవో మమత

ప్రశ్న: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ వివరాలు తెలియజేయండి.

జవాబు: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు కడప మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్నాయి. సోల్జర్ టెక్నికల్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్స్‌మెన్ విభాగాలకు సంబంధించి ఎంపికలను నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు పలు ప్రభుత్వశాఖలు కలిసి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది.

ప్రశ్న: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఎన్ని జిల్లాలు పాల్గొంటున్నాయి. ఎంతమంది రానున్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఎటువంటి చర్యలు తీసుకున్నారు.

జవాబు : కడప, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి అభ్యర్థులు రానున్నారు. ఒక్కో జిల్లా నుంచి సుమారు 4 నుంచి 5 వేలమంది వరకు అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనవచ్చు. మొత్తం మీద పై తెలిపిన ఏడు జిల్లాల నుంచి 30 వేలమంది అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొంటారని అంచనా వేశాం. ఎంపికలు 2వ తేదీ అర్ధరాత్రి నుంచే ఎంపికలు ప్రారంభమవుతాయి. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను చేశాం.



ప్రశ్న: ఆర్మీ ఎంపికలకు వచ్చే కడప జిల్లా అభ్యర్థులకు జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏమైనా శిక్షణ ఇచ్చారా.

జవాబు: రాష్ట్ర యువజన సర్వీసులశాఖ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో ఆయా యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. కడప జిల్లా పరంగా చూస్తే శిక్షణకు సంబంధించి అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలను నిర్వహించాం. అందులో అర్హత సాధించిన వారిని గుర్తించాం. అనంతరం రాష్ట్రయువజన సర్వీసులశాఖ ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అర్హత సాధించిన 164 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో ఎక్కువ మంది గ్రామీణ అభ్యర్థులే ఉన్నారు.

ప్రశ్న: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబంధించి ఎన్ని శాఖలు సమన్వయంతో పని చేయనున్నాయి.

జవాబు: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో పదహేనుకు పైగా ప్రభుత్వ శాఖలు సమన్వయంగా పని చేయనున్నాయి. జిల్లా యువజన సర్వీసులశాఖతోపాటు పోలీసు, డీఆర్‌డీఏ, డ్వామా, కార్పొరేషన్, రెవెన్యూ, మెప్మా, డీఎంహెచ్‌ఓ, రిమ్స్, ట్రాన్స్‌కో, ఆర్అండ్‌బీ, ఐఅండ్‌పీఆర్, డీఈవో, డీఎస్‌ఏ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్ తదితర ప్రభుత్వ శాఖలు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ప్రతిరోజు అర్ధరాత్రి తర్వాత ఆర్మీ ఎంపికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా తగిన లైటింగ్ ఏర్పాట్లను చేయడంతోపాటు నీటివసతి, వైద్యుల ఏర్పాటు తదితరాలను అందుబాటులో ఉంచనున్నాం. ముఖ్యంగా అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా పోలీసు వ్యవస్థ సెక్యూరిటీ ఏర్పాట్లను చేసింది.

ప్రశ్న: ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అర్హతలుండాలి. **జవాబు:** ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి సూచించిన మేరకు విద్యార్హతలు ఉండాలి. సోల్జర్ టెక్నికల్ ఉద్యోగాలకు 165 సెంమీ ఎత్తు, 50 కిలోల బరువు, ఛాతి 77-82 సెం.మీ, సోల్జర్ జనరల్ డ్యూటి ఉద్యోగాలకు సంబంధించి 166 సెం.మీ ఎత్తు, 50 కిలోల బరువు, 77-82 సెం.మీ ఛాతి, సోల్జర్ ట్రేడ్స్‌మెన్‌కు సంబంధించి 166 సెం.మీ ఎత్తు, 48 కిలోల బరువు, 76-81 సెం.మీ ఛాతి ఉండాలి. అభ్యర్థుల శరీర భాగాలకు ఎటువంటి పచ్చబొట్లు ఉండకూడదు. అభ్యర్థులు పెళ్లి కాని వారై ఉండాలి. 1.6 కిలోమీటర్ల పరుగుపందెంను 5 నిమిషాల 30 సెకన్లలోపు పూర్తి చేయాలి. పుల్‌అప్స్ కనీసం 6 తీయాలి. 9 అడుగుల కందకం దూకడం, ఒక కడ్డీపై నిలబడి చేతులు బ్యాలెన్స్‌గా నడవాలి. అభ్యర్థులు అర్హత సర్టిఫికెట్లు అయిన కుల ధ్రువీకరణ, నేటివిటీ, పుట్టిన తేది సర్టిఫికెట్ తీసుకురావాలి. అలాగే అభ్యర్థుల కాండక్ట్ సర్టిఫికెట్, కారెక్టర్ సర్టిఫికెట్ 6 నెలలకు మించకుండా ఉండాలి. 12 ఫొటోలు తీసుకురావాలి.

ప్రశ్న: అభ్యర్థులకు మీరిచ్చే సూచనలు.

జవాబు: దేశానికి సేవ చేసే ఉద్యోగం లభించడం ఒక వరం. అందుకే ఆర్మీ ఎంపికలకు సంబంధించి జిల్లావాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఎక్కువమంది ఆర్మీకి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నాం. ముఖ్యంగా అభ్యర్థులు వారి స్వశక్తినే నమ్ముకుని ఎంపికల్లో సత్తా చాటి ఆర్మీ ఉద్యోగం పొందాలి. దళారుల మాటలు నమ్మవద్దు. ఎంపికల్లో సత్తాచాటిన వారే ఉద్యోగాలు పొందుతారు. ఎటువంటి పైరవీలు, మోసాలు జరగవనే విషయాన్ని అభ్యర్థులు గ్రహించి దళారులను దరిచేరకుండా చూసుకోవాలి. ఒకవేళ దళారులు ఇదివరకే మొత్తం తీసుకుని ఉంటే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

ప్రశ్న: ఎంపికలకు సంబంధించిన షెడ్యూలు ఏంటి. ఎంపిక విధానం ఎలా ఉంటుంది.

జవాబు: ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు సోల్జర్ జనరల్ డ్యూటీ ఎంపికలు జరుగుతాయి. అందులో భాగంగా 3వ తేదీన అనంతపురం, ప్రకాశం జిల్లాలు, 4న చిత్తూరు, కడప జిల్లాలు, 5న కర్నూలు, నెల్లూరు జిల్లాలు, 6న గుంటూరు జిల్లా అభ్యర్థులు సోల్జర్ జనరల్ డ్యూటీ ఎంపికల్లో పాల్గొంటారు. అలాగే ఈనెల 6వ తేదీన సోల్జర్ టెక్నికల్‌కు సంబంధించి గుంటూరు, అనంతపురం జిల్లాలు, 7న చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభ్యర్థులు పోటీపడనున్నారు. ఈనెల 8, 9 తేదీల్లో సోల్జర్ ట్రేడ్స్‌మెన్ ఉద్యోగాలకు ఎంపికలు జరుగుతాయి. సోల్జర్ ట్రేడ్స్‌మెన్‌కు సంబంధించి ఈనెల 8వ తేదీన అనంతపురం, చిత్తూరు, కడప, గుంటూరు జిల్లాల అభ్యర్థులు, 9వ తేదీన కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభ్యర్థులు పోటీపడనున్నారు. ఇక ఆర్మీ ఎంపిక విధానానికి సంబంధించి ఎంపికలకు అర్హత సాధించిన అభ్యర్థులకు అడ్మిట్ కార్డులను ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి ఇదివరకే పంపించారు. అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్‌నెస్(ఎత్తు, బరువు, ఛాతి కొలతలతో పాటు 1.6 కిలోమీటర్ల పరుగు పోటీ, పుల్ అప్స్) పరీక్షలు ఉంటాయి. అనంతరం రాతపరీక్షలు, ఆపై మెడికల్ పరీక్షలు నిర్వహించి అభ్యర్థులకు ఎంపిక చేయడం జరుగుతుంది.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఈనెల 7న సోల్జర్ టెక్నికల్ పోస్టులకు చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభ్యర్థులకు సంబంధించి ఎంపిక కార్యక్రమం ఉంటుందని కర్నూలు జిల్లా యువజన సంక్షేమశాఖాధికారి, సెట్కూరు సీఈవో సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక ప్రదేశానికి ఉదయం 5 గంటలలోపు హాజరుకావాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే హాజరుకావాలని, ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు అడ్మిట్ కార్డులను ఇండియన్ ఆర్మీ వెబ్‌సైట్‌లో www.-join-indianarmy.-n-i-c.-in- లాగినై డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అన్ని ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు ఆరు నెలలలోపు తీయించుకున్న 12 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు (ఫోటో కింది భాగంలో పేరు, పుట్టిన తేదీ ఉండాలి) తదితరాలు తీసుకుని రావాలని చెప్పారు.

జన్మభూమి పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమం పర్యవేక్షణకు రెండు నియోజకవర్గాలకు ఒక జిల్లాస్థాయి అధికారిని నియమిస్తూ కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా అధికారులు పది రోజులపాటు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో జన్మభూమి కార్యక్రమం అమలు తీరుపై పర్యవేక్షిస్తూ జిల్లా సర్వోన్నతాధికారికి నివేదికలు అందించాల్సి ఉంది.

క్రమ సూపర్‌వైజరీ అధికారి	నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులు
1. వ్యవసాయశాఖ జేడీ	కర్నూలు, కోడుమూరు
2. ఆర్అండ్‌బీ ఎస్ఈ	ఆళ్లగడ్డ, బనగానపల్లె
3. పంచాయతీరాజ్‌శాఖ ఎస్ఈ	ఆలూరు, ఆదోని
4. నీటిపారుదలశాఖ ఎస్ఈ	నంద్యాల, పాణ్యం
5. డీఎఫ్‌వో కర్నూలు	శ్రీశైలం, నందికొట్కూరు
6. సర్వే అండ్ ల్యాండ్‌రికార్డ్స్ ఆర్జేడీ	పత్తికొండ, డోన్
7. హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ	మంత్రాలయం, ఎమ్మిగనూరు



వీడియో కాన్ఫరెన్స్‌లో ఐజీ షేక్ మహ్మద్ ఇక్బాల్, ఎస్పీ గోపీనాథ్‌జట్టి

కోడిపందేలు జరగనీయొద్దు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కోర్టు ఆదేశాల మేరకు సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడిపందేలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డీజీపీ మాలకొండయ్య ఆదేశించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారిగా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి రాయలసీమ ఐజీ షేక్ మహ్మద్ ఇక్బాల్, ఎస్పీ గోపీనాథ్ జట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంచాలని, షాపింగ్ మాల్స్, ఆలయాలు, చర్చిల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జన్మభూమి కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని సాగాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీలు వెంకటేష్, షేక్షావలి, రవిప్రకాశ్, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ బాబూప్రసాద్, సీఐలు పాల్గొన్నారు.



దృశ్యం

ఏటీఎం అంటేనే ఎప్పుడైనా డబ్బులు తీసుకొనే కేంద్రం. కానీ అక్కడ డబ్బుల కోసం వెళ్తే దుమ్ము లేచిపోద్ది. బేతంచెర్ల కొత్త బస్టాండు వద్ద ఇండిక్యాష్ ఏటీఎం ఏర్పాటు చేశారు. వాహనాల సంచారంతో దుమ్ము మొత్తం కేంద్రంలో పేరుకుపోతుండటంతో సిబ్బంది ఇలా యంత్రం సాయంతో తలకు శిరస్త్రాణం ధరించి శుభ్రం చేస్తున్నారు. బేతంచెర్ల పట్టణంలో ఎంత కాలుష్యం మితిమీరిందో అర్థం చేసుకోవచ్చు. దానిని నివారించడానికి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, బేతంచెర్ల**

మద్దిలేటిస్వామిని దర్శించుకొన్న మాజీమంత్రి

ఆర్ఎస్‌రంగాపురం (బేతంచెర్ల), న్యూస్‌టుడే: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి నరసింహస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి డీకే సమరసింహారెడ్డి దంపతులు సోమవారం దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈఓ ప్రసన్నలక్ష్మి, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వారిని శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాద వితరణ చేశారు. అనంతరం వారు ఎమ్మెల్యే బుగ్గనను కలిసి 2018 శుభాకాంక్షలు తెలిపారు.



మద్దిలేటిస్వామి సన్నిధిలో డీకే సమరసింహారెడ్డి దంపతులు

పేదలందరికీ సంక్రాంతి కానుకలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : పేదలందరూ సంక్రాంతి పండగను ఘనంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కానుకలు అందిస్తున్నారని రాష్ట్ర ఆహార కమిషన్ డైరెక్టరు గుడిసె కృష్ణమ్మ అన్నారు. సోమవారం ఆదోని పట్టణం హనుమాన్‌నగర్‌లోని చౌకధరల దుకాణం-11లో చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ రేషన్‌కార్డుదారులందరికీ సంక్రాంతి కానుకలు అందిస్తున్నామని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా స్టోరు డీలర్లు ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దుకాణాన్ని తెరచి ఉంచాలన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎవరైనా బియ్యం తూకం తక్కువ వేసినా.. బియ్యం వేయకపోయినా వెంటనే 1100 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేస్తే.. తక్షణమే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు కొలిమి రామన్న, తెదేపా నాయకులు గుడిసె శ్రీరాములు, కౌన్సిలరు తిమ్మప్ప, డీలరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలు అందిస్తున్న గుడిసె కృష్ణమ్మ



TENTH Social Studies

ప్రతిభ

What was the previous name of WTO?

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?
1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం
జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పున్నర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్చి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బందూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బందూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బందూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్నే గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణా దృష్టితో కాకుండా సంశ్లేషణా దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతర్దృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం


38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలివానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకపర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.


■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

హాయ్! బుజ్జీ!!

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!


Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?



ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి




సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.

*- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

సబ్జెక్ట్ ల్యాబ్ – ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.




1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్
సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళా

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళాను ఈనెల 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జీఎం పీఎస్ జాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని టీఆర్‌పీ సెక్షన్, కలెక్టరు కార్యాలయం, జడ్పీ కార్యాలయం, సి.క్యాంప్ ప్రదేశాల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. నూతనంగా రూ.153 ప్లాన్‌ను ప్రవేశపెట్టామన్నారు. రూ.103 టాక్ టైం లభిస్తుందన్నారు. 28 రోజుల కాలపరిమితితో రూ.186 ప్లాన్ 28 రోజులకు 5 జీబీ డేటా, అపరిమిత కాల్స్ చేసుకోవచ్చన్నారు. అన్నివర్గాల ప్రజల సౌకర్యార్థం రూ.429, రూ.485 ప్లాన్లు సైతం అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రోమింగ్‌లో పని చేస్తుందన్నారు. ఆసక్తిగల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి ఉప ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి కేఈ కృష్ణమూర్తి మంగళవారం నుంచి జిల్లాలో పర్యటించనున్నారు. పత్తికొండ మండలం పులికొండ గ్రామ పంచాయతీలో మంగళవారం ఉదయం జరిగే జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. 3న మద్దికెర మండలం బసినేపల్లె, పెరవలి, బూరుగుల గ్రామాల్లో సీసీ రహదారులను ప్రారంభించి జన్మభూమిలో పాల్గొంటారు. 4న పత్తికొండ మండలం నలకలదొడ్డిలో వంతెనలు, కల్వర్టులకు శంకుస్థాపన చేయనున్నారు. 5న తుగ్గలి మండలం రాంపల్లి గ్రామంలో తాగునీటి పథకాలను ప్రారంభించి గ్రామసభలో పాల్గొంటారు. బొందిమడుగుల, బొంతిరాళ్ల గ్రామాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామసభకు హాజరవుతారు. 6న వెల్దుర్తి మండలం రామళ్లకోట, 7న పుచ్చకాయలమడ, 8న కోయిలకొండ, చిట్యాల గ్రామాల్లో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 9, 10, 11 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు ఆయన హాజరవుతారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్లి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ చాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లెర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

maa — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO — ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

గులాబి పురుగును ముందే నివారించాలి

పత్తి పైరును ఆశించి తీవ్ర నష్టం కలిస్తున్న గులాబి రంగు పురుగు నివారణకు పైరు లేతదశ నుంచే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల వ్యవసాయాధికారి శ్రీదేవి సూచించారు. బీటీ పత్తి రకాల సాగుతో కాయ తొలిచే పురుగులు తగ్గుముఖం పట్టినా, ఇటీవల గులాబి రంగు పురుగు, శనగపచ్చ పురుగు, పోగాకు లద్దె పురుగు ప్రస్తుతం అక్కడక్కడా కనిపిస్తున్నాయి. వీటి నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గులాబి రంగు పురుగులు పంట చివరి దశలో గూడ, పూత, కాయలకు నష్టం కలుగజేస్తాయి.

★ గులాబి రంగు పురుగు నాలుగు దశల్లో పెరుగుతుంది. పైర్లు వేయక ముందు భూమిలో, పత్తి వ్యర్థాల్లో కోశస్థ దశలో దాగి ఉండి వర్షాలు కురిసిన వెంటనే గోధుమరంగుతో సన్నటి రెక్కల పురుగులుగా వెలువడతాయి. ఒక్కో పురుగు పత్తి మొక్కపై 400 పైగా గుడ్లు పెడుతుంది.

★ ఇవి ఎదిగి గులాబీ రంగు పురుగుల్లా మారి మొగ్గలు, లేత కాయలకు రంధ్రాలు చేసి నష్టం కలుగజేస్తాయి. పురుగులు లోపలి భాగంలో చేరిన తరువాత రంధ్రాలు మూసుకు పోవటంతో కీటకాలను గుర్తించటం కష్టం. మొక్కల్లో పదార్థాలు తినేయడం



ద్వారా పూత దశలో ఎక్కువ నష్టం కలుగుతుంది. గుడ్డిపూలు, కాయలు ఏర్పడతాయి. ఈ కీటకాలు పైరు పైభాగంలో కనిపించే అవకాశం తక్కువ. గుడ్డి కాయల్ని చీల్చి పురుగులను గుర్తించాలి.

సమష్టి యాజమాన్యం

పత్తి రైతులందరు సమష్టిగా సస్యరక్షణ చర్యలు చేపడితే పైరును ఆశించే కీటకాలు, తెగుళ్లను సులువుగా నివారించుకోవచ్చు.

★ లింగాకర్షణ బుట్టలను ఎకరానికి 4, 6 వరకు ఏర్పాటు చేయటం ద్వారా కోశస్థ దశలో ఉండే రెక్కల పురుగులు గుడ్లు పెట్టకముందే మగ పురుగుల్ని బంధించి నాశనం చేసి కీటకాల తీవ్రతను తగ్గించుకోవచ్చు. గులాబీరంగు పురుగు, పొగాకు లద్దె పురుగులకు వేర్వేరు లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలి.

అగ్ని అస్త్ర ప్రయోగం : రైతులు తమ ఇళ్లలో దొరికే జీవ సంబంధ పదార్థాలతో తయారుచేసే ద్రావణంతో పురుగులను సమర్థంగా నివారించుకోవచ్చు. మట్టి కుండలో 10 లీటర్ల గోమూత్రంతో పాటు కిలో పొగాకు, అయిదు కిలోల వేపాకులు, అర కిలో పచ్చిమిరప కాయలు, అరకిలో వెల్లుల్లి ముద్దల్ని వేసి నాలుగుసార్లు పొంగు వచ్చేలా ఉడికించాలి. ఈ ద్రావణాన్ని 48 గంటలు చల్లార్చి వడకట్టి పిచికారీ చేయాలి. ఒక దఫాలో 3 లీటర్ల అగ్ని అస్త్రాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

తక్షణ సస్యరక్షణ: పత్తి చేలల్లో కాయతొలుచు పురుగు ఉధ్ధృతి అధికంగా ఉన్నపుడు 1.5 గ్రా. థయోడికార్బ్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పైరు చివరి దశలో ఉన్నప్పుడు సైపర్‌మిత్రిన్ 1 మి.లీ లేదా లామ్డా సైహలోత్రిన్ 1 మి.లీ., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్లు మొదటి దశలో వాడితే పైరుపై రసం పీల్చే పురుగులు ఆశించి నష్టం కలుగుతుంది. బీటీ పత్తికి చుట్టూ కంచెలా సాధారణ పత్తిని నాటుకోవాలని ఆమె సూచించారు.

– న్యూస్‌టుడే, చేజర్ల (నెల్లూరు జిల్లా)

కొబ్బరిలో కొమ్ము పురుగు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్ర ముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయిన చెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్న భాగం) తవ్వించి తగుల బెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్ (50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేప పిండి లేదా వేప గింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)



మొక్కజొన్నకు రక్షణ వలయం

కర్నూలు గ్రామీణ మండల పరిధి లోని నిడ్జూరు గ్రామ సమీపంలో కోతులు, ఇతర జంతువుల బెడద తీవ్రంగా ఉంది. పంటలపై పడి ధ్వంసం చేస్తుండడంతో రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. చివరికి వీటి నుంచి పంటలను రక్షించుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. ఓ రైతు తన ఆలోచనతో ఇలా మొక్కజొన్న పంట చుట్టూ రక్షణగా వల కట్టారు.

- ఈనాడు, కర్నూలు

నేటి చిత్రాలు

జీవమిచ్చునది

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరు ప్రాంతంలో కృష్ణా నది నీరు కడలిని తలపిస్తోంది. చూసేవారికి ఆహ్లాదాన్ని పంచుతోంది. పలువురు మత్స్యకారులు సైతం చేపల వేట సాగిస్తూ జీవనం పొందుతున్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ జీవనదిగా అన్నదాతల గుండెల్లో స్థానం సంపాదించుకుంది.

- ఈనాడు, కర్నూలు





నాగవేణి, రాతన

2018తోనే ఊపిరి.. పోసుకున్నాం

నూతన సంవత్సర వేళ.. 'లక్ష్మి'ల జననం

ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర సంబరాల్లో అన్నివర్గాల వారు మునిగితేలుతున్న తరుణంలో మేము సైతం అంటూ భూమి మీదకు ఇద్దరు లక్ష్ములు దిగివచ్చారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో కొత్త సంవత్సరం తొలిరోజు ఇద్దరు ఆడశిశువులు జన్మించారు. బాట తండాకు చెందిన సాలమ్మకు రెండో సంతానంగా అమ్మాయి పుట్టింది. రాతన గ్రామానికి చెందిన నాగవేణికి సైతం ఆడపిల్ల పుట్టింది. ఇద్దరూ ఆరోగ్యకరంగా ముద్దులొలుకుతూ వైద్యశాలలో నూతన సంవత్సర వేడుకల్లో భాగస్వాములయ్యారు.

- న్యూస్‌టుడే, పత్తికొండ పట్టణం



సాలమ్మ, బాటతండా

3న అంధులకు క్రీడా పోటీలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఈనెల 4న లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని 3వ తేదీ ఉదయం 9 గంటలకు సిల్వర్‌జూబ్లీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాలోని అంధులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు జరుపుతున్నట్లు దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీ ఉదయం జాతీయ అంధుల సమాఖ్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (బిక్యాంపు)లో లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ అంధులకు ఈనెల 3, 4 తేదీల్లో ఓడి సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.

ఉరుకుందకు పోటెత్తిన భక్తజనం



పూజలందుకుంటున్న ఈరన్న స్వామి

ఉరుకుంద(కౌతాళం), న్యూస్‌టుడే : ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. స్వామి విశేషరోజు సోమవారాన్ని పురస్కరించుకొని ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి ఎక్కువ సంఖ్యల్లో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. చాలా మంది భక్తులు ముందు రోజు రాత్రే వచ్చి ఆలయ పరిసరాల్లో నిద్రించారు. ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి ఆధ్వర్యంలో అర్చకులు స్వామి మూలవిరాట్‌ను పూలతో ముస్తాబు చేశారు. పండితులు మురళీమోహన శర్మ వేదపారాయణం నిర్వహించారు. సుప్రభాత సేవతో ప్రారంభమయ్యి రాత్రి మహామంగళహారతి వరకు స్వామి సన్నిధిలో నైవేద్యాలు, ఆకు పూజలు, నామార్చనలు కొనసాగాయి. ఉదయం అనివేటి మండపంలో పంచామృతాభిషేకాలు, సాయంత్రం పల్లకోత్సవం భక్తిశ్రద్ధలతో సాగాయి.

అన్నదానానికి విరాళం

స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు టెంకాయలు, నైవేద్యాలతో పాటు వెండి వస్తువులు, నగదు కానుకలను సమర్పించుకున్నారు. ఆదోనికి చెందిన నరసప్ప అనే భక్తుడు శాశ్వత అన్నదానానికి రూ.25 వేలు విరాళంగా అందజేశారు.



విరాళం ఇస్తున్న భక్తులు

నేడే చౌడేశ్వరీదేవి రథోత్సవం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో మంగళవారం చౌడేశ్వరీదేవి రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా రథాన్ని గత మూడు రోజుల నుంచి సిద్ధం చేస్తున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారికి నూతన వస్త్రాలు, పూలమాలలతో అలంకరించాక ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. సాయంత్రం డప్పులు, మేళ తాళాల మధ్య రథోత్సవం ఉంటుందని తెలిపారు. బుధవారం అమ్మవారికి మహా కుంభోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



ఉత్సవాలకు సిద్ధంగా రథం , (అంతర్ చిత్రంలో)చౌడేశ్వరీ దేవి



స్వామి, అమ్మవార్ల ఉత్సవం

ఉత్సవం చూసినా జన్మ ధన్యమే

అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో సోమవారం విశేషపూజలు నిర్వహించారు. ధనుర్మాస పూజల్లో భాగంగా ఆండాల్ ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పాశురాలను స్వామి వారికి విన్నవించారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాకారంలో ఊరేగింపు జరిపారు. అనంతరం స్వామి వారికి నమ్మాళ్వార్ ప్రబంధాలను విన్నవించారు. ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

ఆదోని

యువకుడిపై దాడి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని మండలం బసాపురానికి చెందిన శివకుమార్ అనే యువకుడిపై అదే గ్రామానికి చెందిన ఈరన, జయన్నలతో పాటు మరికొందరు కలిసి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. సైకిల్ విషయంలో దాడికి పాల్పడ్డారన్నారు. కేసు విచారణ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

తెరపై ఈనాడు.

ఆదోని మార్కెట్... సత్యం: ప్రాజెక్టు, **శివం:** 2 కంట్రీస్, రాజ్: జుమాంజీ, **రాజ్‌శ్రీ:** టైగర్ జిందా హై, **ద్వారకా కాంప్లెక్స్ స్క్రీన్ 1:** ఎం.సి.ఎ, **స్క్రీన్ 2:** హల్లో, **స్క్రీన్ 3:** మళ్ళీ రావా, **ప్రభాకర్:** సప్తగిరి ఎల్.ఎల్.బి, **సాయిబాబా:** ఒక్క క్షణం.

ఆదోని బంగారం ధరలు..

(10 గ్రాములు). 24 క్యారెట్లు : రూ. 30,440.
22 క్యారెట్లు ఆభరణాలు : రూ. 28,200.
వెండి కిల్లో : 40,000.

విద్యార్థులకు కంచాల పంపిణీ

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని మండలం చిన్నహరివాణంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు గ్రామ సర్పంచి పి.లక్ష్మి, పి.శేఖన్న దంపతులు ఉచితంగా భోజన కంచాలు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ముందుగా విద్యార్థులతో కలిసి అతిథులు, ఉపాధ్యాయులు కేకు కోసి సంబరాలు చేశారు. మాజీ ప్రధానోపాధ్యాయులు కె.ఈరన్న, ప్రధానోపాధ్యాయులు వినూత్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలి

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : గుంటూరులోని బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన ఆదోని మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులను యువ క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని లయన్స్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సతీష్‌కుమార్, మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచోటి సుధాకరయ్యలు అన్నారు. స్థానిక టెన్నిస్ క్లబ్‌లో లయన్స్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పతకాలు సాధించిన మాస్టర్ అథ్లెటిక్స్ రామారావు, నాగరాజు, ప్రసాద్, రామకృష్ణారెడ్డి తదితరులను అసోసియేషన్ సభ్యులు శాలువకప్పి పూలమాలలతో సత్కరించారు. అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు, డాక్టరు రఘుజీ తదితరులు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న ఉపాధ్యాయులు

వృద్ధులకు అన్నదానం

ఆదోని, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆర్.ఆర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుడు రమేష్‌నాయుడుతో పాటు ఇతర ఉపాధ్యాయులు సోమవారం జీవనజ్యోతి ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించారు. కొత్త సంవత్సరం వేళ వృద్ధులకు తమవంతు సాయంగా సేవ చేయాలని ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఐదేళ్లుగా ఏటా కొత్త సంవత్సరం రోజు భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, అనిల్, రామకృష్ణ, రమేష్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యల్లప్ప అన్నారు. ఆదోని పట్టణం సంఘం కార్యాలయంలో యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమావేశం హనుమంతు అధ్యక్షతన జరిగింది. యూటీఎఫ్ ప్రచురించిన కాలమానిని , దైనందినులను ఆదోని డీడీఈఓ ఈరన్న విడుదల చేశారు. బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ప్రతిపాఠశాలలో నిర్వహించాలన్నారు. నాయకులు జగదీశ్వరయ్య, నాగమణి, భాస్కర్ పాల్గొన్నారు.

హవ్వ.. ఏళ్లుగా

నీటి గొట్టాలకు లీకేజీలు

- రోజూ వేల లీటర్లు కాల్వల పాలు
- తరచూ వార్డుల్లో నీటి ఎద్దడి
- సమస్య పరిష్కారానికి దృష్టి సారించని పురపాలక అధికారులు



తాగునీటి కష్టాలు..

పురపాలక పరిధిలో తాగునీటి సరఫరా గొట్టాల లీకేజీల సమస్యలు రోజు రోజుకు అధికమవుతున్నాయి. ఎంతో విలువైన నీరు లీకేజీల కారణంగా కాల్వల వెంబడి పోతోంది. ఓవైపు ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని సర్కారు చెబుతుంటే పురపాలక అధికారులు మాత్రం ఉన్న నీటిని కాపాడుకోలేక కాల్వల వెంట వదులుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదోనిలోని ప్రతి కాలనీలో లీకేజీ సమస్యలు ఉన్నాయి. దీంతో రోజు సరఫరాలో నీటి లభ్యత తగ్గి, జనాలు ఇబ్బంది పడడమే కాకుండా, నీటి నిర్వహణ పేరుతో చేస్తున్న ఖర్చు వృథా అవుతోంది.ఈనేపథ్యంలో పట్టణంలోని దుస్థితిపై పరిశీలన కథనం.

-న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం



ఈ చిత్రంలో కనిపిస్తున్న నీటి లీకేజీ మహబూబ్ థియేటర్ ప్రాంతంలోనిది. రెండేళ్ల కిందట ఇక్కడ తాగునీటి ప్రధాన సరఫరా గొట్టానికి లీకేజీ ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నీటి వృథాగా కాల్వల వైపు వెళ్తోంది. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన నీరు ఇలా వృథా వెళ్తుండటంతో జనం ఆందోళన చెందుతున్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న నీటి లీకేజీ కొత్తబస్టాండు ప్రధాన రహదారిలోనిది. ఇక్కడ గొట్టం పగిలి నెలలుగా నీరు ఇలా రహదారుల వెంబడి పరుగులు తీస్తున్నాయి. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఫలితంగా రహదారి పూర్తిగా మెతబడి కుంగిపోయింది. ఎలాంటి భారీ వాహనం వచ్చినా రహదారిలో కురుకుపోయి, ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి.

వార్డుల సంఖ్య: 41
పట్టణ విస్తీర్ణం: 33 చ.కి.మీ.లు
కుళాయిల సంఖ్య: 17 వేలు
నీటి నిర్వహణ విద్యుత్తు బిల్లు: 25 లక్షలు
ఇతర ఖర్చులు: 10 వేలు
రోజు వారి నీటి సరఫరా: 1.80 కోట్ల లీటర్లు
రోజు వారి నీటి వృథా: 20 లక్షల లీటర్లు(సుమారుగా)
రోజువారి నీటి వృథాతో జరిగే నష్టం: రూ.50 వేలు
నెలకు జరిగే నష్టం: 15 లక్షలు

ఆదోని పురపాలకంలో 41 వార్డులు ఉన్నాయి. 33 చ.కి.మీ.ల మేర పట్టణం విస్తరించి ఉంది. 17 వేల కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. రోజూ వేల లీటర్ల నీటిని గొట్టాల ద్వారా సరఫరా చేస్తున్నారు. బసాపురం ప్రాంతంలోని తుంగభద్ర దిగువ కాల్వ నుంచి నీటి యంత్రాలతో ఎత్తిపోసుకుని పక్కనే వేసవి నీటికుంటకు మళ్లిస్తారు. శుద్ధి చేసి అక్కడి నుంచి యంత్రాల సాయంతో పురవాసులకు సరఫరా చేస్తారు. ఇలా నెలసరి విద్యుత్తు బిల్లు దాదాపు రూ.25 లక్షలు వస్తోంది. అంటే రోజుకు రూ.లక్ష మేర నీటి నిర్వహణ కోసం ఖర్చు చేస్తున్నారు. ఇక ఇతర నిర్వహణ ఖర్చులు నెలసరి రూ.10 లక్షలు దాకా ఉంటాయి. రూ.లక్షలతో నీటి నిర్వహణ చేస్తున్నా వస్తున్న ఫలితాలు మాత్రం భిన్నంగా ఉంటున్నాయి. దీంతో రోజు వారి సరఫరాలో 18 ఎం.ఎల్ నీరు కాగా.. ఒక ఎం.ఎల్ నీరంటే పది లక్షల లీటర్లు. అంటే 1.80 కోట్ల లీటర్ల నీరు రోజు వారి సరఫరాలో.. పది హేను శాతం అంటే.. దాదాపు 20 లక్షల లీటర్ల దాకా నీరు వృథాగా పోతోంది. అంటే ఈ లెక్కన చేస్తున్న ఖర్చులో రోజూ దాదాపు నీటి వృథాతో రూ. 50 వేలు దాకా నష్టపోవాల్సి వస్తోంది. అంటే నెలకు రూ. 15 లక్షలు దాకా నీటి నిర్వహణ వల్ల నష్టం వాటిల్లుతోంది.

ప్రతి వార్డులోనూ.. : ఆదోని పట్టణ వ్యాప్తంగా చాలా వార్డుల్లో ఎక్కడో ఓ చోట లీకేజీలు కనిపిస్తూనే ఉన్నాయి. మేదర్‌వీధి, టీజీఎల్.కాలనీ ముఖద్వారం, ప్రభాకర్ థియేటరు శంభూలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంతంలో, హన్సాజీపేటలోని జైన్ మందిరం ముందు, కొత్తబస్టాండు వెళ్లే రహదారిలో, ఎమ్మిగనూరు రహదారిలో మలుపులో, సాయిబాబానగర్, ఎస్కేడీ కాలనీ రహదారిలో, తిమ్మరెడ్డి బస్టాండు కూడలిలో, బసాపురం రహదారుల్లో లీకేజీలు తీవ్రంగా ఉన్నాయి.

● ముఖ్యంగా నీటి నిర్వహణలో అనుభవరాహిత్య లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇంతటి సమస్యలు ఉన్నా నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు నీటి లీకేజీ సమస్యలపై దృష్టి సారించి నిలువరిస్తే.. ఇటు తాగునీటి కష్టాలు.. అటు పురపాలక ఖజానాపై భారం తగ్గుతుంది.

లీకేజీలపై దృష్టి సారిస్తాం

- రామూర్తి, డీఈ, పురపాలక నీటి విభాగం

పట్టణంలో తాగునీటి లీకేజీలపై దృష్టి సారిస్తాం. లీకేజీ సమస్య మా దృష్టికి వస్తే..రెండు రోజుల్లో సరి చేస్తున్నాం. పాత కాలం గొట్టాలు కావడంతో అధికంగా లీకేజీ సమస్యలు వస్తున్నాయి. దీంతో అమృత్ నిధులతో త్వరలో కొత్తగా నీటి గొట్టాలు వేస్తాం. దీని వల్ల సమస్యలను నివారిస్తాం.

విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులకు ప్రత్యేక విభాగం

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విద్యుత్తుశాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఏపీఎస్‌పీడీసీఎల్ ఆదోని ఏడీఈ ఖలీల్‌బాబు తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేయటానికి డీ1, డీ3 విభాగంలో చరవాణి సంఖ్యలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదోని రైల్వేస్టేషన్ రహదారిలోని ఇండోర్ విద్యుత్తు ఉపకేంద్రం, ఎస్కేడీ కాలనీలోని విద్యుత్తు ఉపకేంద్రాల్లో చరవాణులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో ఏర్పాటుల చేసిన చరవాణి, ల్యాండ్ ఫోన్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈకేంద్రంలో ల్యాండ్‌ఫోన్ సంఖ్య : 08512-252277, చరవాణి సంఖ్య: 7382614154, ఏఈ చరవాణి సంఖ్య : 94408 13383 ఏర్పాటు చేశామన్నారు. ఈచరవాణి, ల్యాండ్ సంఖ్యలకు బోయగేరి, వాల్మీకి నగర్, టీజీఎల్ కాలనీ, కిలిచిన్‌పేట, బీరప్ప కాలనీ, గణేష్, ఖాజీపుర, విక్టోరియా పేట, మరాఠి గేరి, ప్రశాంత్ నగర్, హవన్నపేట, జామియా మసీదు, బ్రాహ్మణ వీధి, చాకలి వీధి, మేకల బజారు, హనుమాన్ నగర్, శక్తిగుడి, కోటనగర్, మేదారిగేరి, బుడ్డేకల్ మొదలగు ప్రాంతాలకు చెందిన విద్యుత్తు వినియోగదారులు ఫోన్ చేసి పై తెలిపిన చరవాణి, ల్యాండ్ సంఖ్యలకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వావలసి ఉంటుందన్నారు. దీంతోపాటు ఎస్కేడీ కాలనీలోని విద్యుత్తు ఉపకేంద్రంలో ఇలాంటి సదుపాయం ఉందన్నారు. ఇక్కడ ల్యాండ్ ఫోన్ సంఖ్య: 08512-253535, చరవాణి సంఖ్య : 73826 05621, ఏఈ చరవాణి సంఖ్య: 94408 13381 ఏర్పాటు చేశామన్నారు. ఈసంఖ్యలకు కౌడల్‌పేట, తిక్కస్వామి దర్గా ప్రాంతం, బండిమెట్ట, ఇందిరానగర్, ఆర్టీసీ కాలనీ, మహాత్మా గాంధీ నగర్, లక్ష్మమ్మ నగర్, తిరుమలా నగర్, ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీ, ఆర్ట్స్ కళాశాల ప్రాంతం, అంబేడ్కర్ నగర్, అరంజ్యోతి నగర్, శివశంకర్ నగర్, ఎస్కేడీ కాలనీ, ఎస్‌బీఐ కాలనీ ప్రాంతాలకు చెందిన వినియోగదారులు విద్యుత్తు సమస్యలను తెలియచేయాల్సి ఉంటుందన్నారు. ఈసంఖ్యలు రాత్రి పగలు (24గంటలు) పని చేస్తాయన్నారు. డీ-1, డీ-3 పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వృద్ధులకు చలి దుస్తుల పంపిణీ

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం సాదాపురం గ్రామంలో సోమవారం 42 మంది వృద్ధులకు గ్రామ ఉప సర్పంచి రంగస్వామి ఆధ్వర్యంలో చలిదుస్తులు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు హనుమంతమ్మ, భీమాయ్యల జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేపట్టారు. వృద్ధులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హనుమాన్‌చాలిసా పారాయణం

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని శ్రీఅభయ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం శ్రీహనుమాన్‌చాలిసా పారాయణం కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఆలయ నిర్వాహకులు రాచోటి సుధాకరయ్య, విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం 108 మంది భక్తులతో 108 పర్యాయాలు సామూహిక పారాయణం చేశారు.

ఆదోని

ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో త్వరలో జరుగుతున్న మార్కెండేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ అన్నిరకాలుగా తోడ్పాటు అందించాలని పద్మశాలి సేవాసంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమాబ్రహ్మానందం, మేడం చిన్న ఆదిమూర్తి అన్నారు. ఆదోని పట్టణం మార్కెండేయస్వామి కల్యాణ మండపంలో సేవాసంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం సోమాబ్రహ్మానందం అధ్యక్షతన జరిగింది. నూతన సంవత్సరం కాలమానిని విడుదల చేశారు.

అనాథ ఆశ్రమంలో కొత్త ఏడాది వేడుకలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని అనాథ పిల్లల ఫెయిత్ హోమ ఆశ్రమంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో చిన్నపిల్లలు కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మన్ డాక్టరు గోపినాథ్, అధ్యక్షుడు మల్లికార్జునగౌడు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, శంకరమ్మ, ఉషారావు, ఆశ్రమ నిర్వాహకులు డాక్టరు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

సరకు కదలదు.. రొక్కం ముట్టదు

- వేరుసెనగ కొనుగోళ్లు.. అస్తవ్యస్తం
- తొమ్మిది రోజులుగా రైతులు పడిగాపులు
- కొలిక్కిరాని గోదాము సమస్య
- ముందస్తు ప్రణాళిక లేక కదలని అధికారులు

వేరుసెగన రైతులు దిగుబడులను విక్రయించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. యార్డు వద్ద సరకును నిల్వ చేసి తొమ్మిది రోజులు కావస్తున్నా.. అతీగతీ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేరుసెనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్న ఉద్దేశంతో వేరుసెనగ కొనుగోళ్లు ప్రారంభించింది. ఆదోనిలో మార్కెట్‌యార్డులోని కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద నాఫెడ్, ఆయిల్ ఫెడ్, కేడీసీఎంఎస్ ఆధ్వర్యంలో మద్దతు ధరతో వేరుసెనగ కొనుగోలు చేపట్టింది. కాగా కొన్ని రోజులుగా వేరుసెనగ కొనుగోళ్లు, దిగుబడులు తరలింపు కార్యక్రమం అస్తవ్యస్తంగా మారింది. దీంతో రైతులు పడిగాపులు కాస్తున్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో లోపభూయిష్టంగా మారింది. గోదాము సమస్య తలెత్తడంతో కొనుగోలు చేసిన దిగుబడులు ఎక్కడ పెట్టుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. కొనుగోలు చేసిన సరకులను కూడా తరలించడం లేదు. తప్పని పరిస్థితుల్లో రైతులు తమ దిగుబడుల వద్దనే కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వందలాది క్వింటాళ్ల వేరుసెనగ దిగుబడులు గోదాముకు చేరకుండా ఆరుబయటే ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది.

–న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం



ఆదోని మార్కెట్ యార్డులోని కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద ఉంచిన దిగుబడులకు కాపల కాస్తున్న రైతులు

జిల్లాలోని ఆదోని, పత్తికొండ, డోన్, కర్నూలు, ఎమ్మిగనూరు, ప్యాపిలి ప్రాంతాల్లో నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో 15 రోజుల కిందట వేరుసెనగ కొనుగోళ్లు ప్రారంభించారు. గోదాం, లారీల సమస్యలు ఏర్పడటంతో కొనుగోలు చేసిన దిగుబడులను తరలించడం లేదు. వారం రోజులుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలికి, దోమలకు అల్లాడుతున్నారు. అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

✦ ప్రస్తుతం ఆదోని మార్కెట్‌లో 3600 క్వింటాళ్ల వేరుసెనగ దిగుబడులు కేంద్రం ఆవరణలో ఉన్నాయి. దీని విలువ రూ.1.60 లక్షలు ఉంటుంది. మరో వందలాది క్వింటాళ్లు ఇంత వరకు తుకాలు వేయలేదు. జిల్లాలోని మిగతా కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. జిల్లాలో దాదాపు 50 వేల క్వింటాళ్లు కొనుగోలు చేస్తే.. అందులో 20వేల క్వింటాళ్లను గోదాంలు లేకపోవడంతో కేంద్రాల వద్ద బయటే ఉంచారు. అధికారులు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో సమస్య జఠిలంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాల్సి ఉంది.




కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద వేరుసెనగ దిగుబడులు

రైతుల ముసుగులో మోసాలు

ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేరుసెనగ కొనుగోళ్లు పక్కాదారి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజూ వందలాది క్వింటాళ్ల సరకు వస్తోంది. రైతుల ముసుగులో కొందరు అక్రమంగా ఆయిల్‌ఫెడ్ కేంద్రానికి సరకులు తెస్తున్నట్లు సమాచారం. దీంతో నిల్వలు పెరుకుపోతున్నాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

రైతుల పరిస్థితి దారుణం

–నారాయణ, పి..కోటకోండ, దేవనకొండ మండలం



రైతుల పరిస్థితి దారుణంగా మారింది. ఆరు రోజుల కిందట 20 సంచుల వేరుసెనగ దిగుబడులు అమ్ముకోవడానికి తీసుకువచ్చాం. ఇంతవరకు ఎవరూ స్పందించడం లేదు. ఎం చేయాలో తెలియని పరిస్థితి. చేతిలో రూపాయి లేదు. డబ్బులు అయిపోయాయి. మా పరిస్థితి ఎమిటని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి పోవాలంటే 50 కిలోమీటర్లు ఉంటుంది.

సమస్యను పరిష్కరిస్తాం

– శంకర్, మేనేజరు, కేడీసీఎంఎస్, ఆదోని



కొనుగోలు చేసిన వేరుసెనగ దిగుబడులను నిల్వ ఉంచేందుకు గోదాములో స్థలం లేకపోవడంతో సమస్య ఎదురువుతోంది. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాం. ప్రైవేట్ గోదాంలను మాట్లాడుతున్నాం. గోదాము సమస్య తీరేంతవరకు తాత్కాలికంగా కాపలాదారులను నియమించి దిగుబడులకు రాత్రి పూట భద్రత కల్పిస్తున్నాం. శనివారం కోనుగోళ్లు ప్రారంభించాం. దిగుబడులను తరలించేందుకు చర్యలు చేపడుతాం.

45 వేల క్వింటాళ్ల కొనుగోలు చేశాం

– అంకిరెడ్డి, ఆయిల్‌ఫెడ్, జిల్లా మేనేజరు

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 45 వేల నుంచి 50 క్వింటాళ్ల వేరుసెనగ దిగుబడులు కొనుగోలు చేశాం. కొనుగులు చేసిన దిగుబడులు దాదాపు 15 నుంచి 20వేల క్వింటాళ్ల దాక యార్డు ఆవరణలో ఉన్నాయి. నెల్లూరు, ఉరవకొండ, ఓర్వకల్లు, నందవరంలో ఉన్న గోదాంలో నిల్వలు పెట్టడానికి మాట్లాడుతున్నాం. నిజమైన రైతులు తప్ప వేరే వ్యక్తులు సరకులు తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం.

అధికారుల నిర్లక్ష్యం : శ్రీనివాసులు, చిన్నపెడేకల్లు



అధికారుల నిర్లక్ష్యంతో గోదాం సమస్య ఎదురైంది. 51 సంచుల వేరుసెనగ దిగుబడులు ఆయిల్‌ఫెడ్ కేంద్రానికి తీసుకువచ్చాం. ఐదు రోజులు గడిచింది. ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదు. దిగుబడులు తూకాలు వేయలేదు. పడిగాపులు కాస్తున్నాం. ఎంత సరకు కొనుగోలు చేస్తున్నారు, ఎంత విస్తీర్ణంలో వేరుసెనగ వేశారు అన్నది అధికారులకు తెలియకపోవడం దారుణం.

దోమలకు ఇబ్బందులు పడుతున్నాం

– వాసునాయక్, నెరణికితాండ, హోళగుంద మండలం



చలికి.. దోమలకు అవస్థలు పడుతున్నాం. 97 సంచుల వేరుసెనగ కాయలు తెచ్చాం. ఐదు రోజుల తర్వాత తూకాలు వేశారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. రాత్రిసమయంలో కూడా మా దిగుబడులను కాపలాకాయాల్సి వస్తోంది. రైతులకు న్యాయం జరగడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి గోదాం సమస్యను తీర్చాలి.

కేంద్ర మాజీ మంత్రి కోట్లకు సన్మానం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : కేంద్ర రైల్వేశాఖ మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని సోమవారం కర్నూలులోని ఆయన స్వగృహంలో ఆదోని కాంగ్రెస్ యువ నాయకులు ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తోందని కోట్ల పేర్కొన్నారన్నారు. త్వరలో ఆదోనిలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారన్నారు. ఆదోని కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలరు దిలీప్‌దోకా, మారుతిరావు, రామకృష్ణ, డీహెచ్‌కే ఫయాజ్, దేవిశెట్టి వీరేష్, తాయన్న, అయ్యప్ప, అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బయోమెట్రిక్ సేవలు ప్రారంభం

ఎస్కేడి.కాలనీ(ఆదోని మార్కెట్), న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్‌జీఓ కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సరం ప్రారంభం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ప్రసాద్‌రావు కేకు కత్తిరించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు పింఛను అందుకునే క్రమంలో అక్రమాలను నిలువరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. తామే తమ సంఘం ద్వారా ఉచిత బయోమెట్రిక్ సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యదర్శి వన్నప్పరాజు, పరమేశ్వరప్ప, ఈరన్న, వెంకటరావు, అనంతపరిమళ, పార్వతి, సారమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేకు కోస్తున్న అధ్యక్షుడు రంగన్న, న్యాయవాదులు



పెద్దతుంబళంలోని సీజనల్ హాస్టల్‌లో వేడుకల్లో ఉపాధ్యాయులు నరసింహులు

నూతనోత్సాహం.. ఉల్లాసభరితం

నూతన ఏడాది సంబరాలు మిన్నంటాయి. చిన్నాపెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉల్లాసంగా కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. కేకులు కోసి ఆనందంగా గడిపారు. బాణసంచా కాల్చి చిందులు వేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. **-న్యూస్‌టుడే, ఆదోని బృందం**



ఆర్డీవో ఓబులేసుకు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దారు ఈరన్న తదితరులు



కేకు కోస్తున్న పురపాలక సంఘం కమిషనర్ రామలింగేశ్వర్

నూతన ఏడాదిలో అందరికీ మంచి జరగాలి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే : ఆదోని పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం 2018 నూతన సంవత్సర వేడుకలు పురపాలక ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. కమిషనర్ రామలింగేశ్వర్‌ను ఉద్యోగులు శాలువ, పూలమాలల కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరి సమక్షంలో కేకు కోసి కమిషనర్ మాట్లాడారు. నూతన ఏడాదిలో అందరికీ మంచి జరగాలని కాంక్షించారు. అనంతరం ఎం.టి.ఎఫ్(మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్) ఉపాధ్యాయ సంఘం నూతన కాలమానిని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎం.ఈ విశ్వనాథ్, డీఈలు సత్యనారాయణ, రామూర్తి, మేనేజరు యువరాజ్, ఆర్ఓ సిలార్‌సాహెబ్, విష్ణు, సంజీవరాయుడు, ప్రసాద్, ఎం.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే : పురపాలక ఉపాధ్యాయుల ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం పురపాలక కమిషనర్ రామలింగేశ్వర్‌ను కలిసి ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంటీఎఫ్ కాలమానిని కమిషనర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మంచి ఫలితాలు తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు, సిద్ధప్ప, ఆలీంసిద్ధిఖీ, అనిల్‌కుమార్, నాగరాజు, ముజాహిద్దీన్, చంద్ర, కొటన్న, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ

కూరగాయల ధరలు- నిన్నటివి (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: టమోటా 10, పచ్చిమిర్చి 20, ఉల్లిగడ్డలు 40, ఆలుగడ్డలు 20, వంకాయ 40, క్యారెట్.40, బెండకాయలు, 40, కాకరకాయలు 40, బీరకాయలు 40, అల్లం 45

మాంసం ధరలు (కిలో రూ.లో)

పొట్టేలు మాంసం 440, కోడిమాంసం 160

నిత్యావసర వస్తువులు (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: కందిబేడలు 58, బియ్యం 46, చక్కెర 39, పామాయిల్ 72, సన్‌ఫ్లవర్ ఆయిల్ 84, తెల్లగడ్డలు 50, చింతపండు 200, బెల్లం 50, కొబ్బెర 170, శనగబేడలు 70, గోధుమపిండి 28, ఉప్మారవ్వ 40, ఇడ్లీరవ్వ 30, మినపబేడలు 70, వేరుశనగపప్పులు 75, ఎండు మిర్చి 100

తెరపై ఈనాడు

ఆళ్లగడ్డ: శ్రీరామ: **ప్రాజెక్టు 2,** భవానీ: **హలో,** ఏవీ: **ఒక్క క్షణం,** రామలక్ష్మి: **2 కంట్రీస్,** ప్రతాప్: **ఎంసీఏ**

తాగితే.. తప్పించుకోలేరు

జరిమానా, జైలే గతి



రహదారిపై ప్రమాదం (దాచిన చిత్రం)

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడుపుతున్నారా. ఇది మిమ్మల్ని తప్పక ఇబ్బందుల పాల్జేస్తుంది. పోలీసులు ఎప్పుడైనా మిమ్మల్ని ఆపి బ్రీత్ అనలైజరుతో తనిఖీ చేస్తారు. గతంలో మద్యం తాగి వాహనాన్ని నడిపితే జరిమానా విధించేవారు. అయితే ఇప్పుడు మారిన నిబంధనల కారణంగా కేసు నమోదవుతుంది. ఆపై జైలుశిక్ష పడే అవకాశమూ ఉంది. నూతన సంవత్సరం అంటేనే గుర్తుకొచ్చేది మద్యం. మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలు చేయడం, ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది. కొత్త సంవత్సరం ప్రారంమైన సమయంలోనే ఆళ్లగడ్డ పరిధిలో నాలుగు రహదారి ప్రమాదాలు ఇలానే జరిగాయి. ఇందులో ముగ్గురు మృతి చెందగా ఆరుగురు తీవంగా గాయపడ్డారు.

మద్యం మనిషి మెదడుపై ప్రభావం చూపుతుంది. సత్వర స్పందనలు దూరమవుతాయి. వాహనాలు నడిపే వారిపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. గంటకు 60 నుంచి 100 కి.మీ. వేగంతో ప్రయాణిస్తున్న వాహనదారుడు ఎదురుగానో, వెనుకాలో వస్తున్న వాహనాన్ని గాని, వస్తువును కాని చూసి స్పందించేందుకు తక్కువ సమయం ఉంటుంది. మద్యం తాగిన వాహనదారుడైతే స్పందించేందుకు ఎక్కువ సమయం తీసుకొంటాడు. ఈలోగా జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. వాహనదారుడు ప్రమాదానికి గురై క్షతగాత్రుడు కావడమో, మృత్యువు పాలవడమో జరుగుతుంది. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని పోలీసులు అంటున్నారు.



మద్యం తాగినదీ లేనిదీ తెలుసుకొంటున్న పోలీసులు

రహదారి ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో వాహనదారులపై బ్రీత్ అనలైజరు అస్త్రం ప్రయోగిస్తున్నారు. ఒక పరికరాన్ని వాహనదారుడి నోటిలో పెట్టి గాలి ఊదమంటారు. ఇలా ఊదినప్పుడు అందులో మత్తులో ఉంటే దాని పరిమాణాన్ని చూపిస్తుంది. ఇది 30 శాతం దాటితే అతడు మత్తులో వాహనాన్ని నడిపే స్థితిలో లేడని భావిస్తారు. ఇలాంటి పరిస్థితిలో అతడు ప్రమాదానికి గురికావడమే కాక ఇతరులను సైతం ప్రమాదానికి గురిచేస్తాడని భావించి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేస్తారు. ఇతడిని నేరుగా న్యాయస్థానంలో హాజరు పరుస్తారు. అతడి శిక్ష న్యాయమూర్తి విచక్షణాధికారంపై ఆధారపడి ఉంటుంది. అతడికి జరిమానా విధించవచ్చు. కొన్ని రోజుల జైలుశిక్షనో, సమాజ సేవ చేయాలనో ఆదేశాలు జారీ చేస్తారు.

నలుగురి ముందు తలదించుకొని..

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అందరూ సంతోషాలు చేసుకొంటున్నారు. అయితే చాలా మంది మద్యంమత్తే సంతోషానికి మార్గంగా ఎంచుకున్నారు. ఈ మత్తులో ఎక్కడ ప్రమాదాలు చేస్తారనో ఆందోళనతో ఆళ్లగడ్డలో పోలీసులు బ్రీత్ అనలైజరుతో తనిఖీలు ప్రారంభించారు. సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న వారు సైతం మద్యం సేవించిన మత్తులో పోలీసుల సమక్షంలో తల వంచుకుని నిలబడాల్సి వచ్చింది. పక్కనున్న వారు ఈ తతంగాన్ని చరవాణిల్లో బంధిస్తూ హడావుడి చేశారు. చిన్న తప్పు నలుగురి ముందు తలదించుకొనేలా చేసింది.

- ఇటీవల ఈ ప్రాంతంలో ఒక రహదారి ప్రమాదం జరిగింది. ఇద్దరూ 18 ఏళ్ల లోపు వయస్సు గలవారే. చదువుకుంటున్న వీరిపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెంచుకున్నారు. అయితే మద్యం తాగడం అలవాటైన వీరు అదే స్థితిలో వాహనంపై వెళ్తూ ముందు వస్తున్న ఓ బస్సును ఢీకొన్నారు. ఇద్దరూ తీవ్రగాయాలతో ఆసుపత్రికి వచ్చారు. కోలుకోలేక మృతి చెంది తల్లిదండ్రులకు పుత్ర శోకం మిగిల్చారు. ఇలాంటి ఘటనలు చాలానే ఉన్నాయి. ప్రమాదాల్లో 60 శాతం వాటికి మద్యం మత్తే కారణమని పోలీసులు పేర్కొంటున్నారు.

దెయ్యానికైనా దెబ్బే గురువు

మద్యపానం వల్ల జరుగుతున్న నష్టాలను ప్రజలకు తెలియజేసేందుకు పోలీసుశాఖ ఎన్నో చర్యలు తీసుకుంది. అవగాహన సదస్సులు నిర్వహించింది. ఫ్లెక్సీలు కట్టి ప్రచారం చేసింది. క్షేత్రస్థాయిలో తాము చేయాల్సిన కార్యక్రమాలను చేసిన పోలీసు శాఖ ఇక నేరుగా చర్యలకు ఉపక్రమించింది. తాగి వాహనాలను నడిపిన వారిపై జరిమానాలు కాక నేరుగా కేసులు పెట్టడం ప్రారంభించారు. దెయ్యానికైనా దెబ్బే గురువంటే ఇదేనేమో.

మద్యపానం ఎప్పుడూ మంచిది కాదు

-వరప్రసాదు, ఏడీఏ, ఆళ్లగడ్డ



మద్యపానం వాహనం నడిపే సమయంలోనే కాదు. ఎప్పుడూ మంచిది కాదు. మద్యం మత్తును ఇస్తుంది. ఇది విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయేలా చేస్తుంది. ఈ స్థితిలో మనమేమి చేయబోతున్నామో, మనకేమి జరగబోతుందో తెలియదు. అదే ప్రమాదాలకు కారణమవుతుంది. ఇది మనపై ఆధార పడ్డ కుటుంబాన్ని వీధిన పడేయడమో, మనం ఆధారపడ్డవారికి దూరమై కష్టాల పాలవడమో జరుగుతుంది.

తాగితే కేసులే -దస్తగిరిబాబు, సీఐ



ఇకనుంచి తాగి వాహనం నడిపిన వారిపై కచ్చితంగా కేసులు నమోదు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. సోమవారం రాత్రే 10 కేసులు నమోదు చేశాం. నేరుగా వీరిని కోర్టులో హాజరుపరుస్తాం. బ్రీత్ అనలైజరు యంత్రాలను మరో రెండు అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చే యత్నం చేస్తున్నాము. మద్యం తాగి వాహనాలు నడపడం మానుకోవాలి.

నేటినుంచి జన్మభూమి మా ఊరు

శిరువెళ్ల, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు గ్రామసభలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీవో సద్గుణభాయి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ గ్రామసభల వివరాలు వెల్లడించారు. 2న గుంప్రమాన్‌దిన్నె, 3న యర్రగుంట్ల, 4న జీనపల్లె, వనికెన్‌దిన్నె, 5న గోవిందపల్లె, 6న కోటపాడు, కామినేనిపల్లె, 7న చెన్నూరు, 8న బోయలకుంట్ల, 9న గంగవరం, 10న మహదేవపురం, గుండంపాడు, 11న శిరువెళ్ల గ్రామంలో ఇవి ఉంటాయని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులంతా సకాలంలో గ్రామసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పరమేశ్వరుడికి అన్నాభిషేకం

ముత్యాలపాడు (చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని ముత్యాలపాడు శరభేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పరమేశ్వరుడికి వేదపండితుడు రవికుమార్ ఆధ్వర్యంలో అన్నాభిషేకం అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు.

గంగుల సహకారంతో ఉచిత శస్త్రచికిత్స

బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా బాచేపలె వాసులు సోమవారం ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, వైకాపా యువనాయకులు బ్రిజేంద్రరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు వలి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదానికి గురైన యువకుడు ఇస్మాయిల్‌కి శస్త్రచికిత్స అవసరం కాగా ప్రభాకర్‌రెడ్డి సహాయం కోరామన్నారు. ఆయన ప్రజాసంకల్ప యాత్రలో జగన్ దృష్టికి తీసుకెళ్లి ఉచితంగా శస్త్రచికిత్స చేయించారన్నారు. పేదవాడైన ఇస్మాయిల్‌కు రూ.లక్ష ఖర్చు అయ్యే చికిత్సను ఉచితంగా అందించారన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబీకులు గంగులకు కృతజ్ఞతలు తెలిపారన్నారు.

కాలమాని, దైనందినిల ఆవిష్కరణ

చాగలమర్రి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ, సాధిస్తూ ముందుకు సాగుతున్నామని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య అన్నారు. సోమవారం చాగలమర్రి పీఆర్‌టీయూ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిపారు. అనంతరం కాలమాని, దైనందినిలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయరెడ్డి, మౌలాలి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంపై కేసు నమోదు

కోటకందుకూరు (ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కోటకందుకూరు మెట్ట వద్ద జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి దాటాక రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామయ్య తెలిపారు. చాగలమర్రి మండలం పెద్దబోధనం గ్రామానికి చెందిన మల్లికార్జున(44) ఆళ్లగడ్డ నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో మల్లికార్జున అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఆళ్లగడ్డలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చినట్లు మృతుడి తమ్ముడు తెలిపారని, ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

షటిల్ విజేతలకు బహుమతుల పంపిణీ

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రిలోని ఇండోర్‌స్టేడియంలో ఇటీవల ఏర్పాటు చేసిన మండల స్థాయి షటిల్ టోర్నమెంటు పోటీలు సోమవారం ముగిసాయి. ఈ పోటీల్లో దాదాపు 40 జట్లు తలపడ్డాయి. గౌస్, చాణక్య జట్టు ప్రథమ బహుమతి సాధించి రూ.5 వేలు గెలుచుకున్నారు. అదేవిధంగా ఇర్షాద్, రఫి జట్టు ద్వితీయస్థానంలో నిలిచి రూ.3 వేలు కైవసం చేసుకొన్నారు. వెంకట్, శ్రీనాథ్‌రెడ్డి జట్టు తృతీయస్థానంలో నిలిచి రూ.2 వేలు, వలి, విజయ్ జట్టు నాల్గవ స్థానంలో నిలిచి రూ.వెయ్యి అందుకొన్నారు. విజేతకు ఎస్సై మోహన్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఉత్సాహాన్ని ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణప్రాంతాల్లో నిర్వాహకులు, దాతలు పాల్గొన్నారు.




విజేతకు బహుమతి అందజేస్తున్న ఎస్సై మోహన్‌రెడ్డి

తీగలు సరిచేశారు

రుద్రవరం, న్యూస్‌టుడే: స్థానిక గృహనిర్మాణ కార్యాలయం వద్ద విద్యుత్తు తీగలు సరిచేశారు. ప్రమాదకర స్థితిలో కిందకు వేలాడుతూ అవి మృత్యుపాశాలుగా తయారయ్యాయని డిసెంబరు 27వ తేదీన ప్రచురించిన విషయం తెల్సిందే. దీంతో స్పందించిన సంబంధిత సిబ్బంది విద్యుత్తు తీగలను సరిచేశారు. సమస్యను పరిష్కరించిన ఆ సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



గృహనిర్మాణ కార్యాలయం వద్ద వేలాడుతున్న విద్యుత్తు తీగలు.



సరిచేసిన విద్యుత్తు తీగలు

ఆళ్లగడ్డ

స్టీల్ క్యారేజీల పంపిణీ

భాగ్యనగరం (దొర్నిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని భాగ్యనగరంలో పాడిరైతులకు హెరిటేజ్ సంస్థ స్టీల్ క్యారేజీలను సోమవారం పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ మేనేజర్ సురేంద్ర మాట్లాడుతూ రూ. 20 వేలతో కొన్న 50 క్యారేజీలను పాడి రైతులకు అందజేశామన్నారు. పాడి రైతులు రూ.10తో బీమా చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాదబీమా అందుతుందని సూచించారు.


దొర్నిపాడు: కేకు కట్ చేస్తున్న యువత


చాగలమర్రి: అన్సర్‌బాషాను పూలమాలతో సన్మానిస్తున్న తెదేపా నాయకులు


ఉయ్యాలవాడ: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు బుడ్డా చంద్రమోహనరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు


శిరువెళ్లలో శుభాకాంక్షలు తెలుపుకొంటున్న విద్యార్థినులు


రుద్రవరం: శుభాకాంక్షలు తెలుపుకుంటున్న విద్యార్థినులు


ఎమ్మెల్సీ గంగులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆళ్లగడ్డ తహసీల్దారు కార్యాలయ సిబ్బంది


ఆళ్లగడ్డ:అభిమానుల అభినందనలు అందుకుంటున్న ఇరిగెల సోదరులు

కొత్త సంవత్సరం తెచ్చింది..
కొంగొత్త సంబరం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ప్రతి చోటా సంబరాలు వెల్లివిరిశాయి. మంత్రి భూమా అఖిల ప్రియ నివాసం అభిమానులతో నిండిపోయింది. మార్కెట్టుయార్డు ఛైర్మన్ బీవీ రామిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మంత్రికి జొన్న,వరి కంకులు, మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్‌టీయూ కాలమానిని ఆమె ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి నివాసం వద్ద అభిమాన సందోహం కన్పించింది. గంగుల నాని, పలచాని బాలిరెడ్డితో కలిసి గంగుల అభిమానుల శుభాకాంక్షలు అందుకొన్నారు. తెదేపా నేత ఇరిగెల రాంపుల్లారెడ్డి తన సోదరులతో కలసి అభిమానుల శుభాకాంక్షలు అందుకున్నారు. ఆళ్లగడ్డ మాజీ సర్పంచి ఎస్వీ నాగిరెడ్డిని పెద్ద సంఖ్యలో ఎస్వీ కుటుంబ అభిమానులు కలుసుకున్నారు. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పట్టణంలో అర్ధరాత్రి దాటిన తర్వాత పెద్ద ఎత్తున సందడి నెలకొంది. రహదారులపై ప్రజలు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. మహిళలు, పిల్లలు సైతం ముగ్గులు వేస్తూ, పాటలు పాడుతూ, అంత్యాక్షరిలో పాల్గొంటూ సంబరాల్లో మునిగిపోయారు.


ఆళ్లగడ్డ: ముగ్గు వేస్తున్న మహిళలు

రుద్రవరం: రుద్రవరం మండలంలో యువకులు ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి 12 గంటల అనంతరం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకొన్నారు. సోమవారం ఉదయం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ నీరజ కేకు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

శిరువెళ్ల: 2018వ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఎంపీడీవో సద్గుణభాయి, ఎంపీపీ బాల జోజమ్మ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. ముందుగా ఎంపీపీ తన కార్యాలయంలో కేక్ కట్ చేసీ ఎంపీడీవో, ఇతర సిబ్బందికి అందించారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లోని విద్యార్థులు చాక్లెట్లు, మిఠాయిలను తమ ఉపాధ్యాయులకు అందించారు.

దొర్నిపాడు: నూతన సంవత్సరం సందర్భంగా మండల ప్రజలు ఆదివారం అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము 3 గంటకు వరకు సందడి చేశారు. కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. మంత్రి అఖిలప్రియకు దొర్నిపాడు తెదేపా యువ నాయకులు సిద్ధి సత్యనారాయణ అధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను కలిసేందుకు రామచంద్రపురం, భాగ్యనగరం, దొర్నిపాడు, చాకరాజువేముల, బుర్రారెడ్డిపల్లె గ్రామాల నుంచి ఎద్ద సంఖ్యల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు వెళ్లారు.

ఉయ్యాలవాడ: కొత్త సంవత్సరానికి ప్రజలు ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు. సోమవారం ఇంజేడులోని శ్రీవెంకటేశ్వరస్వామిని భక్తులు పలువురు దర్శించుకొన్నారు. ఉయ్యాలవాడలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు బుడ్డా చంద్రమోహనరెడ్డికి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు జయరామ్ ఆటోచోదకులతో కలసి ఎస్సై నిరంజనరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

చాగలమర్రి: చాగలమర్రి మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిపారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. చాగలమర్రిలో తెదేపా నాయకులు అన్సర్‌బాషా స్వగృహంలో నాయకులు పెద్దఎత్తున చేరి గజమాలలతో సన్మానించారు. వైకాపా నాయకులు రామిశెట్టి వీరభద్రుడు కార్యాలయంలో నాయకులు పెద్దఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నాయకులు షేక్‌బాబులాల్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

హలో... ఈనాడు


చేపలవీధి దుస్థితి

సమస్య: భవానీ హాల్ సమీపంలోని చేపల బజారు వద్ద ఏడాది పొడువునా మురుగునీరే నిలిచే ఉంటోంది. ఎన్నిమార్లో ఈ ప్రాంతంలో పర్యటించిన ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా సమస్యకు పరిష్కారం లభించలేదు. దయచేసి కాలనీకి వచ్చి సమస్యను తెలుసుకోండి. సమస్యను పరిష్కరించండి.

-ఏసేబు, ఎస్సీ నగరు

సమాధానం: సమస్య పరిష్కారానికి పెద్ద ప్రయత్నం చేయాల్సిందే. మురుగు వెళ్లేందుకు పెద్ద డ్రైయిన్ నిర్మించాలి. ఇప్పటికే సమస్య పరిష్కారానికి అధికారుల సూచనలు తీసుకొన్నాం. త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

సమస్య: మన గ్రోమోర్ వీధిలో ఇప్పటికీ మట్టిరోడ్డే ఉంది. మురుగు వ్యవస్థ సక్రమంగా లేదు. ఈ మధ్యన కురిసిన వర్షాలకు నీరు నిలిచి పోయి మేము పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. దయచేసి మా వీధిలో మురుగు కాల్వలతో పాటు రహదారి నిర్మించండి

-కృష్ణారెడ్డి, మన గ్రోమోరు వీధి

సమాధానం: ఇప్పటికే ఈ ప్రాంతంలో సీసీ రహదారులు వేస్తూ వస్తున్నాం. త్వరలోనే మీ వీధిలోనూ రహదారి నిర్మిస్తాం. వచ్చే కొన్ని నెలల్లో మీ వీధి స్థితి మారుతుంది.

పై ప్రశ్నలకు కమిషనరు వెంకట్రామిరెడ్డి సమాధానాలు ఇచ్చారు.

సమస్య: అమ్మవారి శాల వీధి మొదట్లోనే ఆటోవాలాలు ఇష్టానుసారంగా వాహనాలను ఆపుతున్నారు. ఇక్కడున్న పాఠశాలకు వందలాది విద్యార్థినీ విద్యార్థులు వస్తూ వెళ్తుంటారు. దయచేసి ఆటోలు ఆపకుండా చూడండి.

-చక్రధర్, అమ్మవారి శాల వీధి

సమాధానం: వెంటనే అక్కడ విధులు నిర్వహించే ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆటోలు ఆపకుండా చూడాలని ఆదేశాలు ఇస్తాం.

☛ ఆళ్లగడ్డ నగర పంచాయతీ పరిధిలోని సామాజిక సమస్యలు ఏవైనా ఉంటే 'హలో ఈనాడు'కు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య 80085 74916కు ఫోన్ చేసి తెలియజేయండి. ఇదే నంబరుకు సమస్యను చిత్రం తీసి వాట్సప్ అప్ ద్వారా పంపవచ్చు.


రోడ్లు వేశారు.. నీటితడులు మరిచారు


నీటితడి లేక సీసీ రోడ్డు ఇలా..

గోపాలపురం (ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని గోపాలపురం గ్రామంలో ఎంపీ నిధులతో ఇటీవలే సీసీ రోడ్డు, కాలువ నిర్మించారు. ఇవి ఏర్పాటు చేసి నెల కావస్తున్నా ఇప్పటివరకు క్యూరింగ్ చేయలేదు. సిమెంట్ నిర్మాణాలు మన్నిక రావాలంటే క్యూరింగే (నీటి తడులు) ఆధారం. నీటి తడులు ఎంత బాగా ఇస్తే నిర్మాణాలు అంత బాగా మన్నికతో పాటు నాణ్యతగా ఉంటాయి. ఈ విషయంలో గుత్తేదారు నిర్లక్ష్యం వహించడంతో రోడ్డు మన్నిక ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉంటే రోడ్లు వేసి నీటి తడులు ఇవ్వడం లేదని, సిమెంట్ కూడా నాసిరకమైనవి వాడారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

పట్టించుకోవడం లేదు: గోవిందరెడ్డి

సీసీ రోడ్డు, కాలువలకు వారం రోజుల నుంచి నీటి తడులు ఇవ్వడం లేదు. సిమెంట్ కూడా నాసిరకమైనవి వాడుతున్నారు. వీటిని ఏర్పాటు చేసి చాలా రోజులవుతున్నా కనీసం అధికారులు పట్టించుకోవడం లేదు. రూ. లక్షలు వెచ్చించి నిర్మించే వాటికి సరైన పర్యవేక్షణ లేకుంటే త్వరగా దెబ్బతినే అవకాశముంది. అలాంటపుడు నిర్మించి ప్రయోజనమేమిటి. అధికారులు ఈ విషయమై దృష్టి సారించాలి.


నిర్మించిన కాలువ

నీటి తడులు ఇస్తున్నారు
ఓబులేసు, పంచాయతీ కార్యదర్శి



నీటి తడులు ఇస్తున్నారు. సర్పంచి పర్యవేక్షణలో రోడ్డు, కాలువల పనులు జరుగుతున్నాయి. కనుక సక్రమంగా జరుగుతున్నాయని భావిస్తున్నా. అయినా నీటి తడులు ఇవ్వలేదంటున్నందున వెంటనే ఆయా పనులు పరిశీలిస్తా. అది నిజమే అయితే.. వెంటనే నీటితడులు పెట్టేలా చర్యలు తీసుకొంటా.

ఆలూరు

కూరగాయల ధరలు(కిలో రూ)

ఆలూరు, న్యూస్‌టుడే : టమోటా 10, పచ్చి మిరప 20, వంకాయ 20, బీట్‌రూట్ 40, క్యారెట్ 40, ఉర్లగడ్డలు 20, ఉల్లిగడ్డలు 50, క్యాలీఫ్లవర్ 20, బీన్స్ 40, ముల్లంగి 20, దోసకాయ 20, కాకరకాయ 30, బెండకాయ 30, చిక్కుడుకాయలు 40, క్యాబేజి 30, బీర కాయలు 40.

తెరపై ఈనాడు..

ఆలూరు : గోవర్ధన్ (డీటీఎస్) : హలో

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.)

బియ్యం కొత్తవి 40, బియ్యం పాతవి 48, మైదాపిండి 30, పప్పులు 75, పట్టిక్బెల్లం 160, పెసరబేడలు 80, కందిబేడలు 55, కందిబేడలు (అకోల) 65, శనగబేడలు 75, చింత పండు 200, వెల్లుల్లి 50, ధనియాలు 80, ఉప్మారవ్వ 40, గోధుమపిండి 30, చక్కెర 40, బెల్లం 45, ఉద్దిబేడలు 80, అటుకులు 50, బొంబాయిరవ్వ 40, సన్‌ఫ్లవర్ నూనె (లీటరు) 82, పామోలిన్ 72.



లారీలోకి బొగ్గు లోడు చేస్తున్న వ్యాపారులు

అనుమతి లేకుండా బొగ్గు తయారీ

హొళగుంద, న్యూస్‌టుడే : పంచాయతీ అనుమతులు లేకుండా కొక్కరచేడు, బేవినహాల్, శ్రీధరహాల్ గ్రామాల్లో బీడుగా ఉన్న పొలాల్లో పెరిగిన చెట్లను కొట్టేసి వాటిని కాల్చి బొగ్గుగా మారుస్తున్నారు. వీటిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఆయా వ్యాపారులు ఏకంగా గ్రామాల్లోకి వచ్చి వ్యవహారాన్ని నడుపుతుండటం గమనార్హం. పంచాయతీ, రెవెన్యూ అధికారులు ఎలాంటి అనుమతి లేకుండా వంకలు, వాగులు వద్ద బొగ్గులను తయారు చేస్తున్నారు. వాటిని లారీల్లోకి ఎక్కించి మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. కట్టెలను కాల్చాలంటే పంచాయతీ అనుమతి తీసుకొని, అందుకు సంబంధించి పన్నులు సైతం కట్టాలి. అయితే ఇవేవీ జరగకపోవడంతో పంచాయతీలు ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. దీనిపై అధికారులు సైతం దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

మహాసభలు జయప్రదం చేయండి

ఆలూరు, న్యూస్‌టుడే : ఆలూరు పట్టణంలో మొట్టమొదటి సారిగా నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని తాలుకా కార్యదర్శి హనుమంతు పిలుపునిచ్చారు. స్థానిక జ్యోతిబసు భవనంలో సోమవారం తాలుకా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 10వతేదీ నుంచి మూడు రోజుల పాటు జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై చర్చించడం జరుగుతుందని చెప్పారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు తాగు, సాగు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ఏళ్ల గడుస్తున్నా నగరడోణ, వేదవతి జలాశయాలు మాత్రం ప్రారంభించలేకపోతున్నారని వాపోయారు. ఆయా జలాశయాలు పూర్తి జరిగితే రైతులు, ప్రజలకు సాగు, తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. జలాశయాలకు నిధులు సమకూర్చి పనులు ప్రారంభించాలని సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జలాశయాలకు నిధులు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో నాయకులు నారాయణస్వామి, ఈశ్వర్‌గౌడ్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం తాలుకా కార్యదర్శి హనుమంతు

తప్పిన పెను ప్రమాదం

చిలకలడోణ(మంత్రాలయం),న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి దర్శనం ముగించుకొని ఓ మినీ కారులో తిరిగి బెంగళూరుకు వెళ్తున్న సంతోష్ అనే వ్యక్తికి చెందిన కుటుంబానికి పెద్ద ముప్పు తప్పింది. చిలకలడోణ గ్రామ సమీపంలో కుక్క అడ్డురావడంతో దాని తప్పించబోగా కారు అదుపు తప్పింది.

పాత సమస్యలు పట్టవాయే..!

- ☛ గత 'జన్మభూమి'లో ఇచ్చిన వినతులకు దిక్కులేదు
- ☛ నేటి నుంచి ఐదో విడత కార్యక్రమానికి శ్రీకారం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, ప్రతి పల్లెలో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే కాకుండా సర్కారు అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏటా జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు విడతలుగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిల్లో ఎక్కువ భాగం పరిష్కారం చూపలేకపోతున్నారు. ఇప్పుడు మళ్లీ ఐదో విడత కార్యక్రమానికి మంగళవారం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. ఈనేపథ్యంలో ప్రత్యేక కథనం. -న్యూస్‌టుడే, హొళగుంద, చిప్పగిరి



వైద్యాధికారి లేని వైద్యశాల

నియోజకవర్గంలో ఆరు మండలాలు కలిపి 98 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేరాలన్న ఉద్దేశంతో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో గ్రామంలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఎంతో ఆశతో వినతులు అందించారు. గతేడాది నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆరు మండలాలు కలిపి సుమారుగా 7వేలకు పైగా వినతులు అందించారు. ఇందులో రేషన్, పింఛన్లు, గృహాలు, ఇతర శాఖలు సంబంధించిన సమస్యలు గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిల్లో చాలా వరకు పరిష్కారం కాలేదు.



బేవినహాల్ గ్రామానికి వెళ్లే రహదారి దుస్థితి ఇది

● గతంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను ఇప్పటి వరకు పరిష్కరించకుండా మరలా ప్రజల వద్దకు ఎలా వస్తారని హొళగుంద మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశాన్ని వారంతా బహిష్కరించి నిరసన తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు ఎలా నిర్వహించి విజయవంతం చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

● నియోజవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి కన్పిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మంగళవారం నుంచి 11 వ తేదీ వరకు నిర్వహించేందుకు మండల శాఖ అధికారులు షెడ్యూలను ఖరారు చేశారు. ఇందులో ఒక్కో రోజు రెండు గ్రామ పంచాయతీల చొప్పున నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. గ్రామ పంచాయతీ జనాభాను బట్టి ఒక్కో గ్రామ పంచాయతీ నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణకు మార్గ నిర్దేశాలను జారీ చేసింది. అందుకు తగినట్లుగానే అధికారులు కార్యక్రమం ప్రారంభించేందుకు అన్ని రకాలుగా సిద్ధమవుతున్నారు.

వైద్యసిబ్బందిని నియమించండి -నటరాజు, అర్దగేరి

మా గ్రామంలోని వైద్యాశాలలో నాలుగేళ్లుగా వైద్యాధికారి, వైద్య సిబ్బంది లేరు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఏదైనా జబ్బు చేస్తే హొళగుంద, ఆలూరు, ఆదోని, బళ్లారి వంటి ప్రాంతాలకు వెళ్లాలి. ఒకానొక సమయంలో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. గత రెండు జన్మభూమి కార్యక్రమాల్లో శాశ్వత వైద్యాధికారి నియమించాలని విన్నవించినా ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు. మూడు, నాలుగు నెలల కిందట ఒప్పంద ప్రతిపాదికన ఉన్న వైద్యాధికారి సైతం బదిలీ కావడంతో సమస్య మొదటికొచ్చింది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలి.



రహదారులు సరిగా లేవు -సూరి, సాకిబండ

చింతకుంటు గ్రామం నుంచి మా గ్రామానికి వచ్చే రహదారికి వంతెనలు లేక రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గత రెండు నెలల కిందట కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రానికి, మా గ్రామానికి రెండు, మూడు రోజులు రాకపోకలు నిలిచిపోయాయి. గత జన్మభూమి కార్యక్రమంలో రహదారులు బాగు చేయాలని విన్నవించినా ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా దీనిపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



సమస్యలను పరిష్కరిస్తాం -అక్బర్ సాహెబ్, ఎంపీడీవో

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తాం. గతంలో వచ్చిన దరఖాస్తులను శాఖల వారీగా పంపిణీ చేశాం. వాటి పరిస్థితులను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం గతేడాది నుంచి ఇప్పటి వరకు నమోదు చేసుకున్న వారికి పింఛన్లు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటాం. ఇందులో ప్రత్యేకాధికారి నిర్ణయం తీసుకొని అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం. మంగళవారం నుంచి జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక అధికారిని సమన్వయం చేసుకొని కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటాం.



పట్టు జారితే.. వంకలోకే...!

హొళగుంద, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కొక్కరచేడు- బేవినహాల్ గ్రామాలు మధ్య ఉన్న రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైంది. రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు కొంత మట్టిని వేసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. కేవలం ద్విచక్ర వాహనాలు, ఎద్దుల బండ్లు, ఆటోలు వెళ్లేందుకు మాత్రమే వీలవుతుంది. అయితే ఏదైనా పెద్ద వాహనాలు రావాలంటే ప్రమాదకరమే. ఇదే కాక వేసిన మట్టి సైతం జారితే.. అంతే సంగతులు. పక్కనే ఉన్న వంకలోకి పడిపోయే ప్రమాదం ఉంది. రహదారి కోతకు గురైనా తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం లేదు. అధికారులు ఆటువైపు దృష్టి సారించకపోవడంతో ఈ గ్రామాలకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా దీనిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



కోతకు గురైన రహదారి

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు



ఆలూరు : సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆలూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సందర్భంగా ఆలూరులోని పలు ఆలయాలు సోమవారం భక్తులతో కిక్కిరిసాయి. ప్రధానంగా స్థానిక ఉపాధ్యాయనగర్ కాలనీలోని సాయి మందిరంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు సాయి మందిరానికి వెళ్లి బాబాను దర్శించుకున్నారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మందిరంలో అభిషేకాలు, అర్చనలు, మహా మంగళహారతి వంటి పూజలు చేశారు. బాబా మూల విరాట్టును వివిధ రకాల పుష్పాలు, వెండి కిరీటం, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు మందిర నిర్వాహకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

హొళగుంద, న్యూస్‌టుడే : మండలంలో అంగ్ల నూతన సంవత్సర వేడుకలు పిల్లలు, యువత ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి 9 గంటలు నుంచి ప్రధాన వీధుల్లో ప్రత్యేక నృత్యాలతో ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ బాణ సంచా కాల్చి పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి..కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం కేకులు కోసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఉదయం నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు పిల్లలు, యువత, పెద్దలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేశారు.

సభను బహిష్కరిస్తాం

నగరడోణ (చిప్పగిరి), న్యూస్‌టుడే: నగరడోణ గ్రామంలో 3వ తేదీన జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని గ్రామ సర్పంచి నాగేంద్ర, గ్రామస్థులు ఆదాం, నెట్టెప్ప, నరసింహులు, ఉమారెడ్డి విలేకరులకు సోమవారం తెలిపారు. గ్రామంలో తాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, కొన్ని నెలలుగా చింతకుంట నీరు రావడంలేదన్నారు. అధికారులు స్పందించలేదని తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని వారు చెప్పారు.

ఆలూరు

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి


ఆలూరు: రహదారి పై చిందులు


హొళగుంద : ఎస్సైకు శుభాకాంక్షలు చెబుతున్న సీపీఎం నాయకులు


ఆలూరు : నూతన సంవత్సర సంబరాల్లో పాల్గొన్న పోలీసులు


ఆలూరు : అర్ధరాత్రి కేరింతలు కొడుతున్న యువకులు


కేకు కోస్తున్న విద్యార్థులు

నూతనోత్సాహం

ఘనంగా నూతన ఏడాది స్వాగతోత్సవం

నూతన సంవత్సర వేడుకలు ఆలూరులో ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం అర్ధరాత్రి సరిగ్గా 12 గంటలు కాగానే యువకులు, చిన్నారులు, పెద్దలు జరుపుకొన్న సంబరాలు అంబరాన్నంటాయి. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018 కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ప్రధానంగా చిన్నారులు, యువకులు రహదారులపై చేరి కేరింతలు కొడుతూ, బాణ సంచా కాల్చారు. - **న్యూస్‌టుడే ఆలూరు బృందం**


ఆలూరు : వైకుంఠం మల్లికార్జున, మసాల పద్మజలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


ఆలూరు : హత్తిబెళగల్‌లో కేకు కోస్తున్న చిన్నారులు


ఆలూరు : వీరభద్రగౌడ్‌కు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


నూతన క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న నందమూరి అభిమానులు

కాలమానిని ఆవిష్కరణ

ఆస్పరి, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన ఆస్పరిలో నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను జూనియర్ నందమూరి తారకరామారవు అభిమాన సంఘం అధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. సోమవారం స్థానిక ఎస్సీ వసతి గృహంలో నందమూరి తారక రామారావు క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, ప్రతాప్, అక్బర్, మంజు, శివకృష్ణ, వీర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన గుమ్మనూరు

చిప్పగిరి, న్యూస్‌టుడే: పాదయాత్ర చేస్తున్న వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం కలిశారు. చిత్తూరు జిల్లా మదనపల్లికి దగ్గర్లో పాదయాత్రలో జగన్‌ను గుమ్మనూరు కుటుంబ సభ్యులతో సహా కలిశారు.

రెండు ఎద్దుల మృతి

ఆస్పరి, న్యూస్‌టుడే: రైతన్నకు ఆసరాగా ఉండే రెండు ఎద్దులు కలుషిత నీరు తాగి మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన మండలంలోని కల్లపరిగ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అన్నదాత రమేష్ పొలం పనులు ముగిసిన అనంతరం రెండు ఎద్దులకు దాహం తీర్చడానికి పక్కనే ఉన్న పొలంలో కుంట వద్దకు వెళ్లారు. ఆ నీటిని తాగాక ఎద్లు మృత్యువాత పడ్డాయి. అంతకుముందు ఆ పొలం రైతు మిరప పంటకు మందు పిచికారీ చేసి ఆ మందు సీసాను కుంట వద్ద వదలి వేయడంతో అది నీటి కుంటలో పడిపోయింది. ఆ నీటిని తాగిన ఎడ్లు మృతిచెందాయి. దాదాపు రూ.80 వేల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ నాయకులు గిడ్డయ్య, నాగేంద్రయ్య, విరుపాక్షి కోరారు.

ఇంట్లో అగ్ని ప్రమాదం

దేవనకొండ(ఆస్పరి), న్యూస్‌టుడే : మండల కేంద్రమైన దేవనకొండ పట్టణంలో సోమవారం చాకలివీధిలోని లక్ష్మమ్మ, రాముడు ఇంటిలో విద్యుత్తు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గ్రామంలోని ప్రజలకు చెందిన దుస్తులు ఇంటిలోని సరకులు కాలిపోయాయి. అధికారులు ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

శుద్ధజల కేంద్రం ప్రారంభం

దేవనకొండ(ఆస్పరి), న్యూస్‌టుడే : దేవనకొండలోని ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత శుద్ధజల కేంద్రాన్ని విశ్వభారత్ స్వచ్ఛంద సేవాసంస్థ వారు ప్రారంభించారు. సోమవారం కుంకనూరు బసవరాజ్ పాటిల్ నీటిసరఫరా చేసేందుకు సహకరించడంతో కేంద్రం ఏర్పాటు చేశామని సంస్థ అధ్యక్షుడు విశ్వనాథన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వేణుకుమార్, బండయ్య, రాముడు, విజయ్‌బాస్కర్‌రెడ్డి, ఖాసీం పాల్గొన్నారు.


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చదువు, క్రీడల్లో రాణించాలి

కారుమంచి(ఆస్పరి), న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతో పాటు... క్రీడల్లోనూ బాగా రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. ఇటీవల మంత్రాలయం, పత్తికొండల్లో జరిగిన జోనల్స్‌లో పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సోమవారం పాఠశాలలో అభినందించారు. సెపక్ తక్రా, ఖోఖోలో గెలుపొందిన క్రీడాకారులను ప్రశంసించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు లతీఫ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


విజేతల వద్ద ఉపాధ్యాయ బృందం

బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

ఆలూరు, న్యూస్‌టుడే : బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘ ఆదోని పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర ఆచార్, కార్యదర్శులు దేశాయి గిరి, రమేష్ అన్నారు. ఆలూరు మండల బ్రాహ్మణ సంఘాన్ని స్థానిక వాసవీ కల్యాణ మండపంలో సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నారాయణరావు, ఉపాధ్యక్షుడిగా రవీంద్రరావు, గౌరవ అధ్యక్షుడిగా వాయుజీవోత్తమరావు, కార్యదర్శిగా ఎల్ఆర్ వెంకటేశ్వరు, కోశాధికారిగా సేతురాం ఆచార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి గృహాలను మంజూరు చేయాలని కోరారు. కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ రావు, ఎల్ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆలూరులో బ్రాహ్మణులకు ప్రత్యేకంగా శ్మశాన వాటిక కోసం స్థలాన్ని సమకూర్చాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వాసుదేవాచార్, రామ్మూర్తి, రవి శాస్త్రి, రాఘవేంద్ర మూర్తి, రమణ, శ్రీధర్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘ ఆదోని పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర ఆచార్

ఇంటింటికీ మొక్క నాటుదాం

హొళగుంద, న్యూస్‌టుడే : ఇంటింటికి ఓ మొక్కను నాటి నూతన సంవత్సరాన్ని ప్రత్యేకంగా జరుపుకొందామని ఎస్ఎఫ్ఐ ఎస్‌కె యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఎస్. కె. గిరి, తాలుకా నాయకుడు నాగరాజు అన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం వారు పోలీసు స్టేషను, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ఏఎస్‌వో రేణుక, జూనియర్ కళాశాలలో ప్రధానాచార్యులు సంతోషి, ఎమ్మార్సీలో మండల విద్యాధికారి మహబూబ్‌జాన్‌కు వేప మొక్కలు అందజేశారు.

నాణ్యమైన విద్యను అందిద్దాం

హొళగుంద, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిద్దామని మండల విద్యాధికారి మహబూబ్‌జాన్ అన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనం వద్ద సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎస్టీయూ, యూటీఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో క్యాలెండర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఎస్టీయూ నాయకులు శివన్న, ఎర్రప్ప, రమేష్, దొడ్డబసప్ప, పోతరాజు, శ్రీను అయ్యప్ప, చిరంజీవి, మాధురి, విజయ లక్ష్మి, శాంతమూర్తి, ఏపీటీఎఫ్ నాయకులు ముత్తన్న, శేషగిరి, అశ్వథప్ప, శేఖరప్ప, శాంభవి, కల్యాణి, షేక్‌సాబ్, అయ్యప్ప, మోసయ్య, రామకృష్ణారెడ్డి, ప్రసన్న, శ్రీనివాసులు, శేషాద్రి ఉన్నారు.


ఎస్టీయూ కాలమానిని విడుదల చేస్తున్న మండల విద్యాధికారి మహబూబ్‌జాన్ తదితరులు


ఏపీటీఎఫ్ కాలమానిని విడుదల చేస్తున్న సంఘం నాయకులు

బనగానపల్లి

పాడి రైతులకు చేయూత

భాగ్యనగరం (దొర్నిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని భాగ్యనగరంలో పాడిరైతులకు హెరిటేజ్ సంస్థ స్టీల్ క్యారేజీలను సోమవారం పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ మేనేజర్ సురేంద్ర మాట్లాడుతూ రూ.20 వేలతో కొన్న 50 క్యారేజీలను పాడి రైతులకు అందజేశామన్నారు. పాడి రైతులు రూ.10తో బీమా చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా అందుతుందన్నారు.

స్వచ్ఛభారత్ కింద పాఠశాలల ఎంపిక

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కింద నాలుగు పాఠశాలలు ఎంపికైనట్లు విద్యాధికారి గోపాల్‌రెడ్డి సోమవారం తెలిపారు. కోవెలకుంట్ల గాంధీ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కంపమల్ల, గుల్లదుర్తి పాఠశాలలు ఎంపియ్యాయన్నారు. పచ్చదనం, పరిశుభ్రత, ఇతర సదుపాయాలు ఏర్పాటుకావడంతో జిల్లా అధికారులు ఎంపిక చేశారన్నారు.


పేరుసోములలో యువకుల సందడి



ఎర్రబోతుల వెంకటరెడ్డి, తెదేపా ఉపాధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ


ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసిన నేతలు


మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ కార్యకర్తలు


ఎమ్మెల్యే బీసీ ఇంటి వద్ద వరుసలో నిల్చున్న కార్యకర్తలు, నాయకులు


సంజామల : మంచాల మద్దిలేటి రెడ్డికి కేక్ తినిపిస్తున్న శ్రీనివాస చౌదరి


పలుకూరులో వైకాపా నేత గుండం శేషిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

తొలిపొద్దు పొడిచింది

- ఉత్సాహంగా నూతన ఏడాదికి స్వాగతం

బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నాయకుడు కాటసాని రమాకాంత్‌రెడ్డికి ఆయన ఇంటి వద్ద కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. పలు గ్రామాల్లోని చర్చిల్లో అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైప గ్రామంలోని చర్చిలో పాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం సీఎస్ఐ సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఆటలపోటీలు నిర్వహించారు. రామతీర్థం సీఎస్ఐ చర్చిలో పాస్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలుకూరు గ్రామంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుండం శేషిరెడ్డి, మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి ఇంటిలో వేడుకలు జరుపుకొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం అర్ధరాత్రి 2017కు వీడ్కోలు పలుకుతూ 2018 కు ఆహ్వానం పలుకుతూ వేడుకలు ఉత్సాహంతో జరుపుకొన్నారు. చర్చిల్లో పాస్టర్ల సమక్షంలో క్రైస్తవులు ప్రత్యేక గీతాలాపానలతో ప్రార్థనలు చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఫాదర్‌లు క్రీస్తు బోధనలను వినిపించారు. పిల్లలకు, యువకులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. నాయకుల ఇళ్ల వద్ద కార్యకర్తల కోలాహలం కనిపించింది. పూలు, పండ్ల దుకాణాలు సందడిగా కనిపించాయి.

పేరుసోముల (సంజామల) : మండలంలోని పేరుసోముల, సంజామల, కానాల, గిద్దలూరు, నొస్సం, ఆకుమల్ల, ముక్కమల్ల, ముదిగేడు, అక్కంపల్లె, కమలపురి తదితర గ్రామాల్లో నాయకులు, యువకులతో పాటు చిన్నారులు 2018 సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు పెండేకంటి కిరణ్‌కుమార్, మండల నాయకుడు మంచాల మద్దిలేటి రెడ్డి ఆధ్వర్యంలో సంజామలలో నాయకులు, కార్యకర్తల మధ్య నూతన సంవత్సరం కేక్‌ను నొస్సం మల్కిరెడ్డి కష్ఘురామిరెడ్డి కత్తిరించారు. అనంతరం శాసనసభ్యుడు బీసీ జనార్దన్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వాహనాల్లో ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పేరుసోముల బెలుం సురేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాస చౌదరి, గంగుల చిన్నశేఖర్‌రెడ్డి, సంతోష్, తోకల మద్దిలేటి, ముసాని నారాయణరెడ్డి, చిన్నబాబు, తిమ్మయ్య, సర్పంచులు టీఎన్ ప్రసాద్, గంగ ఈశ్వరయ్య పసాల్గన్నారు.


పేరుసోములలో క్రీస్తు సందేశం వినిపిస్తున్న పాస్టర్ మైఖేల్

కొలిమిగుండ్ల : మండలంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఎర్రబోతుల వెంకటరెడ్డికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పులిప్రకాష్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, కొండారెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. తెదేపా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బెలుం వెంకటసుబ్బారెడ్డికి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పెట్నికోట నాగిరెడ్డి, హుస్సేన్‌రెడ్డి, శివనారాయణరెడ్డి, గుర్విరెడ్డి, గోపాల్, రామ్మోహన్ పాల్గొన్నారు.

అవుకు : ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద సందడి కొనసాగింది. ఉప్పలపాడులోని సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, చల్లా ప్రభాకర్‌రెడ్డి నివాసాలు అభిమానులతో కిటకిటలాడాయి. జూనూతల, కొండమనాయునిపల్లె, కునుకుంట్ల, చెర్లోపల్లె, అవుకు పరిసర గ్రామాలకు చెందిన అభిమానులు, నాయకులు ప్రత్యేక వాహనాలోల్ల వెళ్లి వారిని పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రామాపురంలో సీనియర్ తెదేపా నాయకుడు ఐవీ పక్కీరారెడ్డి నివాసంలో అభిమానుల సందడి కనిపించింది. గ్రామానికి చెందిన నాపరాతి గనులు, పరిశ్రమల యజమానులు, సంగపట్నం చనుగొండల్లవాసులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గుండ్లశింగవరంలో జరిగిన కార్యక్రమంలో మండల వైకాపా అద్యక్షుడు కాటసాని తిరుపాల్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


బీసీ రాజారెడ్డి, బీసీ బాలతిమ్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు


కబడ్డీ ఆడుతున్న యువకులు

గుల్లదుర్తి, అమడాల (కోవెలకుంట్ల గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని అమడాల, గుల్లదుర్తి, రేవనూరు, బిజినవేముల, కలుగొట్ల, భీమునిపాడు, సౌదరదిన్నె, తదితర గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కోవెలకుంట్ల, రేవనూరు స్టేషన్ల పరిధిలోని ఎస్సైలు మంజునాథ్, శ్రీధర్, మధుసూదన్‌ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.


పేరుసోముల: ప్రార్థనల్లో క్రైస్తవులు


రామతీర్థం చర్చిలో క్రైస్తవుల ప్రార్థనలు


బనగానపల్లి : వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


బనగానపల్లి : చర్చిలో ప్రార్థనలు

డోన్

నిస్వార్థ సేవలతో ఎప్పటికీ గుర్తింపు

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తే ఎప్పటికీ గుర్తుండిపోతారని వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు అన్నారు. చిన్నమల్కాపురం గ్రామంలో వినియోగదారుల వారోత్సవాల ముగింపు సందర్భంగా పారిశ్రామికవేత్త కృష్ణారెడ్డిని సన్మానించారు. నాయకులు వెంకటేశ్వర్లు, మాదాసి కురవ సంఘం నాయకులు వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సేవలందించటం అదృష్టం

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : మానవాళికి అన్నంపెట్టే రైతన్నకు సేవచేసే అవకాశం లభించటం ఎంతో అదృష్టమని ఏడీఏ రాఘవరెడ్డి అన్నారు. డోన్ డివిజన్‌లో ఏఈఓలుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన మద్దిలేటి, నాగన్నలను సోమవారం స్థానిక వెటర్నరీ సమావేశ భవనంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.


బేతంచెర్ల : ఎమ్మెల్యే బుగ్గనకు శుభాకాంక్షలు


కేక్ కోస్తున్న తహసీల్దార్ అంజనాదేవి


సంబరాల్లో కాంగ్రెస్ నేతలు

నవ వసంతం.. సంబరాల సమ్మిళితం

బేతంచెర్ల, డోన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో మంచి పంటలు పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బేతంచెర్ల ఎంపీపీ కిట్టమ్మ, మండల ఉపాధ్యక్షులు మునీశ్వరరెడ్డి, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు మూర్తుజావలి, సింగిల్‌విండో అధ్యక్షులు బుగ్గన నాగభూషణంరెడ్డి, మండల కన్వీనర్ సీహెచ్ లక్ష్మిరెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డోన్‌లోని వైకాపా కార్యాలయంలో కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి కొత్త సంవత్సరంలో తనవంతు కృషి చేస్తానన్నారు. జడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు, వైకాపా నాయకులు రామచంద్రుడు, హరికిషన్, దినేష్‌గౌడ్, సీమ సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మాధవస్వామి పాల్గొన్నారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం సుఖంగా జీవించాలని పురపాలక అధ్యక్షురాలు కోట్రికె గాయత్రీదేవి, ఆమె భర్త తెదేపా పట్టణ అధ్యక్షుడు కె. ఫణిరాజ్‌లు కోరారు. స్థానిక స్వగృహంలో కేక్ కోసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ ఎ.వి. రమేష్ బాబు, అధికారులు ఆనంద్ కుమార్, రాజూనాయక్, ఇమాంహుస్సేన్, శబరీష్, విశాలాక్షి పాల్గొనిశుభాకాంక్షలను తెలిపారు.

★ నూతనోత్సాహంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని డీసీసీ అధ్యక్షుడు లక్కసాగరం లక్ష్మీరెడ్డి అన్నారు. స్థానిక స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ నాయకులు శేషిరెడ్డి, కోట్లహరిశ్చంద్రారెడ్డి, ఓంప్రకాష్, బాబులాల్, శ్రీరాములు, గోవిందరెడ్డి, జయరాముడు, వెంకటేశ్వరరెడ్డి, మాధవరావు, దస్తగిరి, కాంతు పాల్గొన్నారు.

★ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక కేఈ స్వగృహాన్ని సందర్శించడంతో కిక్కిరిసిపోయింది. కృష్ణగిరి మాజీ జడ్పీటీసీ కేఈ జయన్నను కలిసి శుభాకాంక్షలను తెలిపారు. కొండపేటలో ఉన్న ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మారం సుబ్బారెడ్డిని కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలను తెలియజేశారు.

★ డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సిబ్బంది కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బాలచంద్రారెడ్డి, రాంబాబు, మాధవి, కుసుమ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

★ డోన్ విద్యుత్ డీఈ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. డివిజన్ పరిదిలోని పలువురు ఏఈలు డీఈ తిరుపతిరావుకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు యూనియన్ల నాయకులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

★ డీఎస్పీ బాబాపక్రుద్దీన్, సీఐ శ్రీనివాసులుకు పలువురు సిబ్బంది, ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

★ శ్రీ అక్షర పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా కరస్పాండెంట్ రామకృష్ణ, డైరెక్టర్ రఘులు కేక్ కోసి ఉపాధ్యాయినులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త కిరణ్మయ్, ఉపాధ్యాయినులు రాణి, శిరీష, విజయలక్ష్మీ, రజనీ, మాధవి, పద్మావతి, గౌరీ, పద్మ, పార్వతి పాల్గొన్నారు.

★ సుందర్‌సింగ్ కాలనీలోని బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవ సోదరులు ప్రార్థనలను నిర్వహించారు. పాస్టర్ శామ్‌సన్, విజయ్ భాస్కరరావు, సిహెచ్ బాబు, నాగభూషణం, జీవన్ బాబు, విజయ్‌కుమార్, మెర్సిమాధురి పాల్గొన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం ప్రజల్లో ఆనందాన్ని నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎంపీపీ టి. సరస్వతి, ఎంపీడీఓ అమృతరాజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో వేడుకలను నిర్వహించారు.


బాప్టిస్ట్ చర్చిలో


ధర్మారం సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు


పురపాలక ఛైర్మన్‌ను కలిసిన అధికారులు, అనుచరులు


డీఈ తిరుపతిరావును కలిసిన ఏఈలు, సంఘాల నాయకులు


ప్యాపిలి : కేక్ కోస్తున్న ఎంపీపీ టి.సరస్వతి


డోన్ : ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తూ..



మండల విద్యాధికారి ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న యూటీఎఫ్, ఎస్టీయూ సంఘం నేతలు


శ్రీఅక్షర పాఠశాలలో..



ర్యాలీలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్‌ఎస్‌రంగాపురం (బేతంచెర్ల), న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, డివిజన్ కార్యదర్శి యల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సోమవారం ఆర్‌ఎస్‌రంగాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం మహబూబ్‌బాషా అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల నిధులు పక్కదారి పట్టకుండా కార్మికులు ఐక్యంగా కాపాడుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులను ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రమాదవశాత్తు అంగవైకల్యం జరిగిన కార్మికులకు పింఛను కల్పించి ఆదుకోవాలని డిమాండు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వైబీ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, మధుశేఖర్, నీలకంఠంతోపాటు అధిక సంఖ్యలో భవన నిర్మాణరంగ కార్మికులు పాల్గొన్నారు.

నేటి తాగునీటి సరఫరా ప్రాంతాలు

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణ పరిధిలో మంగళవారం పాతపేట, కొండపేట, కొత్తపేట, చిగురుమాన్‌పేట, శ్రీనివాసనగర్, సుందర్‌సింగ్ కాలనీలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా చేయనున్నారు. తారకరామనగర్‌లోని 18వ వార్డు ప్రాంతాల్లో, గాంధీనగర్, కేవీఎస్ కాలనీల్లో నీటి సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

కూరగాయల ధరలు

(సోమవారం నాటి ధరలు) కిలో రూపాయలలో..

డోన్: టమోటా: 08- 10, మిర్చి: 20- 30, ఉల్లి: 40, కాకర: 40, బెండ: 30, క్యాబేజి: 20, చిక్కుడు: 30, బీన్స్: 40, క్యారెట్: 40, వంకాయ: 20, ముల్లంగి: 30, బీట్రూట్: 40, సొర: 20, దోస: 30, బీర: 30- 40, దొండ: 40, చౌళకాయ: 30, క్యాలీఫ్లవర్: 20- 30, బుడమ: 20, బంగాళదుంప: 20, ఆకుకూరల కట్ట: 03..

తెరపై ఈనాడు..

డోన్: రాజా: ఎంసిఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **శ్రీరామా:** ఒక్క క్షణం, **రాఘవేంద్ర:** హలో, **శ్రీనివాస:** 2 కంట్రీస్..

గ్యాస్ సమాచారం

డోన్: పట్టణంలో గ్యాస్ సిలిండర్ల కోసం ఈ నెల 1వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు మంగళవారం పంపిణీ చేస్తున్నట్లు భారత్ గ్యాస్ పంపిణీదారుడు రాజా విజయ్‌కుమార్ తెలిపారు.

★ హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల కోసం ఈ నెల 1వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు మంగళవారం పంపిణీ చేస్తున్నట్లు పంపిణీదారుడు విశ్వమోహన్‌రెడ్డి తెలిపారు.

పల్లె కబుర్లు

బేతంచెర్ల, న్యూస్‌టుడే:

ఎం.పెండేకల్లు : బాలాపురం మెట్ట వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో రేపల్లెకు చెందిన రంగస్వామి, సుంకన్న శనివారం గాయపడ్డారు. ద్విచక్ర వాహనంపై బేతంచెర్ల వస్తుండగా పెండేకల్లు వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టి వెళ్లిపోయారు. ప్రాథమిక చికిత్సలు చేశాక కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డోన్

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

అర్హులందరికీ పింఛన్లు అందేలా చూడాలి

ప్యాపిలి, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో కొత్తగా మంజూరైన పింఛన్లను అందించడంతో పాటు ఇప్పటికీ పింఛన్ అందని అర్హులైన వారి దరఖాస్తులు స్వీకరించాలని తెలుగు యువత కార్యదర్శి లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ ఎంపీపీ ఆర్ఈ రాఘవేంద్ర నాయకులకు కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్ అందించేలా చూడాలన్నారు.



డోన్ ప్రాంగణంలో బస్సుల రాకపోకలకు సంబంధించిన రహదారి ఇది. కంకర తేలి, గుంతలుపడింది. వర్షాకాలంలో బురదమయంగా మారుతోంది. ప్రాంగణంలో సిమెంటుతో నిర్మాణాలు చేపడతామని హామీ ఇస్తున్నా ఆ ఊసే లేకుండాపోయింది. ఇటీవల ఈడీ రామారావు డిపోను సందర్శించి ఎంతసేపు సంస్థ ఆదాయంపైనే చర్చించారు గానీ ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నా సెస్సు సద్వినియోగం.. మౌలిక వసతుల కల్పన మాటే కొరవడింది.

బేతంచెర్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఇది. ప్రాంగణంలో అసౌకర్యాలు చుట్టుముట్టాయి. ఏ బస్సు ఎక్కడ వెళ్తుంది. బస్టాండుకు ఏ సమయానికి ఏ బస్సు వస్తుంది వంటి విషయాలు వెల్లడించడానికి కౌంటర్‌లో విచారణాధికారి లేరు. బస్టాండు ఎదుట రహదారి అధ్వానంగా ఉంది. దుమ్ము, ధూళి వస్తుండటంతో ప్రయాణికులు కూర్చోవడానికి వీలులేని పరిస్థితి. బస్టాండు వెనుక రహదారి మరింత దయనీయంగా ఉంది. ఇక్కడ ప్రయాణికులకు తాగునీరూ కరవే..!





చిత్రంలో ఉన్నది ప్యాపిలి బస్టాండు. రోజూ పదుల సంఖ్యలో బస్సులు, వేలమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. సెస్‌కు సంబంధించి రూ.వేలల్లో వస్తున్నా బస్టాండు పరిస్థితి మాత్రం మారడం లేదు. దుమ్ము, ధూళి ఆవరణలో నిండుకుంటోంది. కౌంటర్ ఏర్పాటు చేసినా సిబ్బందిని నియమించిన దాఖలాలు లేవు. రహదారి గతుకులమయంగా మారడంతో బస్సులు రాత్రివేళల్లో లోపలికి రాకుండా ఆరుబయటే ఆగుతున్నాయి.

సెస్సు ఫలం.. సేవలు శూన్యం

- ☛ ఆర్టీసీ ప్రాంగణాల నిర్వహణ అధ్వానం
- ☛ కనీసం కూర్చునేందుకు వీలులేని దుస్థితి
- ☛ మట్టిదారులతో ప్రజల నెత్తిన దుమ్ము

డోన్ పట్టణం, బేతంచెర్ల, ప్యాపిలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికులకు పాట్లు తప్పడం లేదు. ఒక్కో ప్రయాణికుడిపై అదనంగా రూ.4 సెస్సు వసూలు చేస్తున్నా ప్రాంగణాల్లో కనీస సౌకర్యాలు కరవయ్యాయి. ఇలా నెలకు రూ.లక్షల్లో ఆదాయం సమకూరుతుండగా దుమ్ము, ధూళి, చెత్తాచెదారంతో కూడిన ప్రాంగణాలే ప్రయాణికులకు స్వాగతం పలుకుతున్నాయి. వర్షాకాలంలో అయితే మరింత ఇబ్బందే..! సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగే ఉన్నతాధికారులే లేకపోవడంతో ప్రాంగాణాలు దుమ్ముకొట్టుకుపోతున్నాయి.

డోన్ పరిధిలో సెస్సు రూపేణ నెలకు రూ.2లక్షలు, ఏడాదికి రూ.24 లక్షల వరకు సమకూరుతోంది. ప్రాంగణాల్లో సౌకర్యాలే కాదు దాహార్తి తీర్చుకోవాలన్నా సమస్య ఎదురవుతోంది. లాభాల పేరుతో బస్సుల సంఖ్య తగ్గించడంతో ప్రాంగనాల్లో ప్రయాణికులకు గంటల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదు. అక్కడ కనీసం కూర్చునే పరిస్థితి లేకపోగా కుళాయిలు చుక్కనీరందించక దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. పక్కనే ఏర్పాటు చేసిన దుకాణాల్లో లీటరు రూ.20 పెట్టి కొనుగోలు చేసి గొంతు తడుపుకోవాల్సిన దుస్థితి.




ఆర్టీసీ క్యాంటీన్ దగ్గర పందుల స్వైర విహారం

డోన్ బస్సు స్టేషన్ ఏర్పాటు : 1990
డిపో ఏర్పాటు : 1994, విస్తీర్ణం : 7.27 ఎకరాలు
మండలాలు : డోన్, ప్యాపిలి, వెల్దుర్తి, కృష్ణగిరి, బేతంచెర్ల
మొత్తం బస్సులు : ఆర్టీసీ : 44, **అద్దెవి:** 9
మార్గాలు : 19, **రోజుకు తిరిగే దూరం :** 18,014 కి.మీ.
రోజువారీ ప్రయాణికులు : 20,000, **ఆదాయం :** రూ.4 లక్షలు

బస్టాండు అధ్వానంగా ఉంది

– శ్రీనివాస యాదవ్, అంబాపురం, బేతంచెర్ల



బేతంచెర్లలో ఆర్టీసీ బస్టాండు చాలా అధ్వానంగా ఉంది. కనీసం కుర్చీలు లేవు. తాగడానికి నీరు లేదు. దుమ్ము, ధూళితో కనీసం నిల్చునే పరిస్థితి లేదు. ప్రాంగణం ఎదుట రహదారి రాళ్లు తేలింది. సెస్సు వసూళ్లు చేస్తున్నా ప్రయాణికులకు సౌకర్యాలు ఒనగూరడం లేదు. అధికారులు ఇటువైపు వచ్చి చూస్తున్న దాఖలాలు కన్పించడం లేదు.

నిర్వహణలో విఫలం

– పి. సుంకయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు



బస్టాండ్లలో ప్రగతి కనిపించడం లేదు. వాటి నిర్వహణలో అధికారుల వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తోంది. లోపలికి దుమ్ము, ధూళి వస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురికావడమేకాకుండా అనారోగ్యం కొనితెచ్చుకున్నట్లవుతోంది. విచారణ కౌంటర్లలో సిబ్బంది కనిపించరు. ప్రజల నుంచి పన్ను వసూళ్లు చేస్తూ సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం.

నిర్మాణాల కోసం నివేదికలు పంపాం

– భాస్కర్, డిపో మేనేజరు, డోన్



ప్రయాణికుల నుంచి వసూలు చేసిన సొమ్మును ఆర్ఎం కార్యాలయానికి పంపిస్తాం. వారు అక్కడి నుంచి ప్రధాన కార్యాలయమైన విజయవాడకు పంపిస్తారు. ఆర్టీసీ ఈడీ గానీ, ఎండీగానీ డిపోల పరిస్థితిని బట్టి నిధులు మంజూరు చేసి ప్రాంగణాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటారు. ఇదివరకే బస్టాండు లోపలికి వచ్చే రహదారి, మరోవైపు రహదారికి సంబంధించి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరయితే పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది.

కాలమానిని ఆవిష్కరణ

ప్యాపిలి, న్యూస్‌టుడే: ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమాని, దైనందినిని ప్యాపిలి సీఐ పూల రామకృష్ణ సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విడుదల చేశారు. నూతన సంవత్సరం సంతోషాన్ని ఆనందాన్ని అందించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ టి.సరస్వతి, ఎంపీడీఓ అమృతరాజ్‌లు వాటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటనాయక్, ఎస్టీయూ మండల అధ్యక్షుడు రాంప్రసాద్, జి.రమేష్ శివరామయ్య, ఇక్బాల్ హుసేన్, రంగనాథ్, మునీంద్ర, చంద్రశేఖర్‌నాయక్, ఎ.విశ్వనాథ్, ఓబులేసు పాల్గొన్నారు.



ఎస్టీయూ కాలమానిని విడుదల చేస్తున్న సీఐ పూల రామకృష్ణ

విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించండి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సంఘం అభివృద్ధే కాకుండా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలని మండల విద్యాధికారి సోమశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శి శ్రీనివాసులు, రాజశేఖర్ అధ్యక్షతన 2018 కాలమానిని విడుదల చేశారు. విధి నిర్వహణతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామీణప్రాంత పేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు. వెంకటగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరయ్య ఎమ్మార్సీ కార్యాలయ అవసరాల నిమిత్తం రూ. 5,000 అందజేశారు. సంఘం సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్, ఆర్‌వీ రమణ, శ్రీరాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని విడుదల చేస్తున్న ఎంఈవో సోమశేఖర్, పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు

ఫలించిన పోలీసుల చర్యలు

డోన్, న్యూస్‌టుడే: డోన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, రహదారి ప్రమాదాలు జరగకుండా పోలీసులు చేపట్టిన చర్యలు ఫలించాయి. ఆదివారం రాత్రి పది గంటల నుంచి సోమవారం వేకువజాము వరకు పోలీసులు పట్టణంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. డీఎస్పీ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు చిగురుమాన్‌పేట, కొండపేట, బేతంచెర్ల సర్కిల్, పాతబస్టాండు, ఎస్‌బీఐ, కొత్తబస్టాండు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. యువత ద్విచక్ర వాహనాలపై చేసే విన్యాసాలను తగ్గించారు. పోలీసుల తనిఖీలు ఎక్కువగా ఉండటంతో ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ముందే పోలీసులు చేసిన హెచ్చరికలు ఫలించాయి. బ్రీతింగ్ అనలైజర్లతో పోలీసులు ఉండటంతో మద్యం తాగిన వారు వాహనాలతో రహదారులపైకి రాలేదు. సీఐ శ్రీనివాసులు, ఎస్ఐలు రామసుబ్బయ్య, శ్రీనివాసులు, జయశేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కంబాలపాడు రహదారి దగ్గర ఉన్న వీధికి చెందిన పెద్ద రంగన్న అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వడ్డెర్ల సంక్షేమం కోసం సంఘం తోడ్పాటునందిస్తుందని ఆ సంఘం అధ్యక్షుడు వి. నాగరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు చికెన్‌రాజు, అంకాల శీను, శ్రీనివాసులు, రామకృష్ణ, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి కార్యక్రమం

ప్యాపిలి, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీఓ అమృతరాజ్ తెలిపారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో కార్యక్రమం జరుగుతుందని, ఇందుకోసం నోడల్ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఎంపీడీఓ అమృతరాజ్, తహసీల్దారు గోవింద్‌సింగ్‌లు మూడు బృందాలుగా ఏర్పడి రోజుకు మూడు గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. మొదటిరోజు వెంగలాంపల్లె, చిన్నపూదెళ్ల, పెద్దపూదెళ్ల, 3న ఏనుగుమర్రి, మెట్టుపల్లె, ఎన్.రంగాపురం, 4న మాధవరం, జలదుర్గం, ఊటకొండ, 5న మునిమడుగు, ఎన్.రాచర్ల, బోయిన్‌చెరువుపల్లె, 6న కౌలుపల్లె, బూరుగుల, నేరేడుజర్ల, 7న కలచాట్ల, 8న బావిపల్లె, హుసేనాపురం, కొమ్మేమర్రి, 9న జక్కసానికుంట్ల, చంద్రపల్లె, పెద్దపాయ, 10న పీఆర్‌పల్లె, గుడిపాడు, పోదొడ్డి, 11న ప్యాపిలిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

నేడు 1, 12 వార్డుల్లో..

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఒకటో వార్డులోని కేఈ మాదన్ననగర్‌లో ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, దొరపల్లె రస్తాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దగ్గర మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు మంగళవారం జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పురపాలక కమిషనర్ రమేష్‌బాబు ప్రకటనలో తెలిపారు. ఆయా వార్డుల్లో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాల్లో కాలనీల ప్రజలు పాల్గొని సమస్యలను ఆయా అశాఖల అధికారులకు తెలపాలని సూచించారు.

ఆవులదొడ్డి, వెంకటనాయుని పల్లె, కామగానికుంట్లలో..

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : జన్మభూమి మాఊరు కార్యక్రమం మంగళవారం ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీఓ క్యాతరిన్ తెలిపారు. ఆవులదొడ్డిలో ఉదయం 11 గంటల వరకు, తరువాత వెంకటనాయునిపల్లెలో మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. తహసీల్దారు ఆధ్వర్యంలో కామగానికుంట్లలో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు నిర్వహిస్తారన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ ఉంటుందన్నారు.

ఆస్తి విషయంలో వ్యక్తిపై దాడి

డోన్, న్యూస్‌టుడే: ఆస్తికి సంబంధించిన విషయంలో పాతకక్షలు మనసులో ఉంచుకొని వ్యక్తిపై దాడిచేసిన ఘటన సోమవారం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఇందిరానగర్‌కు చెందిన శేషన్న అనే వ్యక్తిపై అదే కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు, రమాదేవిలు దాడిచేసి గాయపరిచారని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసునమోదు చేశామన్నారు.

ఎమ్మిగనూరు

నేడు జన్మభూమి-మా ఊరు కార్యక్రమం

దైవందిన్నె(ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

గ్రామసభలను జయప్రదం చేయండి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని మండలంలోని కున్నూరు, లింగందిన్నె గ్రామాల్లో మంగళవారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. 6న గంజహళ్లి, బైలుప్ప గ్రామాల్లో, 7న-గోనెగండ్ల, 8న -కైరవాడిలలో జరిగే జన్మభూమి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బీవీ నాగేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

తెరపై ఈనాడు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే:
మినీశివ: ఎంసీఏ, **శివప్రియ:** ఒక క్షణం, **రాఘవేంద్ర:** 2 కంట్రీస్, **అబ్బాస్:** టెన్, **లక్ష్మణ్** : రాజాదిగ్రేట్ , **శివ:** ప్రాజెక్టు జెడ్(తెలుగు) **మినీశ్రీనివాస :** హలో.., **శ్రీనివాస:** జవాన్..

మాంసం ధరలు (కిలో రూ.ల్లో)

కోడి మాంసం (వెంకాబ్): 145, మాంసం : 480, డజన్ గుడ్లు: 56

కూరగాయల ధరలు (కిలోరూ.ల్లో)

టమోటా 8, వంకాయ 14, బెండ 26, ఆలుగడ్డ 35, బీన్స్ 40, క్యారెట్ 45, దోసకాయ 35, బీర 40, , బీట్‌రూట్ 35, దొండ 22 ఉల్లిగడ్డ 42, గోబీపువ్వు 45, పచ్చిమిరప 24, చౌళెకాయ 28.

నిత్యావసర సరకులు:

సోనామసూరి బియ్యం 35, పాతవి 42, తెల్లజొన్నలు 44, హైబ్రీడ్ జొన్నలు 25, ఎండు మిరపకాయలు 100, సజ్జలు 18, కొర్రబియ్యం 42, వేరుసెనగ నూనె (లీటరు) 115, చక్కెర 41, బెల్లం 52, ఉప్మారవ్వ 32, బాంబేరవ్వ 32, గోధుమ పిండి 41, మైదాపిండి 40, పప్పులు 108, వేరుసెనగ విత్తనాలు 75, వెల్లుల్లి 60

నియోజకవర్గ అధికారుల చరవాణి సంఖ్యలు

ఏసీబీ డీఎస్పీ :	94404 46178
ఎమ్మిగనూరు సీఐ :	91211 01146
పురపాలక కమిషనర్ :	98499 05861
ఎమ్మిగనూరు తహసీల్దార్:	98499 04177
ఎంపీడీవో :	97042,34607
వ్యవసాయ శాఖ ఏడీఏ :	88866 13944
విద్యుత్తు ఏడీఈ:	94408 13340
నీటి పారుదల శాఖ డీఈ :	98906 10409
పురపాలక డీఈ :	98499 06657
పంచాయతీ రాజ్‌డీఈ:	88861 11531
ఆర్అండ్‌బీ డీఈ :	94408 18399
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ:	91001 22590
ఎమ్మిగనూరు టౌన్ ఎస్సై :	91211 01147
గ్రామీణ ఎస్సై :	91211 01148
ట్రాఫిక్ ఎస్సై :	91211 01149
నందవరం ఎస్సై :	91211 01150

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డోన్ ఉపవిద్యాధికారి, ఎమ్మిగనూరు మండల విద్యాధికారి నాగభూషణం అన్నారు. సోమవారం వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యాధికారి నాగభూషణం మాట్లాడుతూ బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఎవరైనా పనులకు వెళ్తే యజమానులకు నోటీసులు పంపాలని ఆదేశించారు. పాఠశాలలకు తాగునీటి వసతి, మరుగుదొడ్లు, అదనపు గదుల నిర్మాణం వంటి సమస్యలను జన్మభూమిలో చర్చిస్తామన్నారు



కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు



ఎంపీపీకి పూలమాల వేసి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు, కార్యకర్తలు



కాంగ్రెస్ నియోజకవర్గబాధ్యుడు లక్ష్మీనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న కార్యకర్తలు



భాజపా నియోజకవర్గ బాధ్యుడు కేఆర్ మురాహరిరెడ్డికి శుభాకాంక్షలు

అంబరాన్ని తాకిన సంబరాలు

☛ ఘనంగా నూతన ఏడాది వేడుకలు



ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి కేకు కోసి వేడుకల్లో పాల్గొన్న చిత్రం.

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. తెదేపా, వైకాపా, భాజపా, కాంగ్రెస్, ఆయా పార్టీల ఆధ్వర్యంలో నాయకులు కేకు కోసి శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. యువకులు, పెద్దలు, చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు బృందం



అనాథ పిల్లల సమక్షంలో వేడుకలు జరుపుకొంటున్న దైవందిన్నె యూత్ సభ్యులు



పురపాలక ఛైర్‌పర్సన్ సాయసరస్వతికి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన వార్డులోని ప్రజలు



ఎమ్మెల్యే బీవీకి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు పుష్పవతి,తెదేపా నాయకులు , కార్యకర్తలు



ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ న్యాయమూర్తి వాసుదేవ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న న్యాయవాదులు



తెదేపా బీసీ సెల్ అధ్యక్షుడు జీఈ విక్రమ్‌గౌడుకు శుభాకాంక్షలు



డోన్ ఉపవిద్యాధికారి నాగభూషణంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మిగనూరు యూటీఎఫ్

చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం


బనవాసిఫారం(ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇవ్వాలని బనవాసిఫారం ఏపీ బాలికల గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయిని సాజిదాబేగం అన్నారు. ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదోని డివిజన్ స్థాయి స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రాలయంలో జరిగిన డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలలో పాఠశాల విద్యార్థులు చక్కని ప్రదర్శన చేశారన్నారు. సీనియర్, జూనియర్ విభాగంలో వాలీబాల్, చెస్, టెన్నీకాయిట్, బాల్‌బాడ్మింటన్ ఆటలలో విజేతలుగా నిలిచి, 100మీ, 200మీ, 400మీ, 800మీ, 1500మీ, హైజంప్, జావలిన్‌త్రో, లాంగ్‌జంప్ ఆటలలో పతకాలు సాధించినట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయిని ప్రభావతి. ఉపాధ్యాయుడు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



సాధించిన పతకాలతో క్రీడాకారులు, ప్రధానోపాధ్యాయురాలు

నేటి నుంచి నీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ అధ్యక్షుడు, వంశపారంపర్య ధర్మకర్త మాచాని నీలకంఠప్ప నాగరాజు తెలిపారు. రాత్రి 9గంటల నుంచి 12గంటల వరకు పుష్ప మహోత్సవం, పార్వతీపరమేశ్వర కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. బ్రహోత్సవాలు ఈ నెల 6 వరకు కొనసాగుతాయి.



అలంకరణలో నీలకంఠేశ్వరస్వామి దేవాలయం



స్వామి మూలవిరాట్

ఎమ్మిగనూరు

సభను బహిష్కరిస్తాం

నగరడోణ (చిప్పగిరి), న్యూస్‌టుడే: నగరడోణ గ్రామంలో 3వ తేదీన జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని గ్రామ సర్పంచి నాగేంద్ర, గ్రామస్థులు ఆదాం, నెట్టెప్ప, నరసింహులు, ఉమారెడ్డి విలేకరులకు సోమవారం తెలిపారు. గ్రామంలో తాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, కొన్ని నెలలుగా చింతకుంట నీరు రావడంలేదన్నారు.

రెండు ఎద్దుల మృతి

ఆస్పరి, న్యూస్‌టుడే: కల్లపరికి చెందిన అన్నదాత రమేష్ పొలం పనులు ముగిసిన అనంతరం రెండు ఎద్దులకు దాహం తీర్చడానికి పక్కనే ఉన్న పొలంలో కుంట వద్దకు వెళ్లారు. ఆ నీటిని తాగాక ఎడ్లు మృత్యువాత పడ్డాయి. అంతకుముందు ఆ పొలం రైతు మిరప పంటకు మందు పిచికారీ చేసి ఆ మందు సీసాను కుంట వద్ద వదిలి వేయడంతో అది నీటి కుంటలో పడిపోయింది. ఆ నీటిని తాగిన ఎడ్లు మృతిచెందాయి.

లంచాలు మరిగారు..!

- విద్యుత్తు స్తంభాలు మార్చని అధికారులు
- ప్రమాదకరంగా ఉన్నా పట్టని వైనం

విద్యుత్తు స్తంభాల మరమ్మతుల విషయంలో అధికారులు అంతులేని నిర్లక్ష్యం చూపుతున్నారు. ప్రతి పనికి లంచం అడిగే పరిస్థితి కన్పిస్తోంది. నెలల తరబడి సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం పరిస్థితి ఈసమస్య తీవ్రంగా ఉంది. పలు మార్లు ఫిర్యాదులు అందుతున్నా.. అతీగతీ లేకుండా పోతోంది. ఈనేపథ్యంలో విద్యుత్తు శాఖ తీరుపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.


-న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలో ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో 22 వేల బోరు బావులు ఉన్నాయి. లక్షపైగానే విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. స్తంభాలు ఒరిగినా, విద్యుత్తు స్తంభం దెబ్బతిన్నా, విరిగినా వాటిని అధికారులు మార్పు చేయాల్సి ఉంది. విరిగిన స్తంభాలను అసలు పట్టించుకున్న దాఖలాలు లేవు. స్తంభం మార్చాలంటే రూ.10 వేల వరకు రైతుల వద్ద నుంచి మాముళ్లు తీసుకొని పనులు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 10వేలకు పైగానే స్తంభాలు విరిగిపోయాయి. వీటిపై ఎలాంటి స్పందన లేదు.

నిబంధనలు ఇవి

✦ విద్యుత్తు స్తంభాన్ని నాలుగు అడుగుల మేరకు లోతు తీసి పాతాలి.


✦ తీగలకు కనీసం 50 మీటర్లు దూరంలో స్తంభాన్ని నాటాలి.



కౌతాళం మండలం ఉరుకుంద పొలాల్లో నేలకు ఒరిగిన విద్యుత్తు స్తంభం.

✦ ఆయా పనులను ఉచితంగా పూర్తి చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

✦ కౌతాళం మండలం ఉరుకుంద పొలాల్లో నేలకు విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. గాలులు వీస్తే కిందకు పడి తీగలు తెగపోయే ప్రమాదం ఉంది. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. స్తంభాన్ని మార్చేందుకు రూ.2వేలు లంచం అడుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.



తిమ్మాపురం వెంకటేశ్వర్లు పొలంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభం

✦ గుడేకల్లు ఎల్లప్ప పొలంలో విద్యుత్తు నియంత్రికకు ఆసరాగా వేసిన స్తంభాలు కిందకు వాలాయి. వాస్తవంగా స్తంభాన్ని పూడ్చేటప్పుడు నాలుగు అడుగుల లోతు తీసిన తర్వాత సిమెంట్, కంకరతో బెడ్డు కాంక్రీట్ వేయాల్సి ఉంది. అలా చేయకపోవడంతో స్తంభాలు రెండు కిందకి వాలిపోయాయి. విద్యుత్తు తీగలపైనే నియంత్రిక ఆధార పడి ఉంది.

✦ మంత్రాలయం రహదారిలో విద్యుత్తు స్తంభాలు వాలి దర్శనమిస్తున్నాయి. స్తంభాలను ఎక్కువలోతు పాతకపోవడంతో అవి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.

✦ తిమ్మాపురం వెంకటేశ్వర్లు పొలంలో మూడు నెలల కిందట స్తంభాలు వేశారు. రెండు అడుగులపైనే పూడ్చారు. పార్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అధికారులు మామ్ముళ్లు ఇస్తేనే స్తంభాలు మార్చారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ స్తంభం, ఇతరత్రా చేయాలన్నా రూ.500 రైతుల వద్ద నుంచి తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం


– వీరేష్, ఏడీఈ, విద్యుత్తు శాఖ

కొత్త స్తంభాలు వచ్చిన వెంటనే మారుస్తాం. రైతులు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎవరైనా డబ్బులు డిమాండు చేస్తే మా దృష్టికి తీసుకురండి. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను గుర్తించి ఆ ప్రదేశాల్లో త్వరలోనే కొత్త వాటిని వేసేందుకు చర్యలు తీసుకుంటాం.

వాస్తవాలివిగో..?

వెంకటాపురం పొలాల్లో సుమారు ఏడు విద్యుత్తు స్తంభాలు పెచ్చులూడిపోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటిని మార్చడానికి సిబ్బంది రూ.500 పైగానే డిమాండు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

✦ కొత్త గొల్లలదొడ్డి, వగరూరు, జాలవాడి, కంభళదిన్నె, తిమ్మాపురం, వగరూరు, పెసెలదిన్నె, దైవందిన్నె, గ్రామాల సమీపంలో స్తంభాల పరిస్థితి దారుణంగా ఉంది. ఎమ్మిగనూరు, గోనెగండ్ల, బనవాసి పారం, మల్కాపురం, పల్లెపాడు, చింతకుంట, బసలదొడ్డి, బసాపురం, కోటేకల్లు, దేవిబెట్ట గ్రామాల సమీపంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి.



గుడేకల్లు పొలాల్లో ఒరిగిన స్తంభాలు




మంత్రాలయం సమీపంలో ఒరిగిన విద్యుత్తు స్తంభాలు

మ్యాన్‌హోల్‌కు పైకప్పు ఏర్పాటు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న మ్యాన్‌హోల్‌కు మూత లేక ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతుండేవారు. ఈ సమస్యపై డిసెంబర్ 29 (2017)న మృత్యు.. కుహరం అనే శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సోమవారం మ్యాన్‌హోల్ మరమ్మతు పనులను చేపట్టి మూతను అమర్చారు. దీంతో సమస్య పరిష్కారమైంది. ఈ సందర్భంగా పురపాలక కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, డీఈ వెంకటేశ్వర్లుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



గాంధీనగర్‌లో మ్యాన్‌హోల్‌కు మూతలేని దృశ్యం (దాచిన చిత్రం)



గాంధీనగర్‌లో మ్యాన్‌హోల్‌కు ఏర్పాటు చేసిన మూత

శ్రీమఠంలో నేటి పూజలు

మంత్రాలయం, న్యూస్‌టుడే : పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం వేకువజాము నుంచే ప్రహ్లాదరాయల పాదపూజ, కనకాభిషేకం, మూలబృందావనానికి పంచామృతాభిషేకం, కనకకవచ సమర్పణ, అలంకరణ, బంగారు పల్లకోత్సవం, అర్చన సహిత హస్తోదకం సేవలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 4.30 గంటల నుంచి 8గంటలలోపు పూజలు పూర్తిచేస్తారు. సాయంత్రం ప్రాకారంలో కొయ్య, వెండి, బంగారు రథాల ఊరేగింపు, ఊంజల్‌సేవ జరపనున్నారు.

దర్శన వేళలు: తెల్లవారుజామున 4.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనం చేసుకోవచ్చు.

అన్నపూర్ణభోజనశాల: ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు. సాయంత్రం 7.30గంటల నుంచి 9గంటల వరకు.

వసతి గృహాల సమాచారం: డీవీజీ(దీరేంద్ర), వ్యాస మందిరం, పంచముఖిదర్శన్, సర్వజ్ఞమందిరం, సుజయీంద్ర విశ్రాంతిభవన్, విజయ్‌విఠల్ మందిరం, వీవీజీ(వందగదులు), సుయతీంద్ర విశ్రాంతి నిలయం(200 గదులు). సీఆర్వో(ముఖ్య కార్యాలయం) ఫోన్ నంబరు: కోడ్ 08512-279 659, 279 495, ఎస్‌వీజీ: 85006 88990, బృందావన్‌గార్డెన్: 85006 88996, అంతర్జాలంలో ఎస్ఆర్ఎస్‌మఠ్.ఓఆర్‌జీ(వెబ్‌సైట్)లో గదులు నమోదుచేసుకోవచ్చు. 50గదులు అందుబాటులో ఉన్నాయి.

శ్రీమఠం మేనేజర్ కార్యాలయం: 279 888, సెల్ 94400 77284, పీఆర్వో(పూజా సమాచారం కోసం) కార్యాలయం: 279 700.

రవాణ సమాచారం: మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ విచారణ కేంద్రం: 279 477, తుంగభద్ర రైల్వేస్టేషన్(మంత్రాలయం రోడ్) విచారణ కేంద్రం: 259 930, మంత్రాలయం పోలీసు స్టేషన్ : 279 433.

విద్యాభివృద్ధికి చేయూత అందించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి చేయూత అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకురావాలని రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. సోమవారం మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న మైదానాన్ని శుభ్రపరిచేందుకు పూనుకున్నారు. మైదానంలో ఉన్న అపరిశుభ్రత, గుంతలను పరిశీలించి పోలీసులు సహకారంతో పనులు చేయించారు. పాఠశాల ఆవరణలో ఉన్న ముళ్లపొదలను పొక్లెయిన్‌తో శుభ్రం చేయించి బండరాళ్లను దూర ప్రాంతాలకు తరలించారు. అనంతరం ఐజీ మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని పేర్కొన్నారు. అసౌకర్యాలను సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామన్నారు. ప్రతి పనికి ఇతరులపై ఆధారపడకుండా అందరం కలిసి చేయూత అందిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డీఎస్పీ ప్రసాద్, పురపాలక కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు కొండయ్యచౌదరి, సీఐ ప్రసాద్, ఎస్సై హరిప్రసాద్, వేణుగోపాల్, జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని రజీయా బేగం తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఐజీ మహమ్మద్ ఇక్బాల్

శ్రీమఠంలో భక్తుల రద్దీ

మంత్రాలయం, న్యూస్‌టుడే : పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠానికి నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు చేసి గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి దర్శనార్థం తమిళనాడు మంత్రి రాధాకృష్ణన్, మాజీ మంత్రి చిన్నయ్య, కన్నడ ప్రముఖ నటుడు జగ్గేశ్ వేర్వేరు సమయాల్లో మఠానికి వచ్చారు. వీరికి శ్రీమఠం పీఆర్‌ఓ ఐపీ నరసింహమూర్తి స్వాగతం పలికారు. వీరిని పీఠాధిపతి ఫలమంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



అలంకరణలో స్వామి బృందావనం



దర్శనానికి వచ్చిన తమిళనాడు మంత్రి రాధాకృష్ణన్

కోడుమూరు

నేడు కొండపేటలో వ్యాయామ చికిత్స శిబిరం

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని కొండపేట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వ్యాయామ చికిత్స అందిస్తున్నట్లు ఎంఈవో అనంతయ్య తెలిపారు. సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఈ కార్యక్రమంలో 14ఏళ్ల లోపు దివ్యాంగులకు చికిత్స అందిస్తామని ఫిజియోథెరపిస్టు అనురాధ తెలిపారు.

వినతుల స్వీకరణ.. అర్హులకు సాంత్వన

కోడుమూరు బృందం, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేసేందుకు 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమం పల్లెల్లో నేటి నుంచి ప్రారంభం కానుంది. కోడుమూరు నియోజకవర్గంలోని సి.బెళగల్, గూడూరు, కర్నూలు, కోడుమూరు మండలాల్లోని పలు గ్రామాల్లో ఎంపిక చేసిన వేదికలపై అధికారులు ప్రజల వినతులను స్వీకరించి అంతర్జాలంలో నమోదు చేస్తారు. గతంలో నమోదు చేసుకున్న వారిలో అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పదిరోజులపాటు సాగేలా పది ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తొలి రోజున సాంఘిక సంక్షేమం, రెండో రోజున ఆరోగ్యం, పౌష్టికాహారం, మూడో రోజున స్వచ్ఛాంధ్ర, వ్యక్తిగత మరుగుదొడ్లు, నాల్గవ రోజున విద్య, ఐదో రోజున గ్రామంలో మౌలిక సదుపాయాలు, ఆరో రోజున సహజ వనరులు, నీటి బడ్జెట్, ఏడో రోజున ఉద్యానవనం, పశు పోషణ, చేపల పెంపకం, ఎనిమిదో రోజున సుపరిపాలన, తొమ్మిదో రోజున గ్రామాభివృద్ధి ప్రణాళిక, విజన్ 2029, 2050, పదో రోజున సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రదానం నిర్వహించనున్నారు.

ముఖ్యమంత్రి ప్రజలతో మమేకం

జన్మభూమి కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ ప్రజలతో మమేకం కానున్నారు. ఎంపిక చేసిన అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. మనటీవీ ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు ప్రజలకు చేరువ చేయ నున్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వెల్లడించనున్నారు. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరిస్తారు.

గ్రామీణ క్రీడల పోటీలు

జన్మభూమిలో గ్రామీణ క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జన్మభూమి జరిగే ప్రాంతాల్లో కబడ్డీ, ఖోఖో వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు బహుమతులు అందిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. నృత్యం, గీతాలాపన చేపట్టనున్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎంపిక చేసిన అంశాలపై రాసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తారు.



జన్మభూమి సందేశం

పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీ

జన్మభూమి కార్యక్రమంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తారు. నియోజకవర్గానికి రెండువేల పింఛన్లు మంజూరయ్యాయి. వాటిని ఆయా మండలాలకు కేటాయించారు. రెవెన్యూశాఖ పరిధిలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, ఆపద్బంధు పథకం ద్వారా లబ్ధిదారులకు నిధులు పంపిణీ చేయనున్నారు. కోడుమూరు మండలంలోని ఆమడగుండ్ల పంచాయతీ కార్యాలయంలో కర్నూలు మండలంలోని దేవమడ కమ్యూనిటీ భవనంలోనూ, గొందిపర్ల పంచాయతీ కార్యాలయంలోనూ, సి.బెళగల్ మండలలోని కొత్తకోట గ్రామంలోనూ, గూడూరులోని 1, 2వ వార్డుల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్, శాసన మండలి సభ్యులు కె.ఇ.ప్రభాకర్, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే ఎం.మణిగాంధీ, ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి వస్తున్నట్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ తెలిపారు. వినతులు స్వీకరించి అర్హులైన వారి వివరాలు అంతర్జాలంలో నమోదు చేస్తామని పేర్కొన్నారు.


రాజవీధి ప్రాథమిక పాఠశాలలో రహదారి దుస్థితి

కంకర వేశారు.. మరమ్మతు మరిచారు

గూడూరు, న్యూస్‌టుడే: రహదారి బాగు చేస్తామని చెప్పిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. పనులు దక్కించుకున్న వారు 45 రోజుల కిందట అక్కడ కంకర అడ్డంగా పరచి వదిలేశారు. దీంతో నడవడానికే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. పట్టణంలోని రాజవీధి ప్రాథమిక పాఠశాలలలో సీసీ రహదారి వేయాలని స్థానిక నాయకులు కంకర వేశారు. 45రోజులైనా పనులు చేయక పోవడంతో చెప్పులు లేకుండా నడిస్తే కాళ్లకు రాళ్లు గుచ్చుకుంటున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. వెంటనే పనులు చేయించాలని వారు కోరుతున్నారు. ఏఈ పవన్‌కుమార్‌రెడ్డి వివరణ కోరగా గుత్తేదారుకు చెప్పి పనులు చేయిస్తామని చెప్పారు.


పింఛన్లు పంపిణీ చేస్తున్న నగరపంచాయతీ సిబ్బంది

పింఛన్ల పంపిణీ నామమాత్రం

గూడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ నామమాత్రంగా సాగుతోంది. పింఛను దారులకు ఆయా వార్డుల్లో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పంపిణీ చేస్తారని చెప్పడంతో పలువురు వెనుదిరిగారు. కార్యాలయం వదలి వెళ్లని వారికి మధ్యాహ్నం నుంచి జూనియర్ సహాయకులు సుబ్బరాయుడు, రంజిత్ పంపిణీ చేశారు. ఆయా గ్రామాలోన్లూ పంపిణీ నామమాత్రంగా జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు.

కూరగాయల ధరలు

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: (కిలో రూ.లలో) టమోట 10, ఉల్లి 40, ఆలు 30, వంకాయలు 25, కాకర 40, బెండకాయలు 40, చిక్కుడు 50, ముల్లంగిగడ్డ 40, చౌళెకాయలు 50, బీరకాయలు 30, బీట్‌రూట్ 30, క్యారెట్ 50, క్యాబేజి 40, మునక్కాయలు 180, కాలీఫ్లవర్ 40, పచ్చిమిర్చి 40, క్యాప్సికం 50, దోసకాయలు 50, దొండకాయలు 40, అల్లం 60, బీన్సు 40, నిమ్మకాయలు(డజను) 24.

మాంసం ధరలు (కిలో రూ.లలో): పొట్టేలు 440, కోడి 160, చేపలు 130, కోడి గుడ్లు(డజను) 72.

నేడు మండలాల్లో ఉచిత వైద్య సేవలు

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కోడుమూరు మండలం వెంకటగిరి, ముడుములగుర్తి గ్రామాలలో మంగళవారం చంద్రన్న సంచార చికిత్స ఉచిత వైద్యసేవలు అందించనున్నట్లు వైద్యాధికారి వినోద్ కుమార్ తెలిపారు. గర్భిణులు, సాధారణ రోగుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గూడూరు మండలం వై.ఖానాపురంలో చంద్రన్న సంచార చికిత్స శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారిణి రాధమ్మ పేర్కొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం

చనుగొండ్ల(కోడుమూరు గ్రామీణ), న్యూస్‌టుడే: గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వాలని వైద్యాధికారిణి రాధమ్మ సూచించారు. నియోజకవర్గ పరిధిలోని చనుగొండ్లలో సోమవారం చంద్రన్న సంచార చికిత్స ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రక్తపోటు, మధు మేహ వ్యాధి, ఆస్తమా, సాధారణ రోగులకు, గర్భిణులకు వైద్యాధికారిణి ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఫార్మాసిస్టు లేకపోవడంతో మందులు ఇచ్చేందుకు ఇబ్బందిపడ్డారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పద్మావతి, చంద్రహాసన్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్బీఐ సేవా కేంద్రం ప్రారంభం

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమీపంలో ఎమ్మిగనూరు రహదారి వైపున భారతీయ స్టేట్ బ్యాంకు ఖాతాదారుల సేవా కేంద్రాన్ని బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. మేనేజర్ మాట్లాడుతూ కోడుమూరు పట్టణంలో ఎక్కువ మంది ప్రజలకు దగ్గరలోనే బ్యాంకు సేవలందించే ఉద్దేశ్యంతో ఈ కేంద్రం ప్రారంభించినట్లు చెప్పారు. పొదుపు మహిళలకు రుణాలు, వినియోగదారులు డబ్బులు వేయడం, తీసుకోవడం మొదలగు సేవలను కేంద్రం అందిస్తోందన్నారు. కోడుమూరు ఎస్‌బీఐ కర్నూలు రహదారి వైపున దూరంగా ఉండడంతో కొత్తబస్టాండు, శ్రీవెంకటేశ్వర నగర్, కొండపేట తదితర వీధులకు, గ్రామాలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ కేంద్రం ఏర్పాటుచేశామని వివరించారు. ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వహకుడు శివరాముడు, ప్రసాద్, వ్యాపారులు పాల్గొన్నారు.


రిబ్బన్ కట్ చేస్తున్న మేనేజర్

పంటలు ఎండుతున్నాయ్.. సాగునీరివ్వండి

కోడుమూరు, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువ కాలువ కింద కోడుమూరు సబ్ డివిజన్ పరిధిలో వేసిన పంటలు ఎండుతున్నాయని, సాగునీరు విడుదల చేయాలని కోడుమూరు సెక్షన్ కార్యాలయ అధికారి రామేశ్వరరెడ్డిని రైతులు నిలదీశారు. గుండ్రేవుల డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని 9ఎల్, 11ఎల్ కాల్వల కింద గూడూరు, పొన్నకల్ గ్రామాల్లో పంటలు సాగు చేసిన రైతులు టి.శ్రీనివాసులు, పరమేశ్వరగౌడ్ తదితరులు సోమవారం సెక్షన్ కార్యాలయంలో ఆయనను కలిసి తమ బాధలు విన్నవించారు. కాల్వ పరిధిలోని ఆయకట్టు భూములకు సాగునీరు ఎందుకు రావడం లేదని నిలదీశారు. వేరుసెనగ, మిరప, ఉల్లి, పత్తి పంటలు ఎండుతున్నాయని, అధికారులు, రాజకీయ నేతల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. కాల్వలకు నీటి సరఫరా చేసి పంటలు కాపాడాలని కోరారు. అధికారులకు సమస్య విన్నవించి పరిష్కరిస్తామని రామేశ్వర రెడ్డి తెలిపారు.


పనుల పరిశీలకులతో మాట్లాడుతున్న రైతులు

బీఎస్సెన్నెల్ సేవలపై అవగాహన

కోడుమూరు, న్యూస్‌టుడే: నూతన ఏడాది సందర్భంగా బీఎస్సెన్నెల్ సేవలపై సిబ్బంది అవగాహన కల్పించారు. కోడుమూరు పట్టణంలో పారిశ్రామికవేత్త వై.వెంకటేశ్వర రెడ్డి, సర్పంచి సి.బి.లత ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ అవగాహన కల్పించారు. రాఘవేంద్ర, రామగోవింద్, సిబ్బంది పాల్గొన్నారు.


బీఎస్సెన్నెల్ సేవలపై ప్రచారం చేస్తున్న సిబ్బంది

కోడుమూరు

రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి

హుసేనాపురం(ఓర్వకల్లు): మండలంలోని హుసేనాపురం వద్ద రహదారి ప్రమాదంలో రహంతుల్లా(42) అనే వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం కర్నూలు నుంచి ద్విచక్ర వాహనంపై రహంతుల్లా భార్య ఇద్దరు కుమార్తెలతో నంద్యాలకు వస్తున్నారు. హుసేనాపురం వద్ద వెనుక నుంచి లారీ ఢీ కొంది. ప్రమాదంలో రహం తుల్లా అక్కడికక్కడే మృతిచెందగా భార్య, ఇద్దరు కుమార్తెలకు తీవ్రగాయాలయ్యాయి.

వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని పెసరవాయి సమీపంలో సోమవారం ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డారు. గ్రామంలోని మోహన్‌రెడ్డి తన కుమార్తె అనురాధతో కలిసి ద్విచక్ర వాహనంలో కర్నూలుకు బయలుదేరారు. అదే గ్రామానికే చెందిన మౌలాలి గ్రామానికి వస్తున్నారు. పెసరవాయి సమీపంలో ఇరు వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు.



ఎమ్మెల్యే మణిగాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న గూడూరు తెదేపా నాయకులు, కార్యకర్తలు



కోడుమూరు ఎంపీడీవో కార్యాలయంలో కేక కట్ చేస్తున్న ఎంపీడీవో ఆదెయ్య



మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న గూడూరు నాయకులు

కొత్త ఆశలతో సంబరాలు

నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం అర్ధరాత్రి 2017కు వీడ్కోలు పలుకుతూ 2018 కు ఆహ్వానం పలుకుతూ వేడుకలు ఉత్సాహంతో జరుపుకొన్నారు. కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు, కోడుమూరు, కర్నూలు, సి.బెళగల్ మండలాల్లో యువకులు ఉత్సాహంగా అర్ధరాత్రి దాటేంతవరకు కేరింతలు కొట్టారు. వీధుల్లో తిరుగుతూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సోమవారం ఉదయం చర్చిల్లో పాస్టర్ల సమక్షంలో క్రైస్తవులు ప్రత్యేక గీతాలాపానలతో ప్రార్థనలు చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఫాదర్‌లు క్రీస్తు బోధనలను వినిపించారు. పిల్లలకు, యువకులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. నాయకుల ఇళ్ల వద్ద కార్యకర్తల కోలాహలం కనిపించింది. పూలు, పండ్ల దుకాణాలు సందడిగా కనిపించాయి. కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ, మాజీ ఎంపీ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ రాజవర్ధన్‌రెడ్డి తదితరులను స్థానిక నాయకులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- న్యూస్‌టుడే, కోడుమూరు బృందం



కోడుమూరు సీపీఎం కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీపీ నాగిరెడ్డి



గూడూరులో ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి ఇలా..



కర్నూలు ఎంపీపీ రాజవర్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గూడూరు మండల తెదేపా కార్యకర్తలు



ఎమ్పీడీవో,పర్యవేక్షణాధికారికి పూలమాలలతో శుభాకాంక్షలు తెలుపుతున్న మునుగాల గ్రామస్థులు



కేక్ కోస్తున్న ఛైర్‌పర్సన్ బి.ఇందిరసుభాషిణి, కమిషనర్ తదితరులు



యూటీఎఫ్ కాలమానాన్ని విడుదల చేస్తున్న మండల విద్యాధికారి మౌలాలి, యూటీఎఫ్ నాయకులు



ఎఫ్ఏసీ ఉప జనరల్ మేనేజర్ ఆనంద్‌కుమార్‌ను కలిసిన సిబ్బంది



డివైడింగ్ డ్యాం వద్ద ప్రవహిస్తున్న సాగునీరు

75క్యూసెక్కుల నీరు విడుదల

గూడూరు, న్యూస్‌టుడే: కోడుమూరు సబ్‌డివిజన్‌లోని ఆయకట్టు కింద సాగైన ఆరుతడి పంటలకు సాగునీరందించేందుకు దిగువ కాల్వ నుంచి 75క్యూసెక్కుల నీటిని విడు9దల చేసినట్లు పర్యవేక్షకుడు రామేశ్వరరెడ్డి తెలిపారు. ఇప్పటికే సబ్ డివిజన్‌లోని 7ఎల్, 8ఎల్, 9ఎల్, 11ఎల్ డిస్ట్రిబ్యూటరీలకు నీరు విడుదల చేశామని, అక్కడ పంటలు తడిచిన అనంతరం బ్రాహ్మణదొడ్డి, బుడుగలవాని చెరువులు, సి.బెళగల్ మండలంలోని చెక్‌డ్యాం, కుంటలకు నీరు వదులుతామని పేర్కొన్నారు. గోనెగండ్ల సరిహద్దు వద్ద వస్తున్న 200 క్యూసెక్కుల నీటిలో కోడుమూరు సబ్‌డివిజన్‌కు విడుదల చేసిన నీటిని మినహాయించి జీడీపీలోకి వదులుతున్నట్లు పేర్కొన్నారు.

మరమ్మతుచేసినా తిరిగి పగుళ్లు

కొత్తకోట సమీపాన పగుళ్లిచ్చిన మునుగాల ఎత్తిపోతల పథకం గొట్టాలను ఐదు రోజుల కిందట మరమ్మతులు చేసి సోమవారం పరిశీలించారు. మోటారు ఆన్‌చేసి నీరు విడుదల చేయగా మల్లాపురం, కొత్తకోట మధ్య గొట్టాలు పగుళ్లిచ్చినట్లు గుడిపాడు రైతు లక్ష్మీరెడ్డి తెలిపారు. కలెక్టర్ మంజూరు చేసిన రూ.5లక్షలతో రెండు నెలలకు పనులు పూర్తి చేసిన అధికారులు గొట్టాలను మరమ్మతు చేయడానికి ఎంత సమయం తీసుకుంటారో తెలీదని పేర్కొన్నారు. ఈ ఏడాది మునుగాల ఎత్తిపోతల పథకం గొట్టాల మరమ్మతుల కారణంగా నీరివ్వలేదన్నారు.



కాల్వలో నీటి ఉద్ధృతి

దస్తగిరి ఉరుసు ప్రారంభం

గూడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పడఖాన వీధి దస్తగిరి స్వామి(హజరత్ మాబు సుబహాని) దర్గాలో ఉరుసు సోమవారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా సోమవారం రాత్రి గంధోత్సవం జరిపారు. దర్గా నుంచి పట్టణంలోని మిగిలిన దర్గాలకు జెండాలతో ఊరేగించి ఫాతేహా ఇచ్చారు. మంగళవారం ఉరుసు, బుధవారం కిస్తీ(జియారత్) ఉత్సవాలు జరిగాయన్నారు.



జెండాలకు ఫాతేహా చేస్తున్న భక్తులు



విభిన్న ప్రతిభావంతుల నృత్యం

5 నుంచి దివ్యాంగులకు క్రికెట్ పోటీలు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : స్థానిక జ్యోతి మాల్ కేంద్రం ఆవరణలో మేక్ దెం స్మైల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విభిన్న ప్రతిభావంతులకు నృత్య పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు వరుణ్ అనంత మాట్లాడుతూ దివ్యాంగుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈనెల 5, 6, 7 తేదీల్లో దివ్యాంగులకు క్రికెట్ పోటీలను జరుపుతున్నట్లు వివరించారు. ఈ క్రికెట్ పోటీలకు ఇండస్ పాఠశాల వేదిక కానుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు సైతం ఇక్కడే జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, మహేష్, నగరంలోని శ్రీకాంత్, రామాంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల నృత్యాలను చూసేందుకు వచ్చిన జనం

బాధ్యతల అప్పగింత

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అతిథిగృహం సూపరింటెండెంటుగా పనిచేస్తున్న ఉప తహసీల్దారు రామన్న ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ క్రమంలో కర్నూలు మండలంలో ఉప తహసీల్దారుగా పనిచేస్తున్న విద్యాసాగర్‌ను ప్రభుత్వ అతిథిగృహ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కర్నూలు

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి



తైక్వాండోలో సాధన చేస్తున్న చిన్నారులు

సంకల్పం దృఢంగా ఉంటే.. ఏదైనా సాధించాలన్న లక్ష్యం ఉంటే.. విజయం తనంతట వరిస్తుంది. పతకాలు దాసోహమంటాయి. దీనిని నిజం చేసి చూపుతున్నారు. నగరానికి చెందిన షంగున్ ఫజాన్. పతకాల కోసం నిత్యం సాధన చేయడంతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు తీసుకొంటూ ముందుకెళుతున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తోటి క్రీడాకారిణులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

న్యూస్‌టుడే-కర్నూలు క్రీడలు

పంచ్ కొట్టి.. పతకం పట్టి

- **తైక్వాండోలో రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ**
- **జాతీయస్థాయి క్రీడల్లోనూ రాణింపు**
- **సత్తా చాటుతున్న షంగున్‌ఫజాన్**

కర్నూలు నగరానికి చెందిన షంగున్ ఫజాన్ నగరంలో 8వ తరగతి చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు షనావాజ్‌భాను, సర్తాజ్ అహ్మద్. వీరిది మధ్యతరగతి కుటుంబం. చిన్నప్పటి నుంచి ఫజాన్‌కు క్రీడా పోటీల్లో పాల్గొనడమంటే ఎంతో ఇష్టం. అలా నిరంతరం సాధన చేయడం ప్రారంభించారు. క్రీడా శిక్షకులు ప్రత్యేకంగా లేకపోయినా ఏమాత్రం వెనకంజ వేయలేదు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అడుగు ముందుకు వేయడం మొదలుపెట్టారు. మొక్కవోని దీక్షతో తైక్వాండోపై దృష్టి పెట్టారు.

నిరంతరం సాధన: మొదటినుంచి క్రీడలపై ఆసక్తి ఉండడంతో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు సైతం వెన్నుదన్నుగా నిలిచారు. అక్కడినుంచి క్రీడా పోరాటాన్ని షగున్ ఫజాన్ ప్రారంభించారు. జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని పలు పతకాలు తెచ్చుకున్నారు. ఆమె ప్రతిభను చూసిన అధికారులు సైతం వెన్నుతట్టి ప్రోత్సహించారు. జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించాలన్న లక్ష్యంతో పోటీల్లోకి దిగుతున్నారు. ఏడాదిన్నర పాటు కఠోర సాధన చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. అలా రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సైతం పాల్గొని బంగారు పతకాలను కైవసం చేసుకోవడం విశేషం. మరోవైపు ఏమాత్రం చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు.

- 2017 నంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలోని పుత్తూరులో జరిగిన స్కూల్ గేమ్స్ 63వ రాష్ట్రస్థాయి పోటీల్లో 24 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు.
- 2015-16 శ్రీకాళహస్తిలో జరిగిన స్కూల్ గేమ్స్ 62వ రాష్ట్రస్థాయి పోటీల్లో 22 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.

జాతీయస్థాయి పోటీల్లో..


- 2015-16లో పుణేలో జరిగిన 61 జాతీయస్థాయి అండర్-14 తైక్వాండో పోటీల్లో 20 కేజీల విభాగంలో కాంస్య పతకాన్ని అందుకున్నారు.
- 2016-17లో హైదరాబాద్‌లో జరిగిన 62 జాతీయస్థాయి అండర్-14 తైక్వాండో పోటీల్లో పాల్గొని సత్తా చాటారు.



పతకాలతో షంగున్‌ఫజాన్

- 2017, డిసెంబర్ 21 నుంచి 24వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో జరిగిన స్కూల్‌గేమ్స్ జాతీయస్థాయి పోటీల్లో ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించడం విశేషం.
- ఈ సందర్భంగా క్రీడాకారిణి షంగున్ ఫజాన్ మాట్లాడుతూ తైక్వాండోపై నిరంతరం దృష్టి సారిస్తానని, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

ప్రజలకు తోడుగా.. 'హలో ఈనాడు' వేదికగా..



చరవాణి: 97014 76343

కర్నూలు, న్యూస్‌టుడే: మీ ప్రాంతంలో ఎన్నో సమస్యలు నెలకొని ఉంటాయి. రహదారులు సరిగా లేకపోవడం, కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, వీధిదీపాలు వెలగకపోవడం.. ఇలా ఏ సమస్యనైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు 'ఈనాడు' చర్యలు చేపట్టింది. 'హలో ఈనాడు' కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. అవసరార్థులు తమ పరిధిలోని సమస్యలను పైన పేర్కొన్న చరవాణి సంఖ్యకు తెలపాల్సి ఉంటుంది.

తెలపాల్సిన సమయం : ఉదయం 10.30 నుంచి 12.30 వరకు

పాత నేరగాళ్ల ఘర్షణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని సమస్యాత్మక కాలనీ అయిన శరీననగర్‌లో సోమవారం రాత్రి పాతనేరస్తులైన రెండు వర్గాల ఘర్షణ జరిగింది. మద్యం మత్తులో వీరు ఘర్షణ పడగా అదే కాలనీకి చెందిన రౌడీషీటర్ చిన్న మౌలాలి అలియాస్ గిడ్డా తీవ్రంగా గాయపడగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిడ్డా



మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ హరినాథ్‌రెడ్డి

పకడ్బందీగా జన్మభూమి కార్యక్రమం

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ హరినాథ్‌రెడ్డి అన్నారు. నగరపాలక కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసే వేదికల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ముందు రోజే ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. అవసరార్థుల నుంచి వినతుల పట్ల సానుకూల స్పందన చూపాలని, వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజు ఐదు వేదికల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించేలా సవరించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు రామాంజనేయులు, అదనపు ఉన్నతాధికారి రమణారెడ్డి, ఇంజినీరు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో కష్టాలు

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : నగరంలో అధికారులు అభివృద్ధి పనుల పేరుతో అడ్డగోలుగా పనులు నిర్వహిస్తున్నారు. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో ఆక్రమణల తొలగింపు, విస్తరణ పనుల పేరుతో రెండు రోజుల కిందట దుకాణాల ముందు నిర్మాణాలను తొలగించారు. వాస్తవానికి అభివృద్ధి మార్గంలో వీటిని తొలగించినా వ్యర్థాలను అలాగే దుకాణాలు, రహదారులకు అడ్డంగా వదిలేశారు. ఫలితంగా దుకాణదారులు, వినియోగదారులు, అటువైపు వెళ్లే వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని వారు విన్నవిస్తున్నారు.



రహదారికి అడ్డంగా వదిలేసిన వ్యర్థాలు

నెలవారీ పదోన్నతులు చేపట్టాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యునియన్-2018 దైనందినిని డీఈవో తహెరాసుల్తాన తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వి.కరుణానిధిమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రయోజనాలకు ఉపయోగపడేలా దైనందినిని రూపొందించినట్లు వివరించారు. దీనిని రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల సమక్షంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ తొలగిపోయిన దృష్ట్యా నెలవారీ పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పత్తికొండ జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి రక్షణ కల్పించాలని, మిడుతూరు ఎంఈవో మౌలాలికి సకాలంలో వేతనం అందించేలా చూడాలని కోరారు. విద్యాధికారి కార్యాలయంలో పెండింగ్ దస్త్రాలను వేగవంతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పలు అంశాలపై వారు మాట్లాడారు.



దైనందినిని ఆవిష్కరిస్తు న్న డీఈవో తహెరాసుల్తాన



పోటీల్లో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులు

5 నుంచి దివ్యాంగులకు క్రికెట్ పోటీలు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : నగరంలోని స్థానిక జ్యోతి మాల్ కేంద్రం ఆవరణలో మేక్ దెం స్మైల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విభిన్న ప్రతిభావంతులకు నృత్య పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు వరుణ్ అనంత మాట్లాడుతూ దివ్యాంగుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈనెల 5, 6, 7 తేదీల్లో దివ్యాంగులకు క్రికెట్ పోటీలను జరుపుతున్నట్లు వివరించారు. ఈ క్రికెట్ పోటీలకు ఇండస్ పాఠశాల వేదిక కానుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు సైతం ఇక్కడే జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, మహేష్, శ్రీకాంత్, రామాంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల నృత్యాలను చూసేందుకు వచ్చిన జనం

కర్నూలు

క్రీడా దుస్తుల పంపిణీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కేడీసీసీబీ ఆర్థిక సహకారంతో ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, బ్యాంకు సీఈవో రామాంజనేయులు క్రీడాదుస్తులను సోమవారం పంపిణీ చేశారు. కేడీసీసీబీ బ్యాంకులో 74 మంది వృద్ధ క్రీడాకారులకు బ్యాంకు లోగో ఉన్న వాటిని అందజేశారు. వీరు ఈనెల 5, 6, 7 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్నారు.

ప్రచార సామగ్రి సిద్ధం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని సమాచార పౌరసంబంధాల శాఖ ఇచ్చిన వాల్‌పోస్టర్లు, సీఎం సందేశం తదితర ప్రచార సామగ్రిని కలెక్టరేట్‌లోని సమాచారశాఖ కార్యాలయంలో తీసుకోవాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి వాల్‌పోస్టర్లు, కరపత్రాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

జన్మభూమికి పంచాయతీలు సిద్ధం

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఈనెల 2 నుంచి ప్రారంభం కానుంది. 5వ విడత జన్మభూమి కార్యక్రమం గతంలో కంటే భిన్నంగా నిర్వహించాలంటూ ప్రభుత్వ ఆదేశాలు అమలు చేసేందుకు సిద్ధమైనట్లు డీపీవో పంచాయతీ సోమవారం తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈవోఆర్డీలు, కార్యదర్శులను ఆదేశించామన్నారు. ఎక్కడ జన్మభూమి నిర్వహిస్తారో ఆ పంచాయతీలో బయోమెట్రిక్ ద్వారా ఈ.హాజరు వేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. బయోమెట్రిక్ లేని పంచాయతీల్లో పాఠశాలల్లో ఈ.హాజరు వేయాల్సి ఉంటుందని చెప్పారు. 10 రోజులపాటు నిర్వహించే జన్మభూమిలో ఏడు నక్షత్రాల అంశాలను తెలపాల్సి ఉంటుందని వివరించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. జిల్లాలో ఇద్దరు ఈవోఆర్డీలకు జన్మభూమి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పంచాయతీ అధికారిణి పార్వతి ఆదేశాలు జారీ చేశారు. మద్దికెర ఈవోఆర్డీ వరలక్ష్మిని తుగ్గలి మండలానికి, వెలుగోడు ఈవోఆర్డీ వెంకటరెడ్డిని కొత్తపల్లి మండలానికి బాధ్యతలు అప్పగించారు. 10 రోజులపాటు వీరు అక్కడే విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

కాలమానిని ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఉమామహేశ్వరప్ప, మధుమోహన్, మూర్తి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం-2018 క్యాలెండర్‌ను రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రావు, కార్యదర్శి పి.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఎం.పి.శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రఘుకుమార్, బైరప్ప తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎంపీ టీజీ వెంకటేష్



కృష్ణమోహన్‌ను సత్కరించిన ఏఆర్ అదనపు ఎస్పీ వెంకటేష్ తదితరులు

హోంగార్డు డీఎస్పీ బదిలీ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లా పోలీసు శాఖ హోంగార్డు డీఎస్పీ కృష్ణమోహన్ బదిలీ అయ్యారు. ఆయన్ను రాష్ట్ర పోలీసుశాఖ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణను నియమించి బదిలీ చేసింది. గతంలో ఈయన ఏఆర్ విభాగంలో పనిచేశారు. బదిలీ అయిన డీఎస్పీ కృష్ణమోహన్‌కు సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో హోంగార్డు దళాధిపతి చంద్రమౌళి, ఏఆర్ అదనపు ఎస్పీ వెంకటేష్, హోంగార్డులు సత్కరించి వీడ్కోలు పలికారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే ఎస్బీఐ ధ్యేయమని ఎస్బీఐ డీజీఎం వై.సత్యనారాయణ ప్రసాద్ అన్నారు. కర్నూలు నగరంలో నాలుగు చోట్ల ఎస్బీఐ ఏటీఎం కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. యూకాన్ ప్లాజా, కల్లూరు చెన్నమ్మ కూడలి, ఆరోరానగర్, జర్నలిస్టు కాలనీలో ఏటీఎం కేంద్రాలను ఏర్పాటు చేశారు. డీజీఎం సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ ఖాతాదారుల సౌకర్యార్థం వీటిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రీజినల్ మేనేజరు వై.రమేష్‌కుమార్, ఏటీఎం ఛానల్ మేనేజరు కె.నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉండటమే ధ్యేయం

☛ ఈఏడాది 57,530 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు

☛ అందుబాటులోకి సిద్ధాపురం, పులికనుమ, పులకుర్తి పథకాలు ☛ జలవనరులశాఖ సీఈ నారాయణరెడ్డి

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు నిధుల విడుదలలో ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటోందని, ఈ నేపథ్యంలో ఆయకట్టు రైతులకు మరింత దగ్గర కావాలని జలవనరులశాఖ జిల్లా ముఖ్య ఇంజినీరు (సీఈ) సి.నారాయణరెడ్డి కోరారు. 2018లో జిల్లాలో సాగునీటి వనరులను మరింత అభివృద్ధి చేసి రైతులకు అండగా నిలించేందుకు తమ వంతు కృషి చేయాలని ఇంజినీర్లకు సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన ఇంజినీర్లు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాదిలో కొత్తగా సిద్ధాపురం, పులికనుమ, పులకుర్తి ఎత్తిపోతల పథకాల ద్వారా 57,530 ఎకరాలకు అదనంగా సాగునీరు ఇస్తామన్నారు. ఇప్పటికే వెలుగోడు జలాశయానికి అనుబంధంగా సిద్ధాపురం పథకం ప్రారంభానికి సిద్ధంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని ప్రారంభిస్తారని చెప్పారు. వీటితోపాటు ఇతరత్రా జలవనరులను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఇంజినీరు ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. ఈ ఏడాది శ్రీశైలానికి వచ్చిన వరదనీటితో వెలుగోడు జలాశయానికి పూర్తిస్థాయిలో నీటిని నింపడంతోపాటు గోరుకల్లులో 7.500 టీఎంసీలను నిల్వ చేశామన్నారు. జిల్లాలోని అన్ని విభాగాల ఇంజినీర్లు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. జిల్లాలో చిన్ననీటి వనరుల ద్వారా ఆయకట్టును మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీతో పాటు వెలుగోడు, గోరుకల్లు జలాశయాల కింద ఆయకట్టుకు రైతులకు అండగా నిలవాలన్నారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని ఆయన కోరారు. జలవనరులశాఖ సీఈని కలిసి శుభాకాంక్షలు తెలిపినవారిలో కర్నూలు జలమండలి ఎస్ఈ పి.శ్రీరామచంద్రమూర్తి, శ్రీశైలం ఎస్ఈ ఏజీ మల్లికార్జునరెడ్డి, తెలుగుగంగ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈలు జి.విశ్వనాథం, పురుషోత్తంరెడ్డి, ఏఎం భూపాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, జి.శ్రీనివాసులు, డీఈఈ వై.రఘురాంరెడ్డి, ఎఈఈలు ఉన్నారు.



కాలమానిని విడుదల చేస్తున్న సీఈ తదితరులు

● రాయలసీమ నీటిపారుదల ఇంజినీర్ల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండరును సీఈ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి రాఘవేంద్ర, చలం, శేషశయన తదితరులు పాల్గొన్నారు.

● కడప జోన్ క్వాలిటీ కంట్రోల్ సీఈ కె.జలంధర్‌కు జలవనరులశాఖ ఇంజినీర్లు సోమవారం కర్నూలులోని ఆయన నివాసంలో పలువురు అధికారులు, సిబ్బంది కలిసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. సీఈని కలిసిన వారిలో హంద్రీనీవా ఎస్ఈ నాగరాజు, ఈఈలు పాండురంగయ్య, పురుషోత్తం, ఎస్సార్బీసీ ఈఈ విశ్వనాథం, డీఈఈలు తదితరులు ఉన్నారు.

రోగి మృతిపై వివాదం

☛ జరిగిన పొరపాటును వివరించిన వైద్యులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలో చనిపోయిన భీమన్న వ్యక్తికి అదే పేరుతో ఉన్న మరో వ్యక్తికి ఇవ్వాల్సిన వైద్యాన్ని అందించారంటూ ఆందోళన చేయడంతో సోమవారం స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలోని ఐజ మండలం రాజపురం గ్రామానికి చెందిన భీమన్న ఈనెల 24న పెద్దాస్పత్రిలో చేరారు. అతను వెంటిలేటర్‌పై ఉండి కోలుకోలేక సోమవారం మృతి చెందారు. మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు బంధువులు వచ్చారు. ఇది ఎమ్మెల్సీ కేసని, పంచనామా చేయాలని చెప్పడంతో అతని మృతి వివాదమైంది. ఓ ప్రమాదంలో గాయపడి అదే వార్డులో చేరిన భీమప్పకు ఇవ్వాల్సిన చికిత్సను ఇతనికి అందించడంతోనే చనిపోయాడంటూ లక్ష్మి అనే మహిళ ఆస్పత్రి పర్యవేక్షకులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించగా భీమన్నకు ఈనెల 24 నుంచి న్యూరోవిభాగంలో వెంటిలేటర్‌పై వైద్యులు చికిత్స అందించినట్లు కేషీట్‌లో ఉంది. అతను కోమాలో ఉండడం.. ఎంఆర్ఐ తీసేందుకు సైతం వీలుకాకుండా పోయింది. చివరికి పరిస్థితి విషమించి ప్రాణాలు వదిలారు. చనిపోయిన వ్యక్తి కేషీట్‌ను మార్చ్యూరీకి పంపే సమయంలో పొరపాటున అత్యవసర విభాగంలో చేరిన భీమప్పకు సంబంధించిన ఓపీని ఇతని కేషీట్‌కు పిన్ చేయడంతో వివాదమైంది. చివరికి ఆసుపత్రి పర్యవేక్షకులు, చనిపోయిన వ్యక్తికి చికిత్స చేసిన వైద్యుడు పూర్తి వివరాలను రోగి బంధువులకు వివరించి మృతదేహాన్ని అప్పజెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

ఫలించిన పోలీసుల చర్యలు

☛ అల్లర్లు జరగకుండా అడ్డుకట్ట

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం నేపథ్యంలో డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి సంబరాలను పురస్కరించుకొని జిల్లా పోలీసుశాఖ తీసుకున్న చర్యలకు మంచి ఫలితం దక్కింది. గతంలో ఏటా డిసెంబర్ 31వ తేదీ ప్రజలను ఇబ్బంది పెట్టేలా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి అల్లరి చేయటం, బైకుల షికార్లు విచిత్ర విన్యాసాలు చేయటం.. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, ఉద్రిక్తత ఘటనలు జరిగేవి. హత్యలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి. ఈసారి ఎస్పీ గోపీనాథ్‌జట్టి ముందస్తు చర్యలు చేపట్టడం, హెచ్చరికలు జారీ చేయటం, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం, వాహనాల తనిఖీలు, యువకులకు మంత్రణం చేయటంతో ఈసారి డిసెంబర్ 31వ తేదీ ఎలాంటి ఘటనలు జరగలేదు. జిల్లా కేంద్రంలో ప్రతిసారి పదుల సంఖ్యలో గాయాలపాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరేవారు. ఆసుపత్రిలో అల్లకల్లోల వాతావరణం నెలకొనేది. ఈసారి ఇద్దరు ముగ్గురు మాత్రమే స్వల్పంగా గాయపడ్డారు. అర్ధరాత్రి దాటిన తర్వాత 1 గంట వరకు మద్యం విక్రయాలు జరిగినా అల్లర్లు, బైకు షికార్లు గతంలో కంటే చాలావరకు అదుపులోకి వచ్చింది. పోలీసుల పనితీరును కర్నూలు ప్రజలు అభినందించారు.

మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో హిందూ, ముస్లింల మధ్య సఖ్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొన్ని అసాంఘిక శక్తులు ప్రయత్నిస్తున్నాయని కర్నూలు శాసనసభ్యుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. సోదరభావంతో మెలుగుతూ మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న రాష్ట్రానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు కొందరు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం తీవ్రంగా పరిగణిస్తున్నారని, దోషులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. దీనిపై తాము ప్రభుత్వానికి నివేదిస్తామని, ఇలాంటి చర్యలను నిరసిస్తూ ఆందోళన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాలు, మతాల పక్షపాతిగా తెదేపా ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని, ఏ ఒక్కరి మనోభావాలకు భంగం వాటిల్లినా చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.

క్రీడాకారులకు అభినందన

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఒంగోలులో గత నెల 28, 29 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ అథ్లెటిక్స్ పోటీల్లో 800, 1500 మీటర్ల పరుగు పందెంలో నగరానికి చెందిన మనోజ్‌కమార్ బంగారు పతకాలు సాధించి వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. 1500, 400 మీటర్ల పరుగు పందెంలో పి.పవన్ వెండి పతకం, ట్రిపుల్ జంప్‌లో నాలుగో స్థానం సాధించారు. వీరు పతకాలు సాధించడంతో కర్నూలు రాష్ట్రస్థాయి పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథరెడ్డి, సుబ్బరాయుడు, డీఎస్ఏ కోచ్ భూపతిరావు, శేషఫణి తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం

యువకుడిపై దాడి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని మండలం బసాపురానికి చెందిన శివకుమార్ అనే యువకుడిపై అదే గ్రామానికి చెందిన ఈరన్న, జయన్నలతో పాటు మరికొందరు కలిసి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. సైకిల్ విషయంలో దాడికి పాల్పడ్డారన్నారు. కేసు విచారణ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

రెండు ఎద్దుల మృతి

ఆస్పరి, న్యూస్‌టుడే: మండలంలోని కల్లపరి గ్రామానికి చెందిన అన్నదాత రమేష్ పొలం పనులు ముగిసిన అనంతరం రెండు ఎద్దులకు దాహం తీర్చడానికి పక్కనే ఉన్న పొలంలో కుంట వద్దకు వెళ్లారు. ఆ నీటిని తాగాక ఎద్దు మృత్యువాత పడ్డాయి. అంతకుముందు ఆ పొలం రైతు మిరప పంటకు మందు పిచికారీ చేసి ఆ మందు సీసాను కుంట వద్ద వదలి వేయడంతో అది నీటి కుంటలో పడిపోయింది. ఆ నీటిని తాగిన ఎద్దు మృతిచెందాయి. దాదాపు రూ.80 వేల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ నాయకులు గిడ్డయ్య, నాగేంద్రయ్య, విరుపాక్షి కోరారు.

శ్రీమఠంలో నేటి పూజలు

మంత్రాలయం, న్యూస్‌టుడే : పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం వేకువజాము నుంచే ప్రహ్లాదరాయల పాదపూజ, కనకాభిషేకం, మూలబృందావనానికి పంచామృతాభిషేకం, కనకకవచ సమర్పణ, అలంకరణ, బంగారు పల్లకోత్సవం, అర్చన సహిత హస్తోదకం సేవలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 4.30 గంటల నుంచి 8గంటలలోపు పూజలు పూర్తిచేస్తారు. సాయంత్రం ప్రాకారంలో కొయ్య, వెండి, బంగారు రథాల ఊరేగింపు, ఊంజల్‌సేవ జరపనున్నారు.

దర్శన వేళలు: తెల్లవారుజామున 4.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనం చేసుకోవచ్చు.

అన్నపూర్ణభోజనశాల: ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు. సాయంత్రం 7.30గంటల నుంచి 9గంటల వరకు.

వసతి గృహాల సమాచారం: డీవీజీ(దీరేంద్ర), వ్యాస మందిరం, పంచముఖిదర్శన్, సర్వజ్ఞమందిరం, సుజయీంద్ర విశ్రాంతిభవన్, విజయ్‌విఠల్ మందిరం, వీవీజీ(వందగదులు), సుయతీంద్ర విశ్రాంతి నిలయం(200 గదులు). సీఆర్వో(ముఖ్య కార్యాలయం) ఫోన్ నంబరు: కోడ్ 08512-279 659, 279 495, ఎస్‌వీజీ: 85006 88990, బృందావన్‌గార్డెన్: 85006 88996, అంతర్జాలంలో ఎస్ఆర్ఎస్‌మఠ్. ఓఆర్‌జీ(వెబ్‌సైట్)లో గదులు నమోదుచేసుకోవచ్చు. 50గదులు అందుబాటులో ఉన్నాయి.

శ్రీమఠం మేనేజర్ కార్యాలయం: 279 888, సెల్ 94400 77284, పీఆర్వో(పూజా సమాచారం కోసం) కార్యాలయం: 279 700.

రవాణా సమాచారం: మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ విచారణ కేంద్రం: 279 477, తుంగభద్ర రైల్వేస్టేషన్(మంత్రాలయం రోడ్) విచారణ కేంద్రం: 259 930, మంత్రాలయం పోలీసు స్టేషన్ : 279 433, మంత్రాలయం సీఐ చరవాణి: 91211 01151. ఎస్ఐ(మంత్రాలయం) చరవాణి: 91211 01152, మాధవరం ఎస్ఐ చరవాణి: 91211 01153.

ఉచిత బయోమెట్రిక్ సేవలు ప్రారంభం

ఎస్కేడి.కాలనీ(ఆదోని మార్కెట్): పట్టణంలోని ఎన్‌జీఓ కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సరం ప్రారంభం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ప్రసాద్‌రావు కేకు కత్తిరించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు పింఛను అందుకునే క్రమంలో అక్రమాలను నిలువరించాలన్నారు.

లంచాలు మరిగారు..!

- ❑ విద్యుత్తు స్తంభాలు మార్చని అధికారులు
- ❑ ప్రమాదకరంగా ఉన్నా పట్టని వైనం

విద్యుత్తు స్తంభాల మరమ్మతుల విషయంలో అధికారులు అంతులేని నిర్లక్ష్యం చూపుతున్నారు. ప్రతి పనికి లంచం అడిగే పరిస్థితి కన్పిస్తోంది. నెలల తరబడి సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం పరిస్థితి ఈసమస్య తీవ్రంగా ఉంది. పలు మార్లు ఫిర్యాదులు అందుతున్నా.. అతీగతీ లేకుండా పోతోంది. ఈనేపథ్యంలో విద్యుత్తు శాఖ తీరుపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.


-న్యూస్‌టుడే, మంత్రాలయం, ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలో ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో 22 వేల బోరు బావులు ఉన్నాయి. లక్షపైగానే విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. స్తంభాలు ఒరిగినా, విద్యుత్తు స్తంభం దెబ్బతిన్నా, విరిగినా వాటిని అధికారులు మార్పు చేయాల్సి ఉంది. విరిగిన స్తంభాలను అసలు పట్టించుకున్న దాఖలాలు లేవు. స్తంభం మార్చాలంటే రూ.10 వేల వరకు రైతుల వద్ద నుంచి మామూళ్లు తీసుకొని పనులు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 10వేలకు పైగానే స్తంభాలు విరిగిపోయాయి. వీటిపై ఎలాంటి స్పందన లేదు.

నిబంధనలు ఇవి

✦ విద్యుత్తు స్తంభాన్ని నాలుగు అడుగుల మేరకు లోతు తీసి పాతాలి.

✦ తీగలకు కనీసం 50 మీటర్లు దూరంలో స్తంభాన్ని నాటాలి.



గుడేకల్లు పొలాల్లో ఒరిగిన స్తంభాలు




కౌతాళం మండలం ఉరుకుంద పొలాల్లో నేలకు ఒరిగిన విద్యుత్తు స్తంభం.

✦ ఆయా పనులను ఉచితంగా పూర్తి చేయాల్సి ఉంది.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

✦ కౌతాళం మండలం ఉరుకుంద పొలాల్లో నేలకు విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. గాలులు వీస్తే కిందకు పడి తీగలు తెగపోయే ప్రమాదం ఉంది. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. స్తంభాన్ని మార్చేందుకు రూ.2వేలు లంచం అడుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.



తిమ్మాపురం వెంకటేశ్వర్లు పొలంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభం

✦ గుడేకల్లు ఎల్లప్ప పొలంలో విద్యుత్తు నియంత్రికకు ఆసరాగా వేసిన స్తంభాలు కిందకు వాలాయి. వాస్తవంగా స్తంభాన్ని పూడ్చేటప్పుడు నాలుగు అడుగుల లోతు తీసిన తర్వాత సిమెంట్, కంకరతో బెడ్డు కాంక్రీట్ వేయాల్సి ఉంది. అలా చేయకపోవడంతో స్తంభాలు రెండు కిందకి వాలిపోయాయి. విద్యుత్తు తీగలపైనే నియంత్రిక ఆధార పడి ఉంది.



మంత్రాలయం సమీపంలో ఒరిగిన విద్యుత్తు స్తంభాలు

✦ మంత్రాలయం రహదారిలో విద్యుత్తు స్తంభాలు వాలి దర్శనమిస్తున్నాయి. స్తంభాలను ఎక్కువలోతు పాతకపోవడంతో అవి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.

✦ తిమ్మాపురం వెంకటేశ్వర్లు పొలంలో మూడు నెలల కిందట స్తంభాలు వేశారు. రెండు అడుగులపైనే పూడ్చారు. పార్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అధికారులు మామ్ముళ్లు ఇస్తేనే స్తంభాలు మార్చారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ స్తంభం, ఇతరత్రా చేయాలన్నా రూ.500 రైతుల వద్ద నుంచి తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం
– వీరేష్, ఏడీఈ, విద్యుత్తు శాఖ

కొత్త స్తంభాలు వచ్చిన వెంటనే మారుస్తాం. రైతులు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎవరైనా డబ్బులు డిమాండు చేస్తే మా దృష్టికి తీసుకురండి. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను గుర్తించి ఆ ప్రదేశాల్లో త్వరలోనే కొత్త వాటిని వేసేందుకు చర్యలు తీసుకుంటాం.

వాస్తవాలివిగో..?

వెంకటాపురం పొలాల్లో సుమారు ఏడు విద్యుత్తు స్తంభాలు పెచ్చులూడిపోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటిని మార్చడానికి సిబ్బంది రూ.500 పైగానే డిమాండు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

✦ కొత్త గొల్లాలదొడ్డి, వగరూరు, జాలవాడి, కంభళదిన్నె, తిమ్మాపురం, వగరూరు, పెసెలదిన్నె, దైవందిన్నె, గ్రామాల సమీపంలో స్తంభాల పరిస్థితి దారుణంగా ఉంది. ఎమ్మిగనూరు, గోనెగండ్ల, బనవాసి పారం, మల్కాపురం, పల్లెపాడు, చింతకుంట, బసలదొడ్డి, బసాపురం, కోటేకల్లు, దేవిబెట్ట గ్రామాల సమీపంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి.

కొత్త తహసీల్దారుగా శ్రీనివాసరావు


కౌతాళం, న్యూస్‌టుడే : ఎట్టకేలకు నాలుగు నెలల తర్వాత రెగ్యులర్ తహసీల్దారు కౌతాళం మండలానికి వచ్చారు. ఆగస్టు 31న తహసీల్దారు షేక్షావలి పదవీ విరమణ పొందడంతో ఉప తహసీల్దారు మల్లికార్జుననే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త తహసీల్దారుగా శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై కార్యదర్శులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో రైతు సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే జన్మభూమిలో భాగంగా 816 రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.



తహసీల్దారు శ్రీనివాసరావు

శ్రీమఠంలో భక్తుల రద్దీ

మంత్రాలయం, న్యూస్‌టుడే : పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠానికి నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు చేసి గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి దర్శనార్థం తమిళనాడు మంత్రి రాధాకృష్ణన్, మాజీ మంత్రి చిన్నయ్య, కన్నడ ప్రముఖ నటుడు జగ్గేశ్ వేర్వేరు సమయాల్లో మఠానికి వచ్చారు. వీరికి శ్రీమఠం పీఆర్ఓ ఐపీ నరసింహామూర్తి స్వాగతం పలికారు. వీరిని పీఠాధిపతి ఫలమంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



అలంకరణలో స్వామి బృందావనం



దర్శనానికి వచ్చిన తమిళనాడు మంత్రి రాధాకృష్ణన్



వరుసకట్టిన భక్తులు

తెరపై ఈనాడు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మినీశివ: ఎంసీఏ, **శివప్రియ:** ఒక క్షణం, **రాఘవేంద్ర:** 2 కంట్రీస్, **అబ్బాస్:** టెన్, **లక్ష్మణ్** : రాజాదిగ్రేట్ , **శివ:** ప్రాజెక్టు జెడ్(తెలుగు) **మినీశ్రీనివాస :** హలో.., **శ్రీనివాస:** జవాన్..

మంత్రాలయం


మంత్రాలయంలో ఎంపీపీ రాజేశ్వరికి పుష్పాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీఓ, సిబ్బంది


ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


అర్ధరాత్రి కేకును పంచుకుంటున్న యువకులు


పెద్దకడబూరులో కాలమానిని విడుదల చేస్తున్న ఎంపీపీ రఘురాముడు

నూతన ఏడాది.. ఆశల వారధి

మంత్రాలయం, న్యూస్‌టుడే : మంత్రాలయంలో నూతన సంవత్సర సంబరాలను సోమవారం ప్రజలు ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక గ్రామాల్లో వీధి వీధిన, మంత్రాలయం పురవీధుల్లో యువత కేరింతలు కొట్టారు. కేకులను కోసి పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఉదయం దేవాలయాల్లో పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది మొత్తం అన్ని శుభాలే జరగాలని కోరుకున్నారు. మంత్రాలయం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరికి ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, సూపరింటెండెంట్ రాధ, ఈఓఆర్డీ మల్లికార్జున, లక్ష్మీకాంతం, నాగరాజు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యవాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బి.లక్ష్మన్నను వాల్మీకి నాయకులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే : మండలంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రజలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు కేకులు కోసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు ఆదివారం అర్ధరాత్రే కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. అలాగే నూతన సంవత్సరం సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకుల ఇళ్లలో సందడి నెలకొంది. తెదేపా జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి, వైకాపా మండల సీనియర్ నాయకులు హనుమంతరెడ్డి ఇళ్లలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య కేకు కోసి సంబరాలు చేసుకున్నారు.

కౌతాళం గ్రామీణ: మండలంలో నూతన ఏడాది వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. సోమవారం ఉదయమే ఆలయాలు, చర్చిల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. యువకులు కేరింతలు, నృత్యాల నడుమ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. మంత్రాలయం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు తిక్కారెడ్డి, నాయకులు హులిగయ్య, శ్రీనివాసరెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అలాగే తెలుగు యువత జిల్లా నాయకుడు సురేష్‌నాయుడును యువకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


తిక్కారెడ్డి, హులిగయ్య, శ్రీనివాసరెడ్డిలకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు


తెలుగు యువత నాయకుడికి శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన కార్యకర్తలు


కల్లుకుంటలో శుభాకాంక్షలు తెలుపుకొంటున్న చిన్నారులు


కార్యకర్తల మధ్య తెదేపా జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి సంబరాలు


పెద్దకడబూరు: వైకాపా నాయకులకు శుభాకాంక్షలు తెల్పుతున్న కార్యకర్తలు

కొత్త ఏడాది కాలమానిని విడుదల

కౌతాళం, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడకులను పురస్కరించుకొని కౌతాళం మండలంలో బాలయ్య అభిమానుల కోలాహలం నెలకొంది. కొత్త ఏడాది సందర్భంగా అభిమానుల సోమవారం తెదేపా మంత్రాలయం బాధ్యుడు తిక్కారెడ్డిని కలిశారు. ఆయన సమక్షంలో 2018 కాలమానిని విడుదల చేశారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ బాలయ్య అభిమానులు పార్టీకి సహకరించడంతో పాటు సామాజిక సేవల్లో ముందుండటంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండలం బాలయ్య అభిమాన సంఘం నాయకులు రహిమాన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో వేరు వేరు కార్యాలయాల వద్ద నూతన సంవత్సర కాలమానిని సోమవారం ఆవిష్కరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాలవాడి గ్రామానికి చెందిన కురువ సంఘం నాయకులు ఎంపీపీ రఘురాముడు ఆధ్వర్యంలో, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు మండల విద్యాధికారి మెయినుద్దీన్ చేతుల మీదుగా కాలమానిని విడుదల చేయించారు. కార్యక్రమాల్లో నాయకులు రాముడు, నాగరాజు, భీరప్ప, హనుమంతు, లక్ష్మన్న, బాలరాజు, జగన్నాథం, బాలయ్య, ఈరన్న, హనుమన్న, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో విఫలం

కామవరం (కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం మండలాధ్యక్షుడు మల్లయ్య ఆరోపించారు.


జెండావిష్కరణ చేస్తున్న సీపీఎం మండలాధ్యక్షుడు మల్లయ్య

మండలంలోని కామవరం గ్రామంలో సోమవారం సీపీఎం నాయకులు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అలాగే ఉరుకుందలో ప్రత్యేకంగా వేసవి తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో ఆలూరులో జిల్లా మహా సభలు జరుగుతున్నట్లు చెప్పారు. ప్రజలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు లింగన్న, గిరెప్ప, నాగరాజు, భీమయ్య, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణకే సీజనల్ వసతి గృహాలు

చిర్తనకల్(కోసిగి), న్యూస్‌టుడే: గ్రామంలో వలసలు వెళ్లే విద్యార్థులను అరికట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీజనల్ వసతి గృహాలను ఏర్పాటు చేసిందని యువసంకల్పం అధ్యక్షుడు వీరేష్ పేర్కొన్నారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిర్తనకల్ గ్రామంలో సీజనల్ వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ వలసలు వెళ్లే ప్రజలు తమ పిల్లలను స్థానికంగా వదిలి వెళ్లాలన్నారు. విద్యార్థులకు సీజనల్ వసతి గృహంలో ప్రభుత్వం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ సంఘం ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వీరభద్ర, ఆ సంఘం సభ్యులు నాగరాజు, అంజి, అనుమేష్, మధులు ఉన్నారు.



చిర్తనకల్‌లో మాట్లాడుతున్న వీరేష్

నేటి నుంచి నీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: పట్టణంలోని నీలకంఠేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ అధ్యక్షుడు, వంశ పారంపర్య ధర్మకర్త మాచాని నీలకంఠప్ప నాగరాజు తెలిపారు. రాత్రి 9గంటల నుంచి 12గంటల వరకు పుష్ప మహోత్సవం, పార్వతీపరమేశ్వర కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. బ్రహోత్సవాలు ఈ నెల 6 వరకు కొనసాగుతాయి.


కోసిగిలో ఏటీఎం ముందు ఉన్న బాధితులు

ఏటీఎం నుంచి సరైన నగదు రావడం లేదు

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగిలో ఆర్టీసీ బస్టాండులో ఉండే ఏటీఎం నుంచి సరైన నగదు రావడం లేదని స్థానికులు వాపోయారు. సోమవారం వందగల్లు గ్రామానికి చెందిన కృష్ణమూర్తి రూ.4 వేలు డ్రా చేయగా కేవలం రూ.వెయ్యి మాత్రమే వచ్చాయి. పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన షేక్షావలీ రూ.3 వేలు డ్రా చేయగా కేవలం రూ.200 మాత్రమే వచ్చినట్లు తెలిపారు. చరవాణిలలో మాత్రం పూర్తి నగదు డ్రా అయినట్లు సందేశం వస్తోందని వారు తెలిపారు. దీంతో నగదు తీసుకోవాలన్నా ఖాతాదారులు ఆలోచిస్తున్నారు. సంబంధిత వారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎరిగేరి (కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని ఎరిగేరి గ్రామానికి చెందిన పూర్ణిమ, వీరేషప్ప దంపతులు చిన్న సమస్యలకు గొడవపడి ఒంటికి నిప్పు అంటించుకున్నారు. తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వీరేషప్పను కర్నూలుకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారని కౌతాళం ఎస్సై సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


మృతిచెందిన వీరేషప్ప

నందికొట్కూరు

ఆందోళనలో అధికారులు

పగిద్యాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాల వర్తిపు విషయంలో బైరెడ్డి, మాండ్ర వర్గీయులతో మండల స్థాయి అధికారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఈ నెల 2 నుంచి జరిగే జన్మభూమి-మా ఊరు సాఫీగా జరుగుతాయో లేదోనని అధికారులు ఆందోళన చెందుతున్నారు.

చర్యలు తీసుకోవాలని డిమాండ్

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: రుద్రవరం మండలంలోని నక్కలదిన్నె గ్రామంలోని ఏలిషా, దేవరాజ్ కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేసిన అగ్రవర్ణాలకు చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. బాధ్యులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఇవిగో సమస్యలు.. పరిష్కరించండి

పగిద్యాల, న్యూస్‌టుడే: వీధుల్లో అపరిశుభ్రత.. తాగునీటి కొరత. వెలగని వీధి దీపాలు.. అధ్వానమైన రహదారులు, వేళకు రాని బస్సులు.. శిథిలమైన పాఠశాల భవనాలు, వేలాడుతున్న విద్యుత్తు తీగలు.. ఇలాంటి సమస్యలు ఏదైన ఉంటే పరిష్కరించేందుకు 'ఈనాడు' ఎల్లప్పుడూ మీ తోడుగా ఉంటుంది. మీ చేయాల్సిందల్లా మీ కంటికి కనిపించిన సమస్యను చరవాణిలో ఫోటో తీసి మీ పేరు, ఊరుతో సహా వివరంగా పేర్కొంటూ ఈనాడు వాట్సప్ 99497 66535 నంబర్‌కి పంపియండి. సమస్యను సంబంధిత అధికారి దృష్టికి తీసుకెల్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

వాట్సప్‌తో
సమస్యలకు పెడదాం చెక్
99497 66535

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



సమస్య: మండల పరిధిలోని సంకిరేణి పల్లె గ్రామంలో మురుగు కాల్వలు నిండి దుర్వాసన వెద జల్లుతున్నాయి. సమీప కాలనీవాసులు దుర్గంతో ఆందోళన చెందుతున్నారు. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. **- చెంచయ్య, స్థానికుడు**

సమాధానం: పంచాయతీ కార్యదర్శి, సర్పంచితో మాట్లాడి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

- చంద్రశేఖర్, ఈవోఆర్‌డీ

చెత్తకుండీ ఏర్పాటు చేయాలి

సమస్య: మండల కేంద్రంలోని పగిద్యాలలో చెత్తాకుండీలు లేకపోవడంతో చెత్తా చెదారం ఇళ్లలోకి వస్తుంది. రోజు ఇబ్బందులు పడుతున్నాం. చెత్తను తొలగించి కుండీని ఏర్పాటు చేయాలి. **- శేషమ్మ, స్థానికురాలు**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. చెత్తకుండీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

- తారకేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి, పగిద్యాల





నిరుపయోగంగా చేతిపంపు

సమస్య: మండల పరిధిలోని పడమర ప్రాతకోట గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న చేతిపంపు మరమ్మతుకు నోచుకుంది. నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతును చేయించండి **- ఆస్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయినీ**

సమాధానం: మెకానిక్‌ను పిలిపించి చేతి పంపు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తాం.

- జ్యోతి బాయి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

ఉపయోగపడని పశువుల నీటితొట్టి

సమస్య: మండల పరిధిలోని సంకిరేణి పల్లె గ్రామంలో పశువులకు తాగునీటి కొరత తీర్చడానికి తొట్టిని ఏర్పాటు చేశారు. నీటి వసతి లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. నీరు సరఫరా చేసి ఉపయోగంలోకి తీసుకురావాలి.

- శ్రీనివాసులు, స్థానికుడు

సమాధానం: గ్రామ సర్పంచితో మాట్లాడి వెంటనే పశువుల తొట్టికి నీటి వసతి కల్పించి ఉపయోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

- చంద్రశేఖర్, ఈవోఆర్‌డీ



పేదలకు వరం సీఎం సహాయనిధి

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: మండలంలోని తర్తూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తికి రూ. 1.21 లక్షలు సీఎం సహాయనిధి నుంచి డబ్బులు మంజూరయ్యాయి. గతంలో అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు అతని చేయి నరకడంతో బాధితుడికి వైద్య ఖర్చుల కింద మంజూరైనట్లు గ్రామ తెదేపా నాయకుడు రమణారెడ్డి తెలిపారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో బాధితుడికి చెక్కును పంపిణీ చేసినట్లు చెప్పారు.



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న తెదేపా నాయకులు

బడి రుణం తీర్చుకుందాం

పాములపాడు, న్యూస్‌టుడే: పూర్వ విద్యార్థి సహకారం మరువ లేనిదని పాములపాడు ఏఎన్‌ఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థి ఖాజామోహిద్దీన్ బెంగుళూరు కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నార న్నారు. పాఠశాలకు క్రీడా వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నరసింహారావు, ముర్తుజావలి పాల్గొన్నారు.



క్రీడా పరికరాలు అందిస్తున్న పూర్వ విద్యార్థి

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పాములపాడు, న్యూస్‌టుడే: సీపీఎస్ పింఛన్ రద్దు కోసం పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా సాధన కమిటీ కన్వీనర్ చాంద్‌బాషా పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాములపాడు ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ కాలమాన పట్టికను, డైరీని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పాత పింఛన్ విధనాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దుష్యంత్‌రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు మధుసూదన్‌రెడ్డి, నరసింహారావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కలిసికట్టుగా జయప్రదం చేయండి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఈ నెల 2 నుంచి జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కమలాకర్ అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో కార్యదర్శులు, సిబ్బంది, వీఆర్‌వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పింఛన్లు, పక్కా గృహాలు, రేషన్‌కార్డులు వంటి పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మహేశ్వరమ్మ, పశువైద్యాధికారి శిరీష, ఎంఈవో శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో కమలాకర్

నేడు ఘణాపురంలో..

ఘణాపురం (పగిద్యాల), న్యూస్‌టుడే: ఈ నెల 2న మండల పరిధిలోని ఘణాపురంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: పేద వృద్ధులు చలికి తట్టుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు అన్నారు. సోమవారం జూపాడుబంగ్లా గ్రామంలో పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు గోపాల్, గ్రామ కార్యదర్శి సామేలు, సైపుద్దీన్, వెంకటస్వామి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: శివశంకర్: **2 కంట్రీస్,** మినీ అప్సర: **ఆక్సిజన్,** శ్రీకృష్ణఐ **హలో,** శ్రీరామ: **ఎంసీఏ,** శాంతి: **ఒక్క క్షణం.**

కూరగాయల ధరలు నిన్నటివి (కిలో.రూ)

వంకాయలు 40, ఆలుగడ్డ (తెల్లగడ్డలు) 40, ఎర్రగడ్డలు 40, మిరపకాయలు (సీడురకం), నాటురకం 40, దొండకాయలు 60, దోసకాయలు 40, బెండకాయలు 40, కాకర(నాటు) 40, సీడు 40, మటికి 40, చిక్కుడు 40, క్యారెట్ 30, అల్లం 100, ఉల్లిగడ్డలు 30 నుంచి 50, టమోట 5, బీరకాయ 40, క్యాబేజీ 40, కాలీఫ్లవర్ 40.

మాంసం ధరలు (కిలో.రూ):

పొట్టేలు మాంసం: 440, బాయిలర్ చికెన్: 170, స్కిన్ లెస్ చికెన్: 190, నాటు చికెన్: 400, గుడ్లు డజను: 60, హోల్‌సేల్: 56, చేపలు: 120 నుంచి 150.

పండ్ల ధరలు (కిలో.రూ):

యాపిల్ 80 నుంచి 140, నల్ల ద్రాక్ష 80, తెల్ల ద్రాక్ష 60, దానిమ్మ 60 నుంచి 100, అరటిపండు (డజను) 50 నుంచి 70, సుగంధాలు అరటి (డజను) 30 నుంచి 40, కమలా పండ్లు 40 నుంచి 60, జామ 40, సీడు గంగరేగు పండ్లు 40.

నందికొట్కూరు

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో.రూ):

రాయచూర్ జొన్నలు 42, మహేంద్ర జొన్నలు 30, సోనామసూరి బియ్యం 40, కందిబేడలు (తాండూరు) 80, సాధారణం 70, శనగబేడలు 70, పామాయిల్ 78, వేరుశనగ నూనె 90, సూర్యకాంతి నూనె 85, ఉప్మా రవ్వ (మొదటి రకం) 38, రెండో రకం 35, మైదాపిండి 30, వేరు శనగ విత్తనాలు 85, పప్పులు 80, చింతపండు 160, ఎర్ర మిరపకాయ 80.

2017కి వీడ్కోలు.. 2018కి స్వాగతం

❑ గ్రామగ్రామాన నూతన సంవత్సర వేడుకలు


ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న శ్రీధర్

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలో నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. యువత అర్ధరాత్రి తరువాత ద్విచక్ర వాహనాల్లో తిరుగుతూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నియోజకవర్గం తెలుగుదేశం బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, డీలర్ల సందడి నెలకొంది. అభిమానులు తీసుకెళ్లిన కేక్‌ను కట్ చేసి అభిమానులతో మాండ్ర సంబరాలు జరుపుకొన్నారు.

✦ నందికొట్కూరులోని ఎమ్మెల్యే ఐజయ్య స్వగృహంలో అభిమానులు, నాయకుల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

✦ వైకాపా పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్లు, నాయకులు కేక్ కట్ చేశారు.

✦ కేంద్ర సహకార బ్యాంకులో మేనేజర్ పులిరాజు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. శ్రీనవనంది పాఠశాలలో విద్యార్థుల చేత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.

కొత్తపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కొత్తపల్లి వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో కమలాకర్, ఏపీఎం ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది కృష్ణుడు, రమణ, ఏపీవో ఉషారాణి పాల్గొన్నారు.


డీలర్ల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న మాండ్ర శివానందరెడ్డి

పాములపాడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి 2017 వీడ్కోలు పలికి 2018కి స్వాగతం పలికారు. అనంతరం బాణసంచా కాల్చుతూ వేడుకలు చేసుకున్నారు. పోలీసుస్టేషన్‌లో ఎస్సై అశోక్ కేక్ కట్ చేసి సిబ్బందికి మిఠాయిలను పంపిణీ చేశారు.


వైకాపా కార్యాలయంలో..


కేంద్ర సహకార బ్యాంకు మేనేజర్ పులిరాజు ఆధ్వర్యంలో..


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఐజయ్య


శ్రీనవనంది పాఠశాలలో..


కొత్తపల్లి: కేక్‌కట్ చేస్తున్న ఎంపీడీవో, వెలుగు సిబ్బంది


జూపాడుబంగ్లా: ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో..


పాములపాడు: వేడుకల్లో రెవెన్యూ సిబ్బంది

గుండెపోటుతో వ్యక్తి మృతి

తుమ్మలూరు (పాములపాడు), న్యూస్‌టుడే: గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. మండలంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన పెద్దఖాసిం తెల్లవారుజామున గ్రామంలోని రచ్చకట్ట వద్ద నూతన వేడుకలు నిర్వహించుకుంటున్నారు. హఠాత్తుగా గుండె నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. వైద్యుడి వద్దకు తీసుకొని వెళ్లేలోపే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

పల్లె కబుర్లు

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: మండలంలోని తంగడంచ గ్రామంలో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

మిడుతూరు: మండలంలోని సుంకేసుల, రోళ్లపాడు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఉన్నట్లు మండల నోడల్ అధికారి జయప్రద సోమవారం తెలిపారు.

మిడుతూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఉత్సాహంగా చేసుకున్నారు.


బోల్తా పడిన ఆటో

ఆటో బోల్తా..

పగిడ్యాల, న్యూస్‌టుడే: నెహ్రూగనర్ నుంచి పగిడ్యాలకు వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు పంట కాల్వలో పడి ఆటో డ్రైవర్‌కి గాయాలైన ఘనట సోమవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని నెహ్రూనగర్ నుంచి పగిడ్యాలకు పశువులను తీసుకురావడానికి వెళ్తున్న ఆటో మార్గమధ్యలో మలుపు వద్ద పంట కాల్వలోకి దూసుకెళ్లింది. ఆటోలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఆటో డ్రైవర్ మద్యం సేవించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ విషయంపై ముచ్చుమర్రి ఏఎస్సై అబ్దుల్ అజీస్‌ను వివరణ కొరగా ఆటో బోల్తా పడిన విషయం తెలిసి వెంటనే ఘటనా స్థలానికి వెళ్లినట్లు చెప్పారు. అప్పటికే ఆటోను తీసుకెళ్లారని తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని అన్నారు.

యువకుడికి దేహశుద్ధి

నెహ్రూనగర్ (పగిడ్యాల), న్యూస్‌టుడే: మండల పరిధిలో నెహ్రూనగర్ గ్రామంలో నూతన సంవత్సర వేడుకల్లో రవి అనే యువకుడు హల్‌చల్ చేయడంతో గ్రామస్థులు దేహశుద్ధి చేసిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.


ముచ్చుమర్రి స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన మాండ్ర వర్గీయులు

గ్రామానికి చెందిన రవి అనే యువకుడు మద్యం తాగి తన ద్విచక్ర వాహనాన్ని అధిక శబ్దంతో పురవీధుల్లో తిప్పుతూ భయాందోళనకు గురి చేశాడని, ఇలా చేయవద్దని పలు మార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో దేహశుద్ధి చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. రవి మాండ్ర వర్గానికి చెందడంతో బైరెడ్డి వర్గీయులే తనపై దాడి చేశారని ముచ్చుమర్రి స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఫిర్యాదును వెనక్కి తీసుకున్నట్లు సమాచారం. మండలంలోని పగిడ్యాల, ప్రాతకోట, లక్ష్మాపురం, ఘణాపురం గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకల్లో అధిక శబ్దాలతో యువత రేచ్చిపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని ప్రజలు తెలిపారు. ఈ విషయంపై ముచ్చుమర్రి ఎస్సై రమేష్ కుమార్‌ను వివరణ కోరగా నెహ్రూనగర్ గ్రామంలో రాత్రి గస్తీ నిర్వహించామని దేహశుద్ధి చేసిన ఘటన తెలియదని, తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు. ఈ విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని వివరించారు.

నీటి విడుదలకు సాంకేతిక సమస్య

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ముచ్చుమర్రి కేసీ ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు. సాంకేతిక సమస్య రావడంతో ఒక మోటారు మొరాయించింది. దీంతో మరో మోటారు నిలిచిపోయింది. దీంతో రెండు మోటార్లు పనిచేయకపోవడంతో నీటి విడుదలకు సమస్య తలెత్తింది. ప్రస్తుతం మల్యాల నుంచి రెండు మోటార్లు ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఇక్కడి నుంచి కాల్వకు వెళ్లే నీరు దిగువ ప్రాంతాలైన గడివేముల, చాగలమర్రి వద్ద గేట్లకు నీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ముచ్చుమర్రి వద్ద తలెత్తిన సాంకేతిక సమస్యను వెంటనే పరిష్కరించి నీటి విడుదల చేయాలని దిగువ ప్రాంతాల రైతులు కోరుతున్నారు.


ముచ్చుమర్రి కేసీ ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసిన మోటార్లు

నంద్యాల

తెరపై ఈనాడు

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే : సంగీత్ : 2 కంట్రీస్, **మినీ ప్రతాప్ :** ది లాస్ట్ హర్రర్, **ప్రతాప్ :** హలో, **ఖలీల్ :** టైగర్ జిందా హై, **రాజ్ :** గరుడ వేగ, **రామ్‌నాథ్ :** ఎంసీఏ, **అభిరాం :** ఎంసీఏ, **నిధి :** జుమాంజి, **శ్రీరామ :** జుమాంజి, **రఘురామ :** ఒక్క క్షణం, **ఏఆర్ మినీ థియేటర్ :** ప్రాజెక్ట్ జడ్.

కూరగాయల ధరలు (కిలో..రూల్లో) (నిన్నటివి)

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే : టమోటా 6, పోలూరు వంకాయ 28, బెండకాయ 34, పచ్చిమిర్చి 26, కాకరకాయ 36, బీరకాయ 40, క్యాబేజి 24, క్యారెట్ 40, దొండ 26, ఆలుగడ్డ 20, ఉల్లిగడ్డ 40, సొరకాయలు 20, మట్టికాయలు 24, దోసకాయ 24, ముల్లంగి 34, బీట్రూట్ 34, అల్లం 80.

నిత్యావసర సరకుల ధరలు (కిలో..రూల్లో)

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే : బియ్యం (సోనామసూరి పాతవి) 50, కందిపప్పు 80, జొన్నలు 26, గోధుమపిండి 36, సన్‌ఫ్లవర్ నూనె 88, పామాయిల్ 70, వేరుసెనగ నూనె 126, గోధుమరవ్వ 36, బొంబాయిరవ్వ 30, మినపగుండ్లు 80, శెనగబేడలు 80, వేరుశెనగ పప్పులు 98, చింతపండు 188, కొబ్బెర 180, చక్కెర 44, బెల్లం (మంచిరకం) 56.

మాంసం ధరలు (కిలో..రూల్లో): తోలు తీసిన కోడి మాంసం 160, పొట్టేలు మాంసం 420, చేపలు 130.

లాభాల సుగంధ

- ఈ సారి గిట్టుబాటుగా అరటిసాగు
- ఆశాజనకంగా ధరలు
- పెట్టుబడి పోగా ఎకరాకు రూ.లక్ష మిగులు
- కౌలు రైతుకు రూ.50 వేలు



నంద్యాల మార్కెట్‌లో అమ్మకానికి గెలలు

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే : రెండేళ్లుగా గిట్టుబాటు కాక నష్టాలు చవి చూస్తున్న సుగంధ అరటి సాగు రైతుకు ఈ సారి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా మంచి ధర పలకడంతో అన్నదాతకు కష్టాలు తీరనున్నాయి. సీజను ప్రారంభం నుంచి ఈ ధరలు ఇప్పటికీ నిలకడగా ఉండటంతో అరటి రైతుకు కలిసొచ్చినట్లయింది. అలాగే గతంలో సాగు చేసిన రైతులకు ప్రస్తుతం రెండో పంట వచ్చింది. దీనికి పెట్టుబడి తక్కువగా ఉండటంతో మరింత రాబడి పొందుతున్నారు. దీనికితోడు కాపు సైతం బాగా ఉండటంతో సాగుదారులైన ఇటు కౌలు, అటు సొంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చెట్టుకు అరటి గెల



సుగంధ అరటి పండు

సాగులో అత్యధికం సుగంధనే

పసుపు పచ్చ వర్ణంతో ఉన్న ఈ అరటి ఎక్కువ తీపి. జిల్లాలో 17 వేల ఎకరాల్లో అరటి సాగవుతోంది. ఇందులో 70 శాతం సుగంధ రకమే. ఒక్క నంద్యాల డివిజన్‌లో 12 వేల ఎకరాల్లో సాగయ్యే అరటిలో 9 వేల ఎకరాల్లో సుగంధ రకం సాగు చేస్తున్నారు. నంద్యాల, మహానంది, రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి ప్రాంతాల్లో దీనిని వేశారు. ఇక్కడ పండిన ఈ రకం కాయలను తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ, కోస్తా ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు, ఒంగోలు జిల్లాలకు ఎగుమతి చేస్తున్నారు.

ధరలు ఇలా

ఈ సారి అరటి ధరలు పరిశీలిస్తే గెలలు చేతికొచ్చిన సెప్టంబరు నెలలో ఒక గెల కనిష్ఠంగా రూ.300 నుంచి రూ.400 వరకు పలికింది. అక్టోబరులో రూ.300 నుంచి 350 వరకు, నవంబరులో రూ.200 నుంచి 250 వరకు పలికింది. ప్రస్తుతం రూ.180 నుంచి రూ.250 వరకు లభిస్తుంది.

సాగు వివరాలు


☛ ఒక ఎకరానికి 900 అరటి చెట్లు సాగు చేస్తారు. ఇందులో చెట్టుకు ఒక గెల ప్రకారంగా 900 గెలలు పండుతాయి. అందులో 100 నష్టశాతంగా తీసేసినా 800 గెలలు చేతికొస్తాయి. ప్రస్తుత ధరల్లో కనీస ధరతో అమ్ముకున్నా రూ.1.40 లక్షలు, గరిష్ఠ ధరతో అమ్ముకున్నా రూ.2 లక్షలు వస్తుంది. పెట్టుబడి రూ.లక్ష పోయినా రూ.50 వేలకు పైగా కౌలు రైతుకు, రూ.లక్ష దాకా సొంత రైతుకు రాబడి వస్తుంది.

☛ ఎకరానికి కౌలు రూ.50 వేలు తక్కువగా కాకుండా ఉంటుంది. పెట్టుబడి మరో రూ.30 వేల నుంచి రూ.50 వేల దాకా వెచ్చిస్తారు. రెండో పంటకు పెట్టుబడి తగ్గుతుంది.

☛ కౌలు రైతు కంటే సొంత పొలం ఉన్న రైతుకు ఈసారి రెట్టింపు ఆదాయం వచ్చింది.

రాబడి బాగానే వచ్చింది

- భాస్కర్ రెడ్డి, రైతు, తిమ్మాపురం, మహానంది మండలం



ఈసారి అరటి పంటలో రాబడి బాగానే ఉంది. నిరుడు సాగు చేసిన ఆరెకరాల పంటే ఈ సారి రెండో పంటగా గెలలు వచ్చాయి. రెండో పంట కావడంతో ఎకరాకు రూ.30వేల పెట్టుబడి వచ్చింది. పెట్టుబడి పోగా ఎకరాకు రూ.లక్షకు పైగా మిగిలింది.

12 ఎకరాల్లో సాగు చేశా..

- సుభాన్, రైతు, తిమ్మాపురం



ఈ సారి 12 ఎకరాల్లో అరటి సాగు చేశా. ఇరవై రోజుల్లో పంట చేతికొస్తుంది. ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు మార్కెట్‌కు వచ్చా. ప్రస్తుతం ధరలు రైతుకు గిట్టుబాటు అవుతున్నాయి. ఈ ధరలు ఇలాగే ఉంటే గిట్టుబాటు బాగానే ఉంటుంది.

హలో ఈనాడు

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే :

సమస్య : ప్రతాప్ టాకీస్ సందులో చెత్త పేరుకొని దుర్గంధం వ్యాపించింది. దీనికితోడు అక్కడే మూత్ర విసర్జన చేస్తున్నారు. చర్యలు తీసుకోగలరు.

- మనోహర్ రెడ్డి, శ్రీనివాసనగర్

సమాధానం : బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయటం నిషిద్ధం. నిఘా ఉంచి అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. సిబ్బందిని పంపించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.

సమస్య : నడిగడ్డలో ఉన్న మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయి నీరు రహదారిపైకి వస్తున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో పాటు దుర్వాసన వస్తోంది.

- మక్బుల్, నడిగడ్డ

సమాధానం : సిబ్బందిని పంపించి కాల్వలో పూడిక తీయిస్తాం.

సమస్య : ఆర్ఎస్ గోడౌన్ల వద్ద వాహనాలు వేగంగా వస్తున్నాయి. వేగ నిరోధకాలు ఏర్పాటు చేయండి.

- శ్యామ్‌సుందర్, ఆర్ఎస్ రోడ్

సమాధానం : పరిశీలించి తగిన చర్యలు చేపడతాం.

సమస్య : కాళీకాంబ ఆలయం వద్ద ఉన్న చేతిపంపు మరమ్మతులకు గురయింది. చాలా సేపు కొట్టాల్సి వస్తుంది. బాగు చేయించండి.

- రాజు, కోటవీధి

సమాధానం : సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం.

సమస్య : ప్రథమ నంది బైపాస్‌లో రహదారిపై ఇసుక వేశారు. ద్విచక్ర వాహనాలు జారుతుండటంతో వాహనదారులు కిందపడి గాయపడుతున్నారు.

- నాసర్‌వలి, సలీంనగర్

సమాధానం : ఇసుక లేకుండా చూస్తాం.

సమస్య : రోజా కుంట షాదీఖానా వద్ద కాల్వలో చెత్త పేరుకుని మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలెక్కువయ్యాయి. రాత్రిళ్లు ఇబ్బంది పడుతున్నాం.

- అబ్దుల్లా, రోజాకుంట

సమాధానం : పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం.

సమస్య : సంజీవనగర్‌లో ఉన్న పశువుల ఆసుపత్రి ఎదురుగా 3 వీధి దీపాలు వెలగటం లేదు.

- రాంబాబు

సమస్య : టీచర్స్ కాలనీ రెండో లైనులో 2 వీధి దీపాలు పనిచేయడం లేదు.

-ఆంజనేయులు, సాయిబాబానగర్

సమస్య : ఎన్జీవో కాలనీ కేశవరెడ్డి పాఠశాల ఎదురుగా 2 దీపాలు వెలగటం లేదు. రాత్రిళ్లు రాకపోకలు సాగించలేకపోతున్నాం.

- వెంకటకృష్ణ, ఎన్జీవో కాలనీ

సమస్య : తెలుగుపేటలో 2 వీధి దీపాలు వెలగటం లేదు. కొత్త దీపాలు ఏర్పాటు చేయండి.

-సురేంద్ర, తెలుగుపేట

సమాధానం : విద్యుత్తు సిబ్బందిని పంపించి వీధి దీపాలు వేయిస్తాం.

(పై సమస్యలకు పురపాలక కమిషనర్ సత్యనారాయణరావ్ సమాధానమిచ్చారు.) పట్టణంలోని పలు సామాజిక సమస్యలపై 'హలో ఈనాడు'కు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 మధ్య 80085 73802, వాట్సప్ 94410 30244 నంబర్లకు ఫోన్ చేసి తెలియచేయవచ్చు.

నంద్యాల న్యాయస్థానాలకు అవార్డులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా న్యాయస్థానాలకు పలు పురస్కారాలు దక్కాయి. చాలా కాలంగా పరిష్కారం కాని కేసులను పరిష్కరించడంతో పాటు కొత్త కేసులకు సత్వరం పరిష్కరించినందుకు మూడో అదనపు జిల్లా న్యాయస్థానం, ప్రిన్సిపల్ సీనియర్ న్యాయ స్థానం, లోక్ అదాలత్ న్యాయమూర్తులకు అవార్డులు వచ్చాయి. ఈ మేరకు జిల్లా న్యాయమూర్తి అనుపమా చక్రవర్తి అవార్డులను, ప్రశంసా పత్రాలను అందజేశారని మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. జిల్లాలోనే నంద్యాలలో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యాయని వారు పేర్కొన్నారు. కేసుల పరిష్కారంలో సీనియర్ న్యాయవాదుల కృషి ఎంతో ఉందని చెబుతూ కృతజ్ఞతలు తెలిపారు.

చెత్తను తొలగించారు

స్పందనకు వందనం

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో చెత్తను మురుగు కాల్వ నుంచి తీసి రోడ్డుపై వేసి తొలగించడం మరిచారని ఈనాడులో 2017 డిసెంబరు 30న 'చెత్త రోడ్డు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన పురపాలక సంఘం పారిశుద్ధ్య అధికారులు సోమవారం సిబ్బందిని పంపించి తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



రహదారిపై ఉన్న చెత్తను తొలగించిన దృశ్యం



డిపో మేనేజర్‌ను సన్మానిస్తున్న కార్మిక సంఘాల నాయకులు, సిబ్బంది

బదిలీ మేనేజర్‌కు ఘన సన్మానం

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే : నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న శ్యామ్‌సుందర్ తెల్లంగాణ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. దీనిని పురస్కరించుకొని స్థానిక డిపోలో కార్మికులు, యూనియన్ నాయకులు సంయుక్తంగా సహాయ మేనేజరు దీప్తి సుజన అధ్యక్షతన సోమవారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్, ఆయన భార్యను శాలువాతో కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ నంద్యాల డిపోలో పనిచేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ అందరూ సమష్టిగా పని చేస్తూ నష్టాలు తగ్గించడానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకుడు కేపీ ఖాన్, ఎంప్లాయిస్ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల

కడప జిల్లా జన్మభూమి పరిశీలకుడిగా నౌమన్

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : కడప జిల్లాలో రెండో తేదీ నుంచి జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి పరిశీలకుడిగా ఉర్దూ అకాడమి ఛైర్మన్, రాష్ట్ర తెదేపా నాయకులు నౌమన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈమేరకు సోమవారం ఆయనకు ఉత్తర్వులు అందాయి. జిల్లా వ్యాప్తంగా జరిగే కార్యక్రమాల్లో అధికారులతో పాటు ఆయన పాల్గొని అక్కడ వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

మిన్నంటిన 'నూతన' సంబరం

ఆలయాలు, చర్చిల్లో భక్తుల కిటకిట

ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల ఇళ్లలో సందడి

విందు వినోదాలతో యువత కేరింతలు


ఉప విద్యాధికారికి కేకు తినిపిస్తున్న ఉపాధ్యాయుడు


నంది గ్రూపు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వేడుకల్లో బాలికల నృత్యాలు

నంద్యాల నియోజకవర్గంలో 'నూతన' సంబర వేడుకలు మిన్నంటాయి. ఆధ్యాత్మిక ఆనందోత్సవాల సమ్మిళిత భరితంగా సోమవారం నూతన సంవత్సర ఆరంభ కార్యక్రమాలు కొనసాగాయి. నంద్యాల పట్టణంతో పాటు గ్రామాల్లో ఉదయం నుంచి ఆలయాలు చర్చిలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. చర్చిలలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభించారు. ఆలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా మూల విరాట్టులకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేసి విశేష పూజలు జరిపారు. ఉదయం నుంచి పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సంజీవనగర్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, నాగులకుంట శ్రీషిర్డీ సాయిబాబా, తదితర ఆలయాల్లో మధ్యాహ్నం దాకా భక్తుల రద్దీ కొనసాగింది. అలాగే ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే, ఎంపీ, శాసనమండలి ఛైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు ఉన్నతాధికారులను కలిసి కొత్త ఏడాది జరుపుకొన్నారు. నూతన ఏడాదిలో అందరికీ మంచి కలగాలని, అభివృద్ధి, పురోగతి సాధిద్దామని ప్రతిన బూనారు. యువత ఆదివారం అర్ధరాత్రి కొత్త ఏడాది వేడుకల్లో పాల్గొని మళ్లీ మధ్యాహ్నం నుంచి విందు వినోదాలతో కాలక్షేపం చేసారు. ఆద్యంతం నూతన సంవత్సరం వేడుకలు అటు ఆధ్యాత్మిక భరితంగా, ఇటు ఉల్లాస ఉత్సాహాల మేళవింపుగా కొనసాగాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కుర్రకారుని కట్టుదిట్టం చేశారు.

- న్యూస్‌టుడే, నంద్యాల బృందం


ఎంపీ ఎస్పీవైరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రైతులు, తెదేపా నాయకులు


ఎమ్మెల్యే భూమాకు పూలమాల వేస్తున్న సాంబవరం తెదేపా నాయకులు


తెదేపా నాయకులు ఏవీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నేతలు


శిల్పా మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్


నాగుల కుంట షిరిడిసాయికి భక్తుల పూజలు


నౌమన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు


ఆర్డీవో రాంసుందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న గోస్పాడు తహసీల్దార్


చర్చిలో క్రైస్తవుల ప్రార్థనలు


కస్తూర్బాలో కేకు కోస్తున్న ప్రత్యేక అధికారిణి రమాదేవి


కాలమానిని విడుదల చేసిన ఎన్ఎండీ ఫరూక్

కాలమానిని విడుదల

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : భారత్ అకాడమి కాలమానిని, ప్యాకెట్ డైరీలను శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ సోమవారం స్థానిక తన కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో రావూస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, చింతలపల్లె సుధాకర్, నారాయణ, భారత్ అకాడమి సంచాలకులు గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి

గోస్పాడు, న్యూస్‌టుడే : మండలంలో నేటి నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుగుణశ్రీ తెలిపారు. స్థానిక తన కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ 2న తేళ్లపురి, రాయపాడు, 3న సాంబవరం, ఎం.కృష్ణాపురం, 4న యాళ్లూరు, 5న పసురుపాడు, ఎస్.నాగులవరం, 6న జూలేపల్లె, నెహ్రూనగర్, 7న ఎం.చింతకుంట్ల, ఒంటెళగల్, 8న దీబగుంట్ల, 9న కానాలపల్లె, 10న జిల్లెల్ల, 11వ తేదీన గోస్పాడు గ్రామాల్లో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రజలు తమ సమస్యలను జన్మభూమి దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఎంపీడీఓ సూచించారు. మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.

● **నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే :** మండలంలో నేటి నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం పెద్దకొట్టాల, బిల్లలాపురం, 3న ఊడుమాల్పురం, కొత్తపల్లె, 4న అయ్యలూరు, చాబోలు, 5న పాండురంగాపురం, చాపిరేవుల, 6న మిట్నాల, బ్రాహ్మణపల్లె, 7న పులిమద్ది, రాయమాల్పురం, 8న రైతునగరం, భీమవరం, 9న పోలూరు, గుంతనాల, 10న పుసులూరు, మునుగాల, 11వ తేదీన పొన్నాపురం, కానాల గ్రామాల్లో జన్మభూమి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఒక గ్రామంలో ఎంపీడీవో బృందం, మరో గ్రామంలో తహసీల్దారు జయరామిరెడ్డి బృందం పాల్గొంటారని చెప్పారు.

వైభవంగా వెండి రథోత్సవం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో సోమవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు వైభవంగా వెండి రథోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను వెండి రథంపై ఆశీనం గావించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిఅమ్మవార్ల దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

నంద్యాల, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో అర్ధరాత్రి చలికి ఇబ్బందులు పడుతున్న నిరాశ్రయులకు జెనిటర్స్, జెడ్జిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక రైల్వే స్టేషన్, పెద్ద ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండు, ఆంజనేయ స్వామి ఆలయం, పెద్ద చర్చి దగ్గర ఉన్న నిరాశ్రయులకు ఎక్సైజ్ సీఐ జయరామ నాయుడు చేతుల మీదుగా దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు జాన్, కార్య నిర్వాహకులు వెంకటేశ్వర్లు, సభ్యులు రాజేష్‌బాబు, హుస్సేన్‌వలి, బాబురావు, రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్ర ప్రకటనపై హర్షం

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే : ఇకపై సంరక్షకుడితో పని లేకుండానే ముస్లిం మహిళలు హజ్ యాత్ర చేయవచ్చునని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయడం పట్ల భాజపా రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముక్తార్ బాషా సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా హజ్‌యాత్రకు వెళ్లే వారిని లాటరీ విధానం ద్వారా ఎంపిక చేసే వారు. అయితే ఇకమీదట హజ్ యాత్ర చేయాలనుకునే మహిళలకు లాటరీ నుంచి మినహాయించి ప్రత్యేక క్యాటగిరి కింద అనుమతి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం సంతోషకరమన్నారు. ముస్లింల అభివృద్ధికి ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

పాణ్యం

బాధ్యతల అప్పగింత

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అతిథిగృహం సూపరింటెండెంటుగా పనిచేస్తున్న ఉప తహసీల్దారు రామన్న ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ క్రమంలో కర్నూలు మండలంలో ఉప తహసీల్దారుగా పనిచేస్తున్న విద్యాసాగర్‌ను ప్రభుత్వ అతిథిగృహ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.



తైక్వాండోలో సాధన చేస్తున్న చిన్నారులు

సంకల్పం దృఢంగా ఉంటే.. ఏదైనా సాధించాలన్న లక్ష్యం ఉంటే.. విజయం తనంతట వరిస్తుంది. పతకాలు దాసోహమంటాయి. దీనిని నిజం చేసి చూపుతున్నారు. నగరానికి చెందిన షంగున్ ఫజాన్. పతకాల కోసం నిత్యం సాధన చేయడంతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు తీసుకొంటూ ముందుకెళుతున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తోటి క్రీడాకారిణులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.
న్యూస్‌టుడే-కర్నూలు క్రీడలు

పంచ్ కొట్టి.. పతకం పట్టి

- తైక్వాండోలో రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ
- జాతీయస్థాయి క్రీడల్లోనూ రాణింపు
- సత్తా చాటుతున్న షంగున్‌ఫజాన్

కర్నూలు నగరానికి చెందిన షంగున్ ఫజాన్ నగరంలో 8వ తరగతి చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు షనావాజ్‌భాను, సర్తాజ్ అహ్మద్. వీరిది మధ్యతరగతి కుటుంబం. చిన్నప్పటి నుంచి ఫజాన్‌కు క్రీడా పోటీల్లో పాల్గొనడమంటే ఎంతో ఇష్టం. అలా నిరంతరం సాధన చేయడం ప్రారంభించారు. క్రీడా శిక్షకులు ప్రత్యేకంగా లేకపోయినా ఏమాత్రం వెనకంజ వేయలేదు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అడుగు ముందుకు వేయడం మొదలుపెట్టారు. మొక్కవోని దీక్షతో తైక్వాండోపై దృష్టి పెట్టారు.

నిరంతరం సాధన: మొదటినుంచి క్రీడలపై ఆసక్తి ఉండడంతో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు సైతం వెన్నుదన్నుగా నిలిచారు. అక్కడినుంచి క్రీడా పోరాటాన్ని షగున్ ఫజాన్ ప్రారంభించారు. జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని పలు పతకాలు తెచ్చుకున్నారు. ఆమె ప్రతిభను చూసిన అధికారులు సైతం వెన్నుతట్టి ప్రోత్సహించారు. జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించాలన్న లక్ష్యంతో పోటీల్లోకి దిగుతున్నారు. ఏడాదిన్నర పాటు కఠోర సాధన చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. అలా రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సైతం పాల్గొని బంగారు పతకాలను కైవసం చేసుకోవడం విశేషం. మరోవైపు ఏమాత్రం చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు.

- 2017 నంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలోని పుత్తూరులో జరిగిన స్కూల్ గేమ్స్ 63వ రాష్ట్రస్థాయి పోటీల్లో 24 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు.
- 2015-16 శ్రీకాళహస్తిలో జరిగిన స్కూల్ గేమ్స్ 62వ రాష్ట్రస్థాయి పోటీల్లో 22 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.

జాతీయస్థాయి పోటీల్లో..


- 2015-16లో పుణేలో జరిగిన 61 జాతీయస్థాయి అండర్-14 తైక్వాండో పోటీల్లో 20 కేజీల విభాగంలో కాంస్య పతకాన్ని అందుకున్నారు.
- 2016-17లో హైదరాబాద్‌లో జరిగిన 62 జాతీయస్థాయి అండర్-14 తైక్వాండో పోటీల్లో పాల్గొని సత్తా చాటారు.



పతకాలతో షంగున్‌ఫజాన్

- 2017, డిసెంబర్ 21 నుంచి 24వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో జరిగిన స్కూల్‌గేమ్స్ జాతీయస్థాయి పోటీల్లో ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించడం విశేషం.
- ఈ సందర్భంగా క్రీడాకారిణి షంగున్ ఫజాన్ మాట్లాడుతూ తైక్వాండోపై నిరంతరం దృష్టి సారిస్తానని, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

ప్రజలకు తోడుగా.. 'హలో ఈనాడు' వేదికగా..



చరవాణి: 97014 76343

కర్నూలు, న్యూస్‌టుడే: మీ ప్రాంతంలో ఎన్నో సమస్యలు నెలకొని ఉంటాయి. రహదారులు సరిగా లేకపోవడం, కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, వీధిదీపాలు వెలగకపోవడం.. ఇలా ఏ సమస్యనైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు 'ఈనాడు' చర్యలు చేపట్టింది. 'హలో ఈనాడు' కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. అవసరార్థులు తమ పరిధిలోని సమస్యలను పైన పేర్కొన్న చరవాణి సంఖ్యకు తెలపాల్సి ఉంటుంది.

తెలపాల్సిన సమయం : ఉదయం 10.30 నుంచి 12.30 వరకు

పాత నేరగాళ్ల ఘర్షణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని సమస్యాత్మక కాలనీ అయిన శరీననగర్‌లో సోమవారం రాత్రి పాతనేరస్తులైన రెండు వర్గాల ఘర్షణ జరిగింది. మద్యం మత్తులో వీరు ఘర్షణ పడగా అదే కాలనీకి చెందిన రౌడీషీటర్ చిన్న మౌలాలి అలియాస్ గిడ్డూ తీవ్రంగా గాయపడగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిడ్డూ



మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ హరినాథ్‌రెడ్డి

పకడ్బందీగా జన్మభూమి కార్యక్రమం

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ హరినాథ్‌రెడ్డి అన్నారు. నగరపాలక కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసే వేదికల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ముందు రోజే ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. అవసరార్థుల నుంచి వినతుల పట్ల సానుకూల స్పందన చూపాలని, వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజు ఐదు వేదికల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించేలా సవరించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు రామాంజనేయులు, అదనపు ఉన్నతాధికారి రమణారెడ్డి, ఇంజినీరు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో కష్టాలు

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : నగరంలో అధికారులు అభివృద్ధి పనుల పేరుతో అడ్డగోలుగా పనులు నిర్వహిస్తున్నారు. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో ఆక్రమణల తొలగింపు, విస్తరణ పనుల పేరుతో రెండు రోజుల కిందట దుకాణాల ముందు నిర్మాణాలను తొలగించారు. వాస్తవానికి అభివృద్ధి మార్గంలో వీటిని తొలగించినా వ్యర్థాలను అలాగే దుకాణాలు, రహదారులకు అడ్డంగా వదిలేశారు. ఫలితంగా దుకాణదారులు, వినియోగదారులు, అటువైపు వెళ్లే వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని వారు విన్నవిస్తున్నారు.



రహదారికి అడ్డంగా వదిలేసిన వ్యర్థాలు

నెలవారీ పదోన్నతులు చేపట్టాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్-2018 దైనందినిని డీఈవో తహెరాసుల్తాన తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వి.కరుణానిధిమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రయోజనాలకు ఉపయోగపడేలా దైనందినిని రూపొందించినట్లు వివరించారు. దీనిని రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల సమక్షంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ తొలగిపోయిన దృష్ట్యా నెలవారీ పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పత్తికొండ జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి రక్షణ కల్పించాలని, మిడుతూరు ఎంఈవో మౌలాలికి సకాలంలో వేతనం అందించేలా చూడాలని కోరారు. విద్యాధికారి కార్యాలయంలో పెండింగ్ దస్త్రాలను వేగవంతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పలు అంశాలపై వారు మాట్లాడారు.



దైనందినిని ఆవిష్కరిస్తు న్న డీఈవో తహెరాసుల్తాన



పోటీల్లో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులు

5 నుంచి దివ్యాంగులకు క్రికెట్ పోటీలు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : నగరంలోని స్థానిక జ్యోతి మాల్ కేంద్రం ఆవరణలో మేక్ దెం స్మైల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విభిన్న ప్రతిభావంతులకు నృత్య పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు వరుణ్ అనంత మాట్లాడుతూ దివ్యాంగుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈనెల 5, 6, 7 తేదీల్లో దివ్యాంగులకు క్రికెట్ పోటీలను జరుపుతున్నట్లు వివరించారు. ఈ క్రికెట్ పోటీలకు ఇండస్ పాఠశాల వేదిక కానుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు సైతం ఇక్కడే జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, మహేష్, శ్రీకాంత్, రామాంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల నృత్యాలను చూసేందుకు వచ్చిన జనం

పాణ్యం

నేటి నుంచి జన్మభూమి-మా ఊరు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 2వతేదీ నుంచి 11వతేదీ వరకు మండలంలోని గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీడీవో నాగశివలీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామప్రజలు వారి సమస్యలపై అధికారులకు వినతులు ఇవ్వాలని ఆమె సూచించారు.

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : నగరంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఆవరణలో సోమవారం యూటీఎఫ్ కాలమానాన్ని యూటీఎఫ్ నాయకులు, మండల విద్యాధికారి పి.మౌలాలి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు రవీంద్ర, అధ్యక్షులు కృష్ణనాయక్, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న, కోశాధికారి జనార్దన్, కార్యదర్శులు శ్రీకాంత్, కృష్ణ పాల్గొన్నారు.



క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న సుబ్రహ్మణ్యం

క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

నెరవాడ(పాణ్యం గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచి గుర్తింపు తెచ్చుకోవాలని శాంతిరాం ఇంజి నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కళాశాలలో జేఎన్‌టీయూఏ క్రికెట్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం ముగిసింది. శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 24వ తేదీ నుంచి జనవరి 1వ తేదీ వరకు జేఎన్‌టీయూఏ క్రికెట్ జట్టుకు శిక్షణ ఇచ్చామన్నారు. జనవరి 3వ తేదీ నుంచి విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. మంచి మెలకువలతో అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పథకాల చేరువకు జన్మభూమి వేదిక

గడివేముల, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు జన్మభూమి వేదిక కానుంది. మంగళవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల ప్రగతికి జన్మభూమి వేదిక కానుంది.

ఐఏఎస్ అధికారి పర్యవేక్షణలో

జన్మభూమి కార్యక్రమాన్ని ఉన్నతాధికారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. పాణ్యం నియోజకవర్గానికి ఐఏఎస్ అధికారి గోపీ నాథ్‌ను నియమించారు. ఆయా మండలాలకు ప్రత్యేకాధికారులు హాజరవుతున్నారు. ఓర్వకల్లు మండలానికి జిల్లా విద్యాధికారి తాహెరాసుల్తానా, గడివేముల మండలానికి మైనార్టీ కార్పొరేషన్ ఈడీ అంజాద్ అలీని నియమించారు.

పది రోజులు...పది అంశాలు

జన్మభూమి కార్యక్రమం పది రోజులపాటు జరుగుతుంది. ఇందుకోసం పది ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తొలి రోజున సాంఘిక సంక్షేమం, రెండో రోజున ఆరోగ్యం, పౌష్టికాహారం, మూడో రోజున స్వచ్ఛాంధ్ర, వ్యక్తిగత మరుగుదొడ్లు, నాల్గవ రోజున విద్య, ఐదో రోజున గ్రామంలో మౌలిక సదుపాయాలు, ఆరో రోజున సహజ వనరులు, నీటి బడ్జెట్, ఏడో రోజున ఉద్యానవనం, పశు పోషణ, చేపల పెంపకం, ఎనిమిడో రోజున సుపరిపాలన, తొమ్మిదో రోజున గ్రామాభివృద్ధి ప్రణాళిక, విజన్ 2029, 2050, పదో రోజున సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రదానం నిర్వహించనున్నారు.

ముఖ్యమంత్రి ప్రజలతో మమేకం

జన్మభూమి కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ ప్రజలతో మమేకం కానున్నారు. ఎంపిక చేసిన అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. మనటీవీ ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు ప్రజలకు చేరువ చేయ నున్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వెల్లడించనున్నారు. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరిస్తారు.



జన్మభూమి సందేశం

జన్మభూమి చిత్రం

గ్రామీణ క్రీడల పోటీలు

జన్మభూమిలో గ్రామీణ క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జన్మభూమి జరిగే ప్రాంతాల్లో కబడ్డీ, ఖోఖో వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు బహుమతులు అందిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. నృత్యం, గీతాలాపన చేపట్టనున్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎంపిక చేసిన అంశాలపై రాసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తారు.

సంక్షేమ పథకాల పంపిణీ

జన్మభూమి కార్యక్రమంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తారు. నియోజకవర్గానికి రెండువేల పింఛన్లు మంజూరయ్యాయి. వాటిని ఆయా మండలాలకు కేటాయించారు. గడివేముల మండలానికి 385, పాణ్యం మండలానికి 470, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో ఆన్‌లైన్లో నమోదైన దరఖాస్తుదారులకు పింఛన్లు మంజూరు చేయనున్నారు. రెవెన్యూశాఖ పరిధిలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారు. గడివేముల మండలంలో 393, కల్లూరు మండలంలో 646 రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, ఆపద్బంధు పథకం ద్వారా లబ్ధిదారులకు నిధులు పంపిణీ చేయనున్నారు. కల్లూరు మండలంలో 250 మందికి ఇంటిపట్టాలు అందజేస్తున్నారు.

వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని పెసరవాయి సమీపంలో సోమవారం ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డారు. గ్రామంలోని చెన్న కేశవ, ఆంజనేయస్వామి ఆలయాల ఛైర్మన్ మోహన్‌రెడ్డి తన కుమార్తె అనురాధతో కలిసి ద్విచక్ర వాహనంలో కర్నూలుకు బయలుదేరారు. అదే గ్రామానికే చెందిన మౌలాలి డీజిల్ తీసుకుని ద్విచక్ర వాహనంలో గ్రామానికి వస్తున్నారు. పెసరవాయి గ్రామ సమీపంలో ఇరు వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. మోహన్‌రెడ్డికి తీవ్రగాయాలవడంతో నంద్యాల ఆస్పత్రికి తరలించారు.

తుంపర సేద్యం.. శనగకు ప్రాణం

కరిమద్దెల(గడివేముల), న్యూస్‌టుడే: నీటిని తగినంతగా కడితేనే పంటకు మేలు కలుగుతుంది. అధికమైతే పంట కుళ్లిపోతుంది. నీరు నేరుగా పంటకు కట్టే పరిస్థితి లేదు. ఈ కష్టాలు అధిగమించి తుంపర సేద్యం ద్వారా అన్నదాతలు సత్ఫలితాలు సాధిస్తున్నారు. పంటకు తక్కువ నీటిని వాడుకుంటూ పైరుకు పదును కాలంలో నీరందేలా చేయడంతో రైతులకు లాభం కలుగుతోంది. నీరు పొదుపు అవుతోంది.

మండలంలోని కరిమద్దెల గ్రామంలోని 200 ఎకరాల్లో శనగ పంట సాగుచేశారు. గత ఖరీఫ్‌లో మినుము పంట సాగుచేశారు. పంట కోత తర్వాత ఇపుడు రబీలో శనగ పంట వేశారు. నీరు కడితేనే పంట చేతికి వస్తుంది. అధికంగా తేమ ఉండరాదు. నీరు నేరుగా కడితే తేమ అధికమై పంట కుళ్లిపోయే అవకాశం ఉంది. దీంతో గ్రామంలోని రైతులు తుంపరసేద్యం ఎంచుకున్నారు. సకాలంలో నీరందిస్తున్నారు. పంటపై నీరు జల్లులుగా పడడంతో పైరుకు తగినంత నీరు అందుతోంది.



తుంపర్ల ద్వారా శనగపంటకు నీరు

నీటి పొదుపు

తుంపర సేద్యం ద్వారా నీరు పొదుపు అవుతోంది. రోజూ ఎకరాకు నీరు పెడుతున్నట్లు రైతులు తెలిపారు. పొలంలో పైపులు వేసి స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నాలుగు గంటల వరకూ నీళ్లు కట్టి తర్వాత పైపులు మారుస్తున్నట్లు చెప్పారు. పొలం బాగా తడుస్తోందన్నారు. పంటపై జల్లులు పడడంతో మొక్క నానుతుండడంతో పైరుకు అదనపు ప్రయోజనం కలుగుతోంది.

తగినంతగా నీరు

- హరిత మహిళా రైతు

నాలుగెకరాల్లో శనగ పంట సాగుచేశాం. నేరుగా నీరు కడితే పంటకు నష్టం వాటిల్లుతోంది. దీంతో తుంపరసేద్యం ద్వారా నీరు పెడుతున్నాం. పైరుకు అవసరమైనంత మేర నీరు పెట్టుకునే అవకాశం ఉంది. పైరుకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది.

రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి

హుసేనాపురం(ఓర్వకల్లు), న్యూస్‌టుడే: మండలంలోని హుసేనాపురం వద్ద రహదారి ప్రమాదంలో రహంతుల్లా(42) అనే వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై చంద్రబాబునాయుడు తెలిపారు. సోమవారం కర్నూలు నుంచి ద్విచక్ర వాహనంపై రహంతుల్లా భార్య ఇద్దరు కుమార్తెలతో నంద్యాలకు వస్తున్నారు. హుసేనాపురం వద్ద వెనుక నుంచి లారీ ఢీకొంది. ప్రమాదంలో రహం తుల్లా అక్కడికక్కడే మృతిచెందగా భార్య, ఇద్దరు కుమార్తెలకు తీవ్రగాయాలయ్యాయన్నారు. గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



మృతి చెందిన రహంతుల్లా



గౌరు దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన నాయకులు

నవోత్సాహం.. ఊరూరా సంబరం

కల్లూరు గ్రామీణ, ఓర్వకల్లు, గడివేముల, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాల్లో అట్టహాసంగా జరిగాయి. యువకులు, విద్యార్థులు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. క్రైస్తవులు ఆయా చర్చిల్లో ప్రార్థనలు చేశారు. స్థానిక నాయకులు రాజకీయ నాయకులు, అధికారులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలి పారు. యువకులు 31న అర్ధరాత్రి వరకూ మేలుకుని అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ వీధుల్లో సందడి చేశారు. భారీగా బాణసంచా కాల్చారు. గడివేముల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మావతి కేక్‌కోసి వేడుక నిర్వహించారు. ఓర్వకల్లు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి ఫైజున్నీసా బేగం చేతుల మీదుగా 2018 కాలమానిని, జీవో పుస్తకం ఆవిష్కరించారు.



ఏరాసు ప్రతాపరెడ్డితో తెదేపా నాయకులు



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఫైజున్నీసా బేగం

పత్తికొండ

కూరగాయల ధరలు- నిన్నటివి (కిలో రూ.లలో)

పత్తికొండ గ్రామీణ: టమోటా 10, ఉల్లిగడ్డలు 40, పచ్చిమిర్చి 20, వంకాయలు 30, బీర 20, చౌళెకాయలు 40, క్యాబేజీ, 30 క్యారెట్ 50, ఆలూ 20, బెండ 30, బీన్స్ 40

మాంసం, చికెన్ ధరలు (కిలో రూ.లలో)

మాంసం 440, చికెన్ 150

కాలమానినిల విడుదల

మద్దికెర, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కురవ సంఘం నాయకులు కాలమానిని విడుదల చేశారు. మద్దికెరలో సోమవారం ఎస్టీయూ నాయకులు, యూటీఎఫ్ నాయకులు ఎంఈఓ రంగస్వామి ఆధ్వర్యంలోను, స్థానిక కురవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ముద్రించిన కాలమానిలను విడుదల చేశారు.

తెరపై ఈనాడు

పత్తికొండ- లక్ష్మి: హలో, **వెల్దుర్తి- గౌరి:** ఎమ్‌సీఏ

నేటినుంచి జన్మభూమి మాఊరు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎంపీడీవో అబ్దుల్‌వహిద్ తెలిపారు. మంగళవారం మల్లెపల్లి, అల్లుగుండు గ్రామాలలో దీన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. కొత్తరేషన్‌కార్డులు, పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామంలోని సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు.

ఎస్.ఎర్రగుడి (కృష్ణగిరి): మండల పరిధిలోని ఎస్. ఎర్రగుడి గ్రామంలో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో మురళీమోహనమూర్తి తెలిపారు. మండల, గ్రామ స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. అంతకుముందు ఆయన ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశభవనంలో అన్ని శాఖల మండల అధికారులు. గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

నోడల్ అధికారిగా నారాయణనాయక్

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర మండల నోడల్ అధికారిగా గత రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్‌శెట్టి స్థానంలో పత్తికొండ వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు నారాయణనాయక్ నియమిస్తూ కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల కాలంలో మదన్‌మోహన్‌శెట్టి మండల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారు. తన దృష్టికి వచ్చే సమస్యలను నేరుగా జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా పాటుపడేవారనే పేరుంది. ఈ క్రమంలో ఆయన స్థానంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే అధికారి సైతం మండలంలో నెలకొన్న సమస్యలు తీర్చడానికి పాటుపడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.



నారాయణనాయక్

ప్రభుత్వ పథకాల వారధులు.. సాధికార మిత్రలు

- 35 కుటుంబాలకు ఒక్కొక్కరు
- మండలంలో 575 మంది నియామకం
- నేటినుంచి జన్మభూమి గ్రామసభల్లో అవగాహన



పత్తికొండ స్త్రీశక్తి భవన్‌లో సాధికార మిత్రలకు శిక్షణ ఇస్తున్న అధికారి శ్రీధర్‌రెడ్డి (దాచిన చిత్రం)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 42 రకాల పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే అంశం పర్యవేక్షణను డ్వాక్రా సంఘాలకు అప్పగించారు. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు. ప్రభుత్వ శాఖలు, లబ్ధిదారుల మధ్య సాధికార మిత్రలు అనుసంధానంగా వ్యవహరిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో డి.ఆర్.డి.ఎ. పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఆధ్వర్యంలో సాధికార మిత్రల ఎంపికను పూర్తి చేశారు. 8వ తరగతి ఉత్తీర్ణులైన డ్వాక్రా మహిళలకు ఆ బాధ్యతలను అప్పగించారు. ఇప్పటికే మండలాల్లో వీరికి అయిదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. వీరు 2వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ముందుకొస్తున్నారు. పత్తికొండ మండలంలో 14 వేల కుటుంబాలకు 575 సాధికారిక మిత్రలును నియమించారు. వీరు చేపట్టాల్సిన బాధ్యతలు, తీరుతెన్నులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే, పత్తికొండ పట్టణం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే అంశాన్ని సాధికార మిత్రలు పర్యవేక్షిస్తారు. వారికి కేటాయించిన 35 కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందున్నాయా లేదా తదితర అంశాలను పరిశీలిస్తారు. పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తెస్తారు. ప్రభుత్వ పథకాలపై సంతృప్తి శాతాన్ని పెంచడం సాధికార మిత్రుల బాధ్యత

పర్యవేక్షించే అంశాలు ఇవే..

ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న పెళ్లి కానుక, చంద్రన్న బీమా, ఎన్టీఆర్ భరోసా, పింఛన్ పథకం, ఆడపడచులకు చంద్రన్న పసుపు, కుంకుం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, కాపు సంక్షేమం, మైనార్టీలు, ముస్లిం, క్రిష్టియన్ల సంక్షేమం, మహిళా సంక్షేమం, వికలాంగులు, బ్రాహ్మణ సంక్షేమం, కార్మిక సంక్షేమం, రుణ ఉపశమన పథకం, వ్యవసాయశాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు వీరు తెలుసుకొంటారు. ఉద్యానవన శాఖ రాయితీ పథకాలు, ఎన్టీఆర్ జల సిరి, ప్రజాపంపిణీ వ్యవస్థ, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, మరుగుదొడ్ల నిర్మాణం, చెత్త నుంచి సంపద తయారీ, బెల్టు షాపులు రద్దు, విద్యారుణాలు, ఉచిత విద్య, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం, విద్యుత్తు రంగం, ఉపాధిహామీ పథకం, తాగునీరు, పంచాయతీ సేవలు తదితర 42 పథకాలు పర్యవేక్షించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి.



సాధికారమిత్ర కరదీపిక

శిక్షణ ఎంతగానో ఉపయోగపడింది

- సరస్వతి, సాధికార మిత్ర



శిక్షణతో ప్రభుత్వ పథకాలు అమలు తీరు తదితర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఉపయోగపడింది. వీటిపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకున్నారు. నాకు అప్పగించిన కుటుంబాల్లో ప్రభుత్వ పథకాల తీరుతెన్నులపై అవగాహన కల్పిస్తాను.

పర్యవేక్షిస్తా

-మీనాకుమారి, సాధికార మిత్ర



గ్రామంలో ప్రభుత్వ పథకాలపై పర్యవేక్షిస్తాను. వీటిపై శిక్షణలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. జనవరి 2నుంచి ప్రభుత్వ పథకాలపై అవగాహన ఇంటింటికి వెళ్లి కల్పిస్తాను. వీటికి సంబంధించ పూర్తి సమాచారంపై అవగాహన కలిగింది.

శిక్షణ అందించాం

- సర్వేష్, వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త

స్థానిక స్త్రీశక్తి భవన్‌లో 565 మంది సాధికారిక మిత్రలకు శిక్షణ అందించాం.. ఎంపిక చేసిన సాధికార మిత్రలతో గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు తీరుతెన్నులపై చర్యలు చేపడుతున్నాం. వీటిని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.



పెరవలిలో పల్లకోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

శ్రీరంగనాథునికి పల్లకి ఉత్సవం

పెరవల, న్యూస్‌టుడే: మండలంలోని పెరవలి శ్రీరంగనాథస్వామి వారి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో బాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తులకు గ్రామంలో భక్తులు పల్లకోత్సవం నిర్వహించారు. గ్రామస్థులు మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బారిక అంజనయ్య, సభ్యులు పాల్గొన్నారు.

'కోడ్' ముగిసింది.. ఫ్లెక్సీలకు 'తెర' లేచింది



ఎన్నికల కోడ్ ముగియడంతో పత్తికొండలో ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఇటీవల వరకు అమలైన కోడ్‌ను తొలగించారు. దీంతో నూతన ఆంగ్ల సంవత్సరాదికి మళ్లీ అవి ఏర్పాటయ్యాయి. రాజకీయ నాయకులకు శుభాకాంక్షలు చెబుతూ ఎక్కడపడితే అక్కడే అవి కనిపిస్తున్నాయి. ఫ్లెక్సీల ఏర్పాటు తప్పులేదు కాని అవి ప్రమాదకరంగా తయారవుతున్నాయి. దీన్ని వాటిని ఏర్పాటుచేసిన వారు పట్టించుకోవడం లేదు. ఇష్టానుసారంగా కట్టేస్తున్నారు. ముఖ్యంగా కూడళ్ల వద్ద కట్టిన ఇవి ఇబ్బందికరంగా ఉంటున్నాయి. పంచాయతీ అధికారులు వీటి విషయంలో మౌనం వహిస్తున్నారు. వీటి విషయంలో నిబంధనలు తయారుచేసి పక్కాగా అమలు చేస్తే బాగుంటుందనేది ప్రజల భావన.

-న్యూస్‌టుడే, పత్తికొండ పట్టణం

పంచాయతీ ఉద్యోగుల కాలనీకి భూమి పూజ

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: పత్తికొండలో పనిచేస్తున్న పంచాయతీ ఉద్యోగులకు కాలనీ నిర్మాణానికి గ్రామపంచాయతీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ప్రతిభా విద్యాలయాల సమీపంలో ఉన్న స్థలంలో పాటీలు అయ్యపురెడ్డి, సంజీవరెడ్డిల పేరిట కాలనీ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా సర్పంచి బనావత్ లక్ష్మీదేవి భూమి పూజ చేశారు. పంచాయతీ గౌరవ సలహాదారు మురళీధర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సర్పంచి స్వర్గీయ అయ్యపురెడ్డి ఒకటిన్నర ఎకరాస్థలాన్ని గ్రామపంచాయతీకి ఇచ్చారన్నారు. ఆయన స్మారకార్థం పంచాయతీ ఉద్యోగుల కాలనీకి ఆ స్థలం కేటాయించినట్లు తెలిపారు. అందులో కాలనీ నిర్మాణానికి పంచాయతీ తీర్మానం చేసి ఉద్యోగుల పేరిట పట్టాల మంజూరునకు జిల్లా సర్వోన్నతాధికారికి వినతిపత్రం అందజేశామన్నారు. అనంతరం ఇందుకు సంబంధించిన పత్రాలను ఉద్యోగుల సంఘం నాయకుడు నరసన్నకు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కోటేశ్వరరావు, వార్డు సభ్యులు తిప్పన్న,పాలభాషా, మాజీ సభ్యుడు నారాయణదాస్, ఫక్కీరప్ప పాల్గొన్నారు.



పంచాయతీ ఉద్యోగుల కాలనీ నిర్మాణానికి స్థల కేటాయింపు పత్రాలు అందజేస్తున్న సర్పంచి లక్ష్మీదేవి

పత్తికొండ

జొన్నగిరిలో దేవరకు ఏర్పాట్లు

జొన్నగిరి (తుగ్గలి), న్యూస్‌టుడే: జొన్నగిరి గ్రామంలో నెల్లూరమ్మ, సుంకలమ్మ దేవర ఉత్సవం మంగళవారం జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. చెరువు కట్ట దిగువన ఉన్న దేవతా దేవాలయాలకు బోనాలు తెచ్చే సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చెరువు కట్టపై ఉన్న రహదారిని బాగు చేయించారు. ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.


వెల్దుర్తి: కార్యకర్తల మధ్య వేడుకలు చేసుకొంటున్న శైలజ సుబ్బరాయుడు, సుబ్బరాయుడు


పత్తికొండ: రామచంద్రారెడ్డి, నాగరత్నమ్మ దంపతులకు పూలమాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు


కృష్ణగిరి: సంబరాలు చేసుకొంటున్న యువకులు

నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం

● ఆయా పార్టీల కార్యాలయాల వద్ద వేడుకలు.. ● తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ● చిన్నారుల కేరింతలతో సందడి..

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు పత్తికొండలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే పత్తికొండ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఆయా పార్టీల కార్యాయాల వద్దకు చేరుకున్న నాయకులు, కార్యకర్తలు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నియోజకవర్గ బాధ్యురాలు చెరుకులపాటి శ్రీదేవి ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలసి కేకు కోశారు. మాజీ ఎమ్పీపీ నాగరత్నమ్మ, కేడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి దంపతులను వారి అభిమానులు పూలదండలతో ముంచెత్తారు. సీపీఐ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, భీమలింగప్ప, నబీరసూల్, గిడ్డయ్య తదితరులు కార్యకర్తలతో కలసి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమోద్‌కుమార్ రెడ్డికి పలువురు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పత్తికొండ పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఆయా స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. సీఐ విక్రమసింహా వారికి శుభాకాంక్షలు తెలిపారు.


మద్దికెర సిండికేట్ బ్యాంకులో మేనేజరు, ఇతర సిబ్బందిని సత్కరిస్తున్న పింఛనర్ల సంఘ సభ్యులు

మద్దికెర: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎంపీపీ పద్మావతి, ఆ పార్టీ నాయకుడు ధనుంజయకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల్లోనూ ప్రజలు, అధికారులు జరుపుకున్నారు. సోమవారం 2018కి స్వాగతం పలుకుతూ స్థానిక సిండికేట్ బ్యాంకులో పింఛనర్ల సంఘ సభ్యులు బ్యాంకు మేనేజరు అశోక్, ఇతర సిబ్బందిని సత్కరించారు. స్థానిక మండల పరిషత్, గ్రామ పంచాయతీ, ఎంఈఓ తదితర కార్యాలయాల్లో ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సర వేళ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

వెల్దుర్తి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహవంతంగా నిర్వహించారు. యువకులు, పెద్దలు, చిన్నారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెదేపా, వైకాపా, కాంగ్రెస్ నాయకుల ఇళ్లు సందడిగా మారాయి. చెరుకులపాడు గ్రామంలో పత్తికొండ నియోజకవర్గ వైకాపా బాధ్యురాలు కంగాటి శ్రీదేవి, బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఎంపీపీ శైలజసుబ్బరాయుడు, తెదేపా నాయకులు సుబ్బరాయుడులకు ఆయా పార్టీల కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

కృష్ణగిరి: మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు సోమవారం నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలను చేసుకొన్నారు. ఉదయం ఇళ్ల ముందు నూతన సంవత్సరం ముగ్గులు వేసి రంగులతో దిద్దారు. పలువురు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తుగ్గలి: కొత్త సంవత్సరం శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులతో నాయకుల ఇళ్ల వద్ద సోమవారం సందడి నెలకొంది. తెదేపా రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర శాలివాహన పెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆయన సతీమణి జెడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా జిల్లా నాయకుడు ప్రహ్లాదరెడ్డికి ఆ పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు చెప్పారు.


కేకు కోస్తున్న శ్రీదేవి

కొత్త సంవత్సరానికి 'మొక్క'తో స్వాగతం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గురువయ్య చెట్టి ఆధ్వర్యంలో సోమవారం మొక్కల పెంపకం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంతో విద్యార్థులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారన్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు దోహదపడతాయని తెలిపారు.


మొక్క నాటుతూ..



పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: మేజర్ గ్రామ పంచాయతీ, నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారా? ఇళ్ల ముంగిట సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని సమస్యలను ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారా? ఇక ఆ చింత వీడండి. హలో ఈనాడు చరవాణి: 70939 81612కి చేసి ఆ సమస్యను తెలియజేయండి. మీకు ఆసక్తి ఉంటే ఆ సమస్య చిత్రాన్ని తీసి, దానికి వివరణ రాసి ఇదే నెంబర్‌కు వాట్సప్ చేయండి. ఇలా వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కరించేలా కృషి చేస్తాం. సత్వరమే స్పందించడి.. సమస్యను పరిష్కరించుకోండి.


చక్కరాళ్ల గ్రామ సచివాలయ భవనం ముందు మురుగు

సమస్య: గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మురుగు నీరు చేరటం పరిసర ప్రాంతాలు దుర్గంధ భరితంగా మారాయి. పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న మురుగును తొలగించాలి.

-రంగన్న, చక్కరాళ్ల

సమాధానం: గ్రామంలోని మురుగునీరు పంచాయతీ కార్యాలయం ముందు ఉండే కాలువలోకి రావటంతో ఈ పరిస్థితి తలెత్తింది. సర్పంచితో చర్చించి మురుగును తొలగించడానికి చర్యలు తీసుకుంటాం.

-కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి

సమస్య: హోసూరు ప్రధాన రహదారి పక్క కాలనీలో సరైన రహదారులు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మట్టిదారుల స్థానంలో సీసీ రహదారులు ఏర్పాటు చేయాలి.

-సంజీవ్, కాలనీవాసి

సమాధానం: కాలనీలో సీసీ రహదారి వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. నిధులు మంజూరైన వెంటనే రహదారి నిర్మాణం చేపడతాం.

-వి.శారదమ్మ, సర్పంచి, హోసూరు

సమస్య: పత్తికొండ ఫక్కుమియా దర్గా సమీపంలో కాలనీల్లో రహదారులు వేసి నాలుగేళ్లైనా మురుగునీరు వెళ్లేలా కల్వర్టులు ఏర్పాటు చేయలేదు. దీంతో ఎక్కడి నీరు అక్కడే ప్రధాన రహదారులపైకి చేరుతుంది.

-లక్ష్మి, దర్గా కాలనీ

సమాధానం: గతంలో పంచాయతీ నిధులతో సీసీ రహదారులు ఏర్పాటు చేశాం. నిధుల లేమి కారణంగా అప్పట్లో కల్వర్టు పనులు నిలిచిపోయాయి. త్వరలో పంచాయతీ సమావేశంలో చర్చించి కల్వర్టులు నిర్మిస్తాం.

-కృష్ణకుమార్, పంచాయతీ ఈవో

జన్మభూమి.. మా ఊరు నిర్వహణకు అధికారుల నియామకం

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమానికి అధికారులను నియమించినట్లు ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పులికొండ, మధ్యాహ్నం పందికోనలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. మండల స్థాయి అధికారులతో రెండు బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. కాగా ఈ పర్యాయం ప్రతి గ్రామంలో పదిరోజుల పాటు ఈ కార్యక్రమం ప్రతిరోజు వివిధ అంశాలపై నిర్వహించడం జరుగుతుందన్నారు. పులికొండకు అనంతరాజు, చక్రాళ్లకు ఉమన్న, నలకదొడ్డికి సుధాకర్, పెద్దహుల్తికి రంగస్వామి, పుచ్చకాయలమడకు కృష్ణమూర్తి, చిన్నహుల్తికి నాగేంద్ర, చందోలికి వెంకటేశ్వర్లు, దూదేకొండకు రంగస్వామి, మండగిరికి రామకృష్ణనాయుడు, జూటూరుకు ఇంద్రాణి, కోతిరాళ్లకు మునుస్వామి, దేవనబండకు గోపాల్, పందికోనకు మదుమహేష్, హోసూరుకు సుధాకర్, పత్తికొండకు కృష్ణకుమార్‌లను నియమించినట్లు ఆమె వెల్లడించారు.

దస్తగిరయ్య స్వామికి జెండా పూజలు

పెనుమాడ (కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెనుమాడ గ్రామంలో దస్తగిరయ్య స్వామికి సోమవారం నాగలూటి స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో జెండా పూజలు నిర్వహించారు. దస్తగిరయ్య స్వామికి జెండాలతో పాటు, నాగలూటి దర్గా పీఠాధిపతులు హిదయతుల్లా, నజురుల్లా స్వాములను గ్రామంలో మేళతాళాలతో ఊరేగించారు. భక్తులు స్వాములకు చక్కెర కాయలు సమర్పించుకొని పీఠాధిపతుల ఆశీర్వాదం అందుకొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


నాగలూటి దర్గా పీఠాధిపతులను ఊరేగిస్తున్న భక్తులు

సద్గురు సాయినాథ స్వామికి వెండిపాదాలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక జర్నలిస్టు కాలనీలోని సద్గురు సాయినాథ స్వామి దేవాలయంలో సాయినాథ స్వామికి సోమవారం సీఐ డేగల ప్రభాకర్ కుటుంబసభ్యులు వెండిపాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు కిలోమేర వెండితో తయారుచేసిన పాదాలను స్వామికి అందించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. దాతలను ఆలయ నిర్వాహకులు శ్రీధర్‌శర్మ, గోపీనాథ్‌నాయుడు, చిరంజీవి, మధులు సత్కరించారు.


వెండిపాదాలు అందిస్తున్న డేగల ప్రభాకర్ కుటుంబసభ్యులు

పశుగ్రాస క్షేత్రాలతో కొరత తీరుతుంది

మద్దికెర, న్యూస్‌టుడే: గ్రామాల్లో పశు అభివృద్ధికి అవసరమైన పశుగ్రాస క్షేత్రాలను అభివృద్ధి చేయడం ద్వారా గ్రాసం కొరత తీరుతుందని పశువైద్యాధికారి లక్ష్మన్న పేర్కొన్నారు. మద్దికెరలో సోమవారం ఆయన పశుగ్రాస క్షేత్రాన్ని సాగు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇలాంటి క్షేత్రాలను పెంచడం ద్వారా పశుపోషణకు అవసరమైన పోషకాలు కలిగిన పచ్చిగడ్డి లభించడంతో పాటు పాడి వృద్ధి చెందుతుందన్నారు.

పేదల సమస్యలపై ప్రభుత్వాలను నిలదీస్తాం

పందికోన (పత్తికొండ గ్రామీణ), న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కమ్యూనిస్టు పార్టీ ఎనలేని కృషి చేస్తోందని సీపీఐ పత్తికొండ నియోజకవర్గ బాధ్యుడు యం.నబీరసూల్ అన్నారు. సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పందికోనలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు కె.సుధాకర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి మునిస్వామి, నాయకులు కాశీం, వసంత్, దివాకర్, రాముడు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.